ప్రభాత
# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..
6.8.2025 బుధవారం Wedness
సంపుటి (volume): 1 సంచిక (Issue): 60
పేజీలు : 16 Pages : 16
వెల రూ.2.00
Published from : Hyderabad
Circulated to : Telangana




## ఆరు లైన్ల రహదారిగా విజయవాడ హైవే



- కేంద్రమంత్రి గడ్కరిని కలిసి కోరిన మంత్రి
- తమ్ముడికి మంత్రిపదవి ఇప్పించే స్థాయి కాదన్న కోమటిరెడ్డి

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 5:** మల్కాపూర్ నుంచి విజయవాడ వరకు రహదారిని 4 వరుసల నుంచి 6 వరుసలుగా విస్తరించడంతో పాటు– సర్వీస్ రోడ్లను నిర్మించాలని కేంద్ర గడ్కరీని తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికోరారు. కేంద్ర మంత్రి గడ్కరీతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమావేశ మయ్యారు. వచ్చే వారం ప్రధాన మంత్రితో సమావేశం అవ నున్నారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న జాతీయ రహదారుల మంజూరీపై గడ్కరీతో సుదీర్ఘంగా చర్చించారు. మంత్రితోపాటు తెలంగాణ ఎంపీలు పాల్గొన్నారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. రాజగోపాల్ రెడ్డి ఎపిసోడ్ పై మంత్రి స్పందించారు. నేను మా సోదరుడికి మంత్రి పదవి ఇప్పించే స్టేజ్‌లో లేను. కేంద్ర పెద్దలు మాటిచ్చిన విషయం నాకు తెలియదు. నా చేతుల్లో ఏం లేదు. అధిష్టానం, ముఖ్యమంత్రి మంత్రి పదవుల విషయంలో నిర్ణయాలు తీసుకుంటారు.


మిగతా 3 పేజీలో



## నగరంలో మరోమారు భారీ వర్షం

- బంజారాహిల్స్, కూకట్‌పల్లిలో కుంగిన రోడ్డు

02



### బుకాయింపు రాజకీయాలు చేస్తే
# ప్రజలు ఊరుకోరు

## బీఆర్ఎస్ అవినీతికి కాళేశ్వరం పెద్ద ఉదాహరణ

- అన్ని విషయాలు అసెంబ్లీలో చర్చిస్తాం
- మంత్రి పొంగులేటి ఘాటు హెచ్చరిక

**ఖమ్మం, ఆగస్టు 5:** కాళేశ్వరం ప్రాజెక్టుకు గత కేబినెట్ అనుమతులు ఉన్నాయనడం అవాస్తవం అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అవినీతికి ఈ ప్రాజెక్ట్ పెద్ద ఉదాహరణ అని అన్నారు. బిఆర్ఎస్ నేతలు ఇంకెంతకాలం ప్రజలను మభ్య పెడతారని అన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. మాజీ సిఎం కెసిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు ఏం చేశారన్నది కమిషన్ నివేదికలో స్పష్టంగా ఉందని తెలియజేశారు. బీఆర్ఎస్ నేతలు కంగారుపడొద్దని అన్ని వివరాలు అసెంబ్లీ ముందు ఉంచుతామని చెప్పారు. కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చ తర్వాత నిర్ణయం తీసుకుంటామని సూచించారు. కాళేశ్వరం పేరుతో కెసిఆర్ డబ్బు దోచుకున్నారని ముందే చెప్పామని అన్నారు.

మిగతా 2 లో



## తక్షణమే యూరియా విడుదల చేయండి

- మరో 3 లక్షల మెట్రిక్ టన్నులు అవసరం
- ఆగస్టులో పెరగనున్న వినియోగం
- కేంద్రానికి మంత్రి తుమ్మల లేఖ

రాష్ట్రంలో ఆగస్టు నెలలో యూరియా వినియోగం ఎక్కువగా ఉంటుందని, దానిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రానికి తగినంత యూరియా సరఫరా చేయాలని కేంద్రానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

02



## అవసరమైతే రాజీనామా చేస్తా!

మంత్రి పదవి ఇస్తే ప్రజలకు ఉపయోగపడేది
పదవిని అడ్డం పెట్టుకుని పైరవీలు చేసే రకం కాను
రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

03



## విచారణకు 8న రండి

- బండి సంజయ్‌కు మరోమారు సిట్ నోటీసులు

02



## ఉత్తరాఖండ్‌లో ఆకస్మిక వరదలు

ధరాలి గ్రామంపై విరుచుకుపడ్డ వరద
జలప్రవాహానికి నలుగురు మృతి
రంగంలోకి దిగిన రెస్క్యూ బృందాలు
సిఎం పుష్కర్ సింగ్ ధామితో ప్రధాని, హోంమంత్రి ఆరా

04

## విపక్షాలను చిత్తు చేశాం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ
ఆపరేషన్ సిందూర్ చర్చపై విమర్శలు

02





## అద్వానీ రికార్డు బ్రేక్

- అత్యధిక కాలం హోంమంత్రిగా అమిత్ షా

04

## మరిన్ని సుంకాలు పెంచుతాం

భారత్‌కు ట్రంప్ హెచ్చరికలు

వివరాలు 4లో..



## తెలంగాణ స్థానికతపై సుప్రీంలో విచారణ

- రెండేళ్లు బయట ఉంటే స్థానికేతరుడా?
- ప్రభుత్వ తీరును ప్రశ్నించిన చీఫ్ జస్టిస్
- తీర్పును రిజర్వ్ చేసిన ధర్మాసనం

04

తెలంగాణ స్థానికత వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ ముగిసింది. దీనిపై తీర్పును ధర్మాసనం రిజర్వ్ చేసింది. రెండేళ్లు బయట ప్రాంతంలో చదువుకోవడానికి వెళితే తప్పేంటని, పదేళ్లు స్థానికంగా ఉండి.. రెండేళ్లు బయటకు వెళితే స్థానికత ఎలా కోల్పోతారని, 2024లో తీసుకొచ్చిన నిబంధనను 2028కి వర్తింపజేస్తే సరిపోతుందని సీజేఐ ధర్మాసనం అభిప్రాయపడింది.

## బ్యాలెట్ పేపర్ ద్వారానే ఎన్నికలు జరపండి

- ఈవీఎంలపై విశ్వసనీయత పోయింది
- బీహార్‌తో దీనిని ప్రారంభించండి
- కేంద్ర ఎన్నికల సంఘంతో భేటీలో బీఆర్ఎస్ డిమాండ్

03

దేశంలో ఇకపైన జరిగే ప్రతి ఎన్నిక బ్యాలెట్ పేపర్ విధానంలోనే జరగాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. బ్యాలెట్ విధానాన్ని బీహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచే ప్రవేశపెట్టాలని కోరారు. ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘం ఆహ్వానం మేరకు బీఆర్ ఎస్ నేతల బృందం ఈసీ అధికారులతో సమావేశం అయింది.



## పిల్లలను అమ్మే గ్యాంగులతో నమ్రతకు లింక్

నమ్రత పోలీస్ కస్టడీలో పలు విషయాలు వెల్లడి



02

ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..






# బీసీ రిజర్వేషన్లపై పార్లమెంట్‌లో కాంగ్రెస్ ఆందోళన

## నేడు జంతర్ మంతర్ వద్ద భారీ ధర్నా

## గురువారం రాష్ట్రపతిని కలసి వినతిపత్రం సమర్పణ

## మంత్రి వాకిటి శ్రీహరి, ఆది శ్రీనివాస్ వెల్లడి

**న్యూఢిల్లీ, ఆగస్టు 5 :** పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు మంగళవారం ఆందోళన చేపట్టారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే లోక్‌సభలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు వాయిదా తీర్మానాలు ఇచ్చారు. మరోవైపు.. కాంగ్రెస్ నేతలు ఢిల్లీకి భారీగా చేరుకుంటున్నారు. ఇప్పటికే ఢిల్లీకి కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, పార్టీ కీలక నేతలు చేరుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడారు. చిత్తశుద్ధి ఉంటే కేంద్రప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవద్దని సూచించారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లకు మద్దతు తెలిపారని డిమాండ్ చేశారు. ఇప్పటికే ముసాయిదాని రాష్ట్రపతికి పంపించామని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. 42శాతం బీసీ రిజర్వేషన్లకు కేంద్రప్రభుత్వం ఆమోదం తెలపాలని మంత్రి వాకిటి శ్రీహరి డిమాండ్ చేశారు. 50శాతం పరిమితిని ఎత్తివేయాలని కోరారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్తశుద్ధితో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసేందుకు కార్యచరణ రూపొందించారని చెప్పుకొచ్చారు. బుధవారం జంతర్ మంతర్ వద్ద దాదాపు 20,000 వేల మందితో ఆందోళన నిర్వహిస్తున్నామని వెల్లడించారు. బీసీ రిజర్వేషన్ పట్ల కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉందని ఉద్ఘాటించారు. మైనార్టీలను అడ్డుగా చూపుతూ బీసీలకు రిజర్వేషన్లు అడ్డుకోవడం సరికాదని మంత్రి వాకిటి శ్రీహరి హితవు పలికారు. బీజేపీ ఎమ్మెల్యేలు తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లకు సపోర్టు చేశారని.. ఢిల్లీలో ఎందుకు మిన్నకుండిపోయారని తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రశ్నించారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హైదరాబాద్‌లో కాకుండా ఢిల్లీలో ధర్నా చేయాలని సూచించారు. అసలు బీసీ రిజర్వేషన్ విషయంలో కవితకు ఏం సంబంధమని నిలదీశారు. కల్వకుంట్ల కుటుంబంలో ఏం జరుగుతుందో ఎవరికీ తెలియదని విమర్శించారు. పార్లమెంట్‌లో ఎంపీల వాయిదా తీర్మానాలు, ధర్నా, గురువారం రాష్ట్రపతిని కలుస్తామని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.

# బండి సంజయ్‌కు మరోమారు సిట్ నోటీసులు

## 8న విచారణకు రావాలని ఆదేశం

**హైదరాబాద్,ఆగస్ట్ 5 :** తెలంగాణ పాలిటిక్స్‌లో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ సిట్ మరోసారి నోటీసులు జారీ చేసింది. ఆగస్ట్ 8వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొంది. ఈ కేసులో సాక్షిగా వాంగ్మూలం ఇవ్వాలని సిట్ కోరింది. ఈ మేరకు విచారణకు హాజరు అవుతానని సిట్‌కు బండి సంజయ్ రిప్లై ఇచ్చినట్లు తెలిసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తన ఫోన్ ట్యాపింగ్ చేశారని పలుమార్లు బండి సంజయ్ ఆరోపించిన విషయం తెలిసిందే. దీనిపై అప్పట్లో ఆయన పోలీసులకు కూడా ఫిర్యాదు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో దూకుడు పెంచిన సిట్ ఇప్పటికే పలువురు రాజకీయ నాయకుల స్టేట్‌మెంట్లను రికార్డ్ చేసింది. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, ఫహీం ఖురేషి తదితర నేతల వాంగ్మూలాలను సిట్ నమోదు చేసింది. ఇందులో భాగంగా గతంలోనే బండి సంజయ్‌కు కూడా సిట్ నోటీసులు జారీ చేసింది. ముందస్తు షెడ్యూల్ వల్ల బండి సంజయ్‌కు సిట్ విచారణకు హాజరు కాలేదు. దీంతో ఆగస్ట్ 8వ తేదీన విచారణకు హాజరు కావాలని తాజాగా సిట్ మరోసారి నోటీస్ జారీ చేసింది.

# నాగారం భూదాన్ భూములపై విచారణ

**హైదరాబాద్, ఆగస్ట్ 5:** నాగారంలోని భూదాన్ భూములపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. కేసు ఉపసంహరించుకోవాలని పోలీసులు బెదిరిస్తున్నారని పిటిషనర్ రాములు కోర్టుకు తెలిపారు. కానిస్టేబుల్ కోర్టు ముందు హాజరుకావాలని న్యాయమూర్తి గత విచారణ సందర్భంగా ఆదేశించారు. దీంతో కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు మంగళవారం న్యాయమూర్తి ఎదుట విచారణ హాజరయ్యారు. సీఐ వెంకటేశ్వర్లు ఆదేశం మేరకు పిటిషనర్‌కు ఫోన్ చేశానని కానిస్టేబుల్ కోర్టుకు తెలిపారు. విలేజ్ హిస్టరీ రికార్డులో వివరాల నమోదు కోసం రాములుకు ఫోన్ చేసినట్టు పేర్కొన్నారు. విత్‌డ్రా చేసుకోవాలని పిటిషనర్‌ను ఎందుకు బెదిరిస్తున్నారని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి ఫిర్యాదులు మరోసారి రావొద్దని ఉన్నత న్యాయస్థానం హెచ్చరించింది.

# రాహుల్ వ్యాఖ్యలు సమర్థనీయమే

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 5:** భారత్ జోడో యాత్ర సమయంలో దేశ సైన్యంపై అనుచిత వ్యాఖ్యల విషయంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని సుప్రీంకోర్టు సోమవారం మందలించింది. అయితే రాహుల్‌పై సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు నిరాధారణమైనవని, రాహుల్ వ్యాఖ్యలు సరైనవేనంటూ ఇండియా కూటమిలోని పలు పార్టీలు అభిప్రాయపడ్డాయి. జాతీయ అంశాలను ప్రశ్నించే బాధ్యత రాజకీయ పార్టీలకు ఉంటుందని నొక్కి చెప్పాయి. ఈ అంశంపై ఇండియా కూటమిలోని పలు పార్టీలకు చెందిన సభాపక్ష నేతలు సమావేశమై చర్చించారు. రాజకీయ పార్టీల ప్రజాస్వామ్య హక్కులకు విరుద్ధంగా న్యాయస్థానం అసాధారణమైన వ్యాఖ్యలు చేసింది. దీన్ని అన్ని పార్టీల నేతలూ అంగీకరించారు.

# బావిలో దూకి కుటుంబం ఆత్మహత్య

**వికారాబాద్, ఆగస్టు 5:** వికారాబాద్ జిల్లా మోమిన్ పేట మండలంలో ఓ విషాదం చోటు చేసుకుంది. చీమల్ దరి వద్ద అన్నా, చెల్లెలు బావిలో దూకి చనిపోయారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. చీమల్ దరి గ్రామంలోని ఓ వెంచర్‌లో దంపతులు పని చేస్తున్నారు. దంపతుల మధ్య జరిగిన గొడవ తారాస్థాయికి చేరుకుంది. భర్తతో గొడవపడిన భార్య అలివేలు మనస్థాపానికి చెంది బావిలో దూకింది. భార్యను రక్షించాలని వెంటనే భర్త మాసయ్య బావిలో దూకాడు. అన్న, వదినను మునిగిపోవటం చూసి వారిని రక్షించేందుకు చెల్లెలు నాగమ్మ బావిలో దూకింది. బావిలో పడిన ముగ్గురిని బయటకు తీసి ఆస్పత్రికి తరలించారు. మొదట బావిలో దూకిన భార్య అలివేలు పరిస్థితి విషమంగా ఉంది. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మాసయ్య, చెల్లెలు నాగమ్మ మృతి చెందారు. స్థానికులు సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బుకాయింపు రాజకీయాలు చేస్తే..

మొదటి పేజీ తరువాయి

పిసి ఘోష్ నివేదికలో అన్నీ వివరంగా ఉన్నాయని, దోచుకున్న డబ్బుతో మళ్లీ బిఆర్ఎస్ నేతలు జనంలోకి వస్తారని పేర్కొన్నారు. డబ్బు తీసుకుని బిఆర్ఎస్ చెంపలు చెళ్లుమనిపించాలని పొంగులేటి స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గత ప్రభుత్వం ఎంత అవినీతికి పాల్పడిందో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ద్వారా తెలిసిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఇటీవల కాళేశ్వరం కమిషన్ తమ నివేదికను ప్రభుత్వానికి సమర్పించిన నేపథ్యంలో మంత్రి స్పందించారు. మంగళవారం ఖమ్మం జిల్లా తిరుమలాయ పాలెం మండలంలో మంత్రి పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమన్నారు. పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 5 లక్షల కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశామన్నారు. రాబోయే ఏ ఎన్నికల్లో అయినా ఇందిరమ్మ ప్రభుత్వానికి అండగా ఉండాలని ప్రజలను కోరారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదవాడి కోసం అన్ని సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మండలానికి ఒక ఐటీఐ కళాశాల మంజూరు చేశామని, ప్రభుత్వ ఆసుపత్రికి ఆధునికీకరణ చేస్తున్నామని వెల్లడించారు. మండల అభివృద్ధికి రూ.75 కోట్లు కేటాయించామన్నారు. పేదవాడి ఆకలి తీర్చే ఉద్దేశంతో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని పేర్కొన్నారు. ధరణి పోర్టల్‌ను రద్దు చేశామని.. పేద రైతుల కోసం భూభారతి తీసుకొచ్చామన్నారు.



ఏదులాపురం జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ-, 1, 59, 60వ డివిజన్లకు చెందిన 8వ తరగతి బాలికలకు మంత్రి సైకిళ్లు పంపిణీ చేశారు. పీఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ తరుఫున మంగళవారం సైకిళ్లను పంపిణీ చేశారు. వచ్చే ఏడాది నుంచి స్కూల్ విద్యార్థులతో పాటు జూనియర్ కాలేజీ విద్యార్థులకు సైకిళ్లు ఇవ్వబోతున్నట్లు చెప్పారు.

# పిల్లలను అమ్మే గ్యాంగులతో నమ్రతకు లింక్

## నమ్రత పోలీస్ కస్టడీలో పలు విషయాలు వెల్లడి



**హైదరాబాద్,ఆగస్ట్5:** సృష్టి అక్రమ సరోగసీ, ఐవీఎఫ్ శిశువుల కొనుగోలు కేసులో అరెస్టయిన డాక్టర్ నమ్రత ఐదు రోజుల కస్టడీలో పోలీసులు కీలక విషయాలను రాబట్టారు. పిల్లల్ని అమ్మే గ్యాంగులతో కూడా డాక్టర్ నమ్రతకు సంబంధాలు ఉన్నట్లు- విచారణలో తేలింది. మహారాష్ట్ర, అహ్మదాబాద్, ఆంధ్రాకు చెందిన పిల్లల్ని కిడ్నాప్ చేసే ముఠాలతో నమ్రతకు లింకులు ఉన్నాయి. పిల్లల్ని కొని అమ్ముతున్న నందిని, హర్ష, పవన్‌లతో సంబంధాలు ఉన్నట్లు పోలీసుల కస్టడీలో వెల్లడైంది. గతంలోనూ పిల్లల్ని అమ్ముతూ నందిని ,హర్ష, పవన్ అరెస్ట్ కావడం గమనార్హం. ఒక్కొక్క పిల్లాడిని 3 నుంచి 5 లక్షల రూపాయలు ఇచ్చి డాక్టర్ నమ్రత కొనుగోలు చేసినట్లు- తెలిసింది. ఐవీఎఫ్ కోసం వచ్చే దంపతులను సరోగోసి వైపు మళ్లించి అక్రమాలకు పాల్పడుతున్నట్లు- కస్టడీలో నమ్రత నిజం బయటపెట్టింది. నందిని, హర్ష, పవన్.. కలిసి కొన్ని ఏళ్ల నుంచి పిల్లల్ని అమ్ముతున్న గ్యాంగ్‌గా ఏర్పడ్డారు. హైదరాబాద్‌లో మరొక నాలుగు సెంటర్లకు కూడా పిల్లల్ని అమ్మినట్టు పోలీసులు గుర్తించారు. పెట్టీ- కేర్, హెడ్జ్ ,ఒయాసిస్, సృష్టి ఫెర్టిలిటీ- సెంటర్లకు పిల్లలను అమ్మినట్లు- విచారణలో తేలింది. హైదరాబాద్, సికింద్రాబాద్‌లో ఉన్న పలు ఫెర్టిలిటీ- సెంటర్లతో ఈ ముఠాకు సంబంధాలు ఉన్నాయి. పిల్లల అమ్మకాలతో పాటు- యువతి, యువకులను ఈ గ్యాంగ్ ట్రాప్ చేసింది. యువతి, యువకుల వీర్యకణాలు, అండాలను సేకరించి అమ్ముకుంది. డాక్టర్ నమ్రత పెద్ద ఎత్తున ఈ గ్యాంగ్‌కు డబ్బులు ముట్ట జెప్పినట్లు- కస్టడీలో బయటపడింది. డాక్టర్ సదానందం సృష్టి కేసులో కీలక పాత్ర పోషించినట్లు- కూడా వెల్లడైంది. గాంధీ ఆసుపత్రిలో అనస్థీషియా డాక్టర్‌గా సదానందం కొనసాగుతున్నాడు. ప్రతి ఆపరేషన్ వెనుక సదానందం పాత్ర ఉన్నట్లు- పోలీసులు గుర్తించారు.

# నగరంలో మరోమారు భారీ వర్షం

## బంజారాహిల్స్, కూకట్‌పల్లిలో కుంగిన రోడ్లు

**హైదరాబాద్, ఆగస్టు 5:** హైదరాబాద్ నగరంలో పలు చోట్ల మరోమారు భారీ వర్షం కురిసింది. బంజారాహిల్స్ లో రోడ్డు కుంగింది. అకస్మాత్తుగా రోడ్డు కుంగడంతో అటుగా వస్తున్న నీటి ట్యాంకర్ అందులో పడిపోయింది. ఈ ఘటనలో ట్యాంకర్ డ్రైవర్‌తోపాటు- క్లీనర్‌కు తీవ్రగాయాలయ్యాయి. వారిని సమీప ఆస్పత్రికి తరలించారు. వెంటనే ఘటనాస్థలికి చేరుకున్న జీహెచ్ఎంసీ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. భారీ వర్షం కారణంగానే రోడ్డు కుంగినట్లు అధికారులు చెబుతున్నారు. కుంగిన చోట రోడ్డు కింద నాలా పైప్‌లైన్ ఉన్నట్లు- గుర్తించారు. రహదారి కుంగడంతో ఆ మార్గంలో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. వాహనాన్ని తొలగించేందుకు ట్రాఫిక్ పోలీసులు చర్యలు చేపట్టారు. సోమవారం కురిసిన భారీ వర్షానికి కూకట్‌పల్లి జాతీయ రహదారిపై ముస్లిం గ్రేవ్ యార్డ్ వద్ద ఉన్న మ్యాన్‌హోల్‌తో పాటు రోడ్డు కుంగింది. దీంతో రహదారిపై రాకపోకలకు వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఉదయం నుంచి ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. అదే రహదారిపై ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ముందు డ్రైనేజీ పొంగి పొర్లుతోంది. ఫలితంగా స్టేషన్ నుంచి వై జంక్షన్ వరకు మురుగు నీరు ప్రవహిస్తోంది.



# తక్షణం యూరియా ఇవ్వండి

## మరో 3 లక్షల మెట్రిక్ టన్నులు అవసరం

## ఆగస్టులో పెరగనున్న వినియోగం

## కేంద్రానికి మంత్రి తుమ్మల లేఖ



**హైదరాబాద్, ఆగస్ట్ 5:** రాష్ట్రంలో ఆగస్టు నెలలో యూరియా వినియోగం ఎక్కువగా ఉంటుందని, దానిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రానికి తగినంత యూరియా సరఫరా చేయాలని కేంద్రానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఈ నెలలో ధాన్యం, పత్తి, మక్క వంటి పంటలకు యూరియాను పైపాటుగా వాడుతారని, ఇలాంటి పరిస్థితులలో యూరియా సరఫరాలో ఎలాంటి ఆలస్యం తలెత్తిన పంటల దిగుబడులపై తీవ్రమైన ప్రభావం పడే అవకాశముందని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కేవలం 1.09 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయన్నారు. అయితే, ఆగస్టు నెలలో పంటల అత్యధిక యూరియా వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని కనీసం 3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమవుతోందని అంచనా వేయడం జరిగిందని అన్నారు. గత ఏప్రిల్ 1వ తేదీ నుండి జూలై 31వ తేదీ వరకు రాష్ట్రానికి 6.60 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు కేవలం 4.51 లక్షల మెట్రిక్ టన్నుల సరఫరా మాత్రమే జరిగిందన్నారు. ఇదే సమయంలో ఏప్రిల్ ప్రారంభం నాటి నిల్వలు కూడా వాడుకొని 5.70 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు విక్రయించడం జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆగస్టు నెలకు రాష్ట్రానికి 1.70 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించి, అందులో 1.31 లక్షల మెట్రిక్ టన్నులు దేశీయంగా, 0.39 లక్షల మెట్రిక్ టన్నులు దిగుమతి ద్వారా ఇవ్వాలని నిర్ణయించింది. ఇందులో దిగుమతిగా రావాల్సిన యూరియాకు సంబంధించి షిప్‌మెంట్ వివరాలు ఇంకా రాలేదని మంత్రి అన్నారు. అంతేకాకుండా దేశీయ సంస్థల నుండి 11,000 మెట్రిక్ టన్నులు, ఇతరత్రా 7,000 మెట్రిక్ టన్నులు ఆగస్టులో ఇవ్వాల్సి ఉన్నప్పటికీ, వారు సరఫరా చేయలేమని తెలియజేసినట్టు- పేర్కొన్నారు. ఎప్రిల్ నుండి జులై వరకు రాష్ట్రానికి రావాల్సిన యూరియాలో 2.10 లక్షల మెట్రిక్ టన్నులు కొరత ఏర్పడిందని, ఈ విషయంలో కేంద్ర రసాయనాలు, ఎరువులు శాఖ మంత్రి జెపి నడ్డా తక్షణ చర్యలు తీసుకోవాలని లేఖ ద్వారా కోరారు. అదేవిధంగా ఈ ఆగస్టులో సరఫరా చేయలేమని చెప్పినందువల్ల ఏర్పడిన 18,000 మెట్రిక్ టన్నుల కొరతను భర్తీ చేయాలని అన్నారు. ఆగస్టు నెలలో కేటాయించిన విధంగా రాష్ట్రానికి దిగుమతి ద్వారా అందాల్సిన 39,600 మెట్రిక్ టన్నుల యూరియాను ఈ నెల 20వ తేదీకి ముందు రాష్ట్రానికి చేరే నౌకల ద్వారా ఇవ్వాలని అన్నారు. దాంతో పాటు ఏప్రిల్ నుండి జూలై మధ్య ఏర్పడిన 2.10 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కొరతను కూడా ఆగస్టు నెలలో మంజూరు చేయాలని లేఖ ద్వారా అభ్యర్థించారు. రాష్ట్రంలో ప్రస్తుతం సాగు అవుతున్న పంటలకు యూరియా లభ్యత నిరవధికంగా ఉండేలా చూసేందుకు కేంద్రం తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి స్పష్టం చేశారు.

# విపక్షాలను చిత్తు చేశాం

## ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

## ఆపరేషన్ సిందూర్ చర్చపై విమర్శలు.. రాహుల్‌పై విసుర్లు

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** ఆపరేషన్ సిందూర్‌పై పార్లమెంట్‌లో చర్చ కోసం పట్టుబడ్డ విపక్షాలు చివరకు తామే బుక్కయ్యారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. మంగళవారం జరిగిన ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశంలో మాట్లాడిన మోదీ, ప్రభుత్వాన్ని నిలదీయాలన్న ఉద్దేశంతో వచ్చినా ఒక్క అవకాశాన్ని సరిగ్గా వినియోగించుకోలేదని, ఇప్పుడు వాళ్లే వెనుదిరిగి ఆత్మవిమర్శ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. విపక్షాలు లేవనెత్తిన ప్రశ్నలతో తమకే హాని చేసుకున్నట్లు అయిందని మండిపడ్డారు. “ఇలాంటి డిబేట్లు మళ్లీ జరగాలని వాళ్లే కోరుకోవాలి. దేశ ప్రజల ముందు వాళ్ల ప్రవర్తన బహిర్గతమైంది. అలాంటి వారికి మనం ఎందుకు అడ్డుపడాలి?” అని వ్యాఖ్యానించారు.కాంగ్రెస్ విపక్ష నేత రాహుల్ గాంధీపై వ్యాఖ్యలు చేస్తూ, ఆయన తరచూ చిన్నపిల్లలా ప్రవర్తిస్తారని, సుప్రీంకోర్టు కూడా ఆయనను మందలించిందని అన్నారు. దేశమంతా వారి ఆకతాయితనాన్ని గమనించిందన్నారు. ఈ సందర్భంగా కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా సేవలను ప్రశంసిస్తూ, ఆయన దీర్ఘకాలం హెూం మంత్రిగా పని చేసిన ఘనత తన ఖాతాలో వేసుకున్నారని కొనియాడారు. ప్రధానానికి ఘన స్వాగతంలి సభలో పాల్గొనడానికి వచ్చిన మోదీకి ఎన్డీయే ఎంపీలు ఘనంగా స్వాగతం పలికారు. ‘హర్ హర్ మహదేవ్’ నినాదాల నడుమ రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రధాని మెడలో దండవేయగా, ఎంపీలు చప్పట్లతో తనకు స్వాగతం చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌పై తీర్మానంలి సమావేశంలో ఆపరేషన్ సిందూర్, ఆపరేషన్ మహదేవ్‌లపై ఒక తీర్మానం ఆమోదించారు. “దేశ రక్షణ కోసం సాయుధ బలగాలు చూపించిన సాహసాన్ని, అంకితభావాన్ని అభినందిస్తున్నాం. పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన సైనికుల కుటుంబాలకు సంతాపం తెలియజేస్తున్నాం” అని తీర్మానం పేర్కొంది. ప్రధానమంత్రి మోదీని ‘విజనరీ నాయకత్వం’కు ప్రతీకగా కొనియాడిన ఈ తీర్మానం, సంక్లిష్ట పరిస్థితుల్లో ఆయన తీసుకున్న నిర్ణయాలు దేశ ప్రజలను ఒకతాటిపైకి తెచ్చాయని వివరించింది.



# కాళేశ్వరం కక్షసాధింపు కమిషన్

- కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టే లక్ష్యంతో విచారణ
- అసెంబ్లీలో చర్చకు పెడితే ప్రభుత్వాన్ని చీల్చి చెండాడుతాం
- తుమ్మిడిహట్టి వద్ద నీళ్లు లేవని కేంద్రమే చెప్పింది
- ఇదంతా కుట్రల నివేదిక
- తెలంగాణ భవన్‌లో హరీష్ రావు ప్రజెంటేషన్



**హైదరాబాద్, ఆగస్టు 5:** కాళేశ్వరం ప్రాజెక్టుపై వచ్చిన తాజా నివేదికను మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రంగా ఖండించారు. 20 నెలలుగా రేవంత్ రెడ్డి పాలనను గాలికి వదిలేసి రాజకీయ కక్షలు సాధించేందుకే కమిషన్‌లను ఏర్పాటు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీ మంత్రి హరీశ్‌రావు తెలంగాణ భవన్‌లో ప్రజెంటేషన్ కార్యక్రమాన్ని పార్టీ జిల్లా కార్యాలయాల్లో కార్యకర్తలు చూసేలా ఎల్ఈడీ తెరలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేసీఆర్‌ను హింసించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందని విమర్శించారు. డబ్బులు దంచుకోవడానికీ, ప్రతిపక్షాలపై కేసులు పెట్టడానికీ ఈ కమిషన్‌లు సాధనంగా మారాయని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ముందు ఒక రిపోర్ట్, బీఆర్ఎస్ రజతోత్సవ సభ ముందు ఒక రిపోర్ట్, స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఇంకో రిపోర్ట్.. ఇవన్నీ కుట్రలో భాగం. మాకు నోటీసులు రాకముందే మీడియాకు లీకులు ఇచ్చారు. 60 పేజీల రిపోర్ట్ కుట్రతో బయట పెట్టారు. అసలు 650 పేజీల రిపోర్ట్‌ను అసెంబ్లీలో పెట్టండి, చీల్చి చెండాడుతాం అని అన్నారు. కమిషన్ ఇచ్చిన నివేదికలో కేంద్ర ప్రభుత్వాన్నే తప్పు పట్టినట్లు ఉందని హరీష్ విమర్శించారు. కమిషన్ ఒకవైపే విని ఇచ్చిన రిపోర్ట్ ఇది. ఇది ట్రాష్, బేస్‌లెస్. గతంలో ఇందిరా గాంధీ, చంద్రబాబు మీద వచ్చిన రిపోర్టులు న్యాయస్థానాల్లో నిలబడలేదు. ఇవి కూడా నిలబడవని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు వరప్రదాయని అని స్పష్టం చేశారు. కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నారు. తమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్టు పెట్టడమే కాంగ్రెస్ చేసిన పెద్ద తప్పు అని ఆరోపించారు. అసెంబ్లీలో ఈ అంశంపై పూర్తి వివరణ ఇస్తామని హరీష్ సవాల్ విసిరారు. మీకు దమ్ముంటే మైక్ కట్ చేయకుండా మాట్లాడనివ్వాలి. ఆధారాలతోనే చర్చిస్తాం అని వ్యాఖ్యానించారు. కేసీఆర్, హరీశ్ రావును కమిషన్ పిలవదు.. రాత్రికి రాత్రే కమిషన్ గడువు పెంచారు. ప్రాజెక్టుపై ఒక సీఎం సమీక్ష చేయడం ఆయన బాధ్యత.. రాజకీయ జోక్యం ఎలా అవుతుంది? చరిత్రలో ఇలాంటి కమిషన్లు చాలా వచ్చాయి.. రాజకీయ దురుద్దేశంతో ఇచ్చే నివేదికలు న్యాయస్థానాలు, ప్రజా క్షేత్రంలో నిలబడవు. తుమ్మిడి హట్టిని కాంగ్రెస్ ఏ ప్రాతిపదికన చేపట్టిందని ప్రశ్నించారు. తుమ్మిడిహట్టి వద్ద 152 మీటర్లకు ఒప్పందం చేసుకొని ఉంటే రాజీనామా చేస్తానని ఉత్తమ్ కుమార్ రెడ్డికి కేసీఆర్ సవాల్ చేశారు. రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసింది? ఒక్క ఎకరాకు అయినా నీళ్లు ఇచ్చారా? రెండేళ్లలో ఢిల్లీకి కమిషన్లు మోశారు.. ప్రతిపక్షాలపై కేసులు, కమిషన్లు తప్ప ఏమీ చేయలేదు. వచ్చే మూడేళ్లు కూడా ఈ ప్రభుత్వం చేసేది ఇదే. కాళేశ్వరంను పడావు పెట్టి బనకచర్లకు నీరు పోవాలన్నది సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన. ముమ్మాటికీ తెలంగాణకు వరప్రదాయని కాళేశ్వరం ప్రాజెక్టు...ఈ విషయం రేవంత్ రెడ్డికి కూడా తెలుసు. కాళేశ్వరం కూలిందని ఓ వైపు అంటారు..మరోవైపు మూసీకి గోదావరి జలాలు తీసుకొస్తామని ఎలా చెబుతారని హరీశ్‌రావు ప్రశ్నించారు.

# మునుగోడు కోసం అవసమైతే మళ్లీ రాజీనామా

- మంత్రి పదవి ఇస్తే ప్రజలకు ఉపయోగపడేది
- పదవిని అడ్డం పెట్టుకుని పైరవీలు చేసే రకం కాను
- రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**నల్లగొండ, ఆగస్టు 5:** కాంగ్రెస్ సీనియర్ నేత, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మునుగోడు ప్రజల కోసం మళ్లీ రాజీనామాకైనా సిద్ధమేనని.. అవసరమైతే మునుగోడుకు మళ్లీ ఉప ఎన్నిక తెస్తానని హాట్ కామెంట్స్ చేశారు. పదవుల కోసం పాకులాడే వ్యక్తిత్వం నాది కాదని.. నాలాంటి వ్యక్తికి మంత్రి పదవి వస్తే ప్రజలకే మేలని అన్నారు. మంగళవారం సంస్థాన్ నారాయణపురం మండలం లచ్చమ్మ గూడెం గ్రామంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విద్యుత్ సబ్ స్టేషన్‌ను ప్రారంభించారు. ఎల్బీనగర్ నుంచి పోటీ- చేస్తే మంత్రి పదవి వచ్చేదని.. కానీ, నియోజకవర్గ ప్రజల కోసమే మునుగోడు నుంచి పోటీ చేసినట్లు రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. తనకు పదవి వస్తే అది ప్రజలకే ఉపయోగపడుతుందని.. అందరిలా పైరవీలు చేస్తూ దోచుకునేవాడిని కాదని వ్యాఖ్యానించారు.



రాజగోపాల్‌రెడ్డి మంగళవారం మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంత్రి పదవి కావాలా?మునుగోడు ప్రజలు కావాలా? అంటే మునుగోడు ప్రజలే కావాలని కోరుకుంటానన్నారు. పార్టీలో చేరినప్పుడు మంత్రి పదవి ఇస్తామన్నారు. పదవులను అడ్డుపెట్టుకుని సంపాదించేవాడిని కాదు. నా స్వార్థం కోసం మంత్రి పదవిని అడగటం లేదు. మంత్రినైతే మంచి జరుగుతుందని మునుగోడు ప్రజలు భావిస్తున్నారు. భువనగిరి ఎంపీ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తామన్నారు. పదవి ఇస్తారా? ఇవ్వరా? అనేది పార్టీ అధిష్ఠానం ఇష్టం. ఇతర పార్టీల నుంచి వచ్చిన వాళ్లకు, నా జూనియర్లకు కూడా ఇచ్చారు. ఎవరి కాళ్లో మొక్కి పదవి తెచ్చుకోవాలనుకోవట్లేదు. దిగజారి బతకడం నాకు తెలియదు. మళ్లీ త్యాగానికైనా సిద్ధం.. ఎంత దూరమైనా మునుగోడు ప్రజల కోసం వెళ్తా. నా నియోజకవర్గ ప్రజలు తలదించుకునే పని ఏనాడూ చేయనని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. నేను ప్రభుత్వానికి ఏదైనా వ్యతిరేకంగా మాట్లాడితే మంత్రి పదవి రాలేదని మాట్లాడుతున్నానని అంటున్నారు. ఎల్బీనగర్ నుంచి పోటీ- చేస్తే మంత్రి పదవి ఇస్తామని అధిష్టానం చెప్పినా కూడా మునుగోడు ప్రజల కోసం ఇక్కడ నుండే పోటీ- చేశానని చెప్పారు. పదవిని అడ్డుపెట్టుకుని కోట్లు సంపాదించే వాడికి పదవి కావాలి కానీ.. నాలాంటి వారికి ప్రజలే ముఖ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరేటప్పుడే తనకు మంత్రి పదవి హామీ ఇచ్చారని.. ఆ తర్వాత ఎంపీ ఎన్నికల సమయంలోనూ అలాంటి హామీనే ఇచ్చారంటూ కాంగ్రెస్ పార్టీ పెద్దలకు గుర్తు చేశారు. పదవి ఇస్తారా.. ఇవ్వరా అనేది మీ ఇష్టం.. సీనియర్ నేతనే కాబట్టి మంత్రి పదవి ఆశించడంలో తప్పులేదంటూ మనసులో ఉన్నది చెప్పానని అన్నారు.

# బ్యాలెట్ పేపర్ ద్వారానే ఎన్నికలు జరపండి



- ఈవీఎంలపై విశ్వసనీయత పోయింది
- బీహార్‌తో దీనిని ప్రారంభించండి
- కేంద్ర ఎన్నికల సంఘంతో భేటీలో బీఆర్ఎస్ డిమాండ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** భారతదేశంలో ఇకపైన జరిగే ప్రతి ఎన్నిక బ్యాలెట్ పేపర్ విధానంలోనే జరగాలని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. బ్యాలెట్ విధానాన్ని బీహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచే ప్రవేశపెట్టాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కేటీఆర్ కోరారు. ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘం ఆహ్వానం మేరకు బీఆర్ఎస్ నేతల బృందం కేటీఆర్ నేతృత్వంలో ఈసీ అధికారులతో సమావేశం అయింది. దేశంలో ఎన్నికల వ్యవస్థ, నూతన సంస్కరణలు, ఎన్నికల నియమావళి వంటి అంశాలపై కేంద్ర ఎన్నికల సంఘం దేశంలోని అన్ని రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహిస్తుంది. అందులో భాగంగానే బీఆర్ఎస్ పార్టీని సమావేశానికి ఆహ్వానించింది. కేంద్ర ఎన్నికల సంఘంతో జరిగిన సమావేశంలో బీఆర్ఎస్ బృందం పలు కీలక అంశాలను ప్రస్తావించింది. ముఖ్యంగా ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో దేశాలు బ్యాలెట్ ద్వారా ఎన్నికలు నిర్వహిస్తున్నాయని గుర్తుచేసింది.. భారత్‌లో ఈవీఎంల ద్వారా జరుగుతున్న ఎన్నికల పట్ల అనుమానాలు వ్యక్తమవుతున్న పరిస్థితుల్లో, ఈవీఎంలను పక్కనపెట్టి బ్యాలెట్ విధానాన్ని తీసుకురావాలని కోరారు. నవంబర్‌లో జరిగే బీహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచే బ్యాలెట్ విధానాన్ని ప్రవేశపెట్టాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరినట్లు కేటీఆర్ తెలిపారు. అంతేకాదు ఎన్నికలు వస్తే చాలు రాజకీయ పార్టీలు అడ్డగోలు వాగ్దానాలు చేస్తున్నాయని, వాటిని అధికారంలోకి వచ్చాక అమలు చేయకపోతే చర్యలు కూడా తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని బీఆర్ఎస్ కోరింది. మరోపక్క బీహార్‌లో జరిగిన ఓట్ల జాబితా సమగ్ర సర్వేపై కూడా కేంద్ర ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించినట్టు తెలిపారు. ముఖ్యంగా ఓట్లు తొలగించే ప్రక్రియను బూత్‌స్థాయి నుంచి అన్ని రాజకీయ పార్టీలను అఖిలపక్షంగా ఏర్పాటు చేసి పారదర్శకంగా నిర్వహించాలన్నారు. అనర్హుడికి ఒక ఓటు వచ్చినా సరే, ఏ ఒక్క అర్హుడు కూడా ఓటు కోల్పో వద్దన్నారు. ఎన్నికల గుర్తులు నుంచి తమ పార్టీ సింబల్ అయిన కార్ గుర్తును పోలి ఉన్న గుర్తులను తక్షణమే తొలగించాలని.. గతంలో జరిగిన పలు ఎన్నికల్లో పోలివున్న గుర్తులవల్ల తమ పార్టీ అభ్యర్థులు నష్టపోయారని కేటీఆర్ గుర్తు చేశారు..

## కాళేశ్వరం నివేదికలో మొత్తం గ్యాస్, ట్రాష్

**లీకులు ఇచ్చి వార్తలు రాయించుకుంటున్నారు.. ● అసెంబ్లీలో చర్చ పెడితే ఎండగడతాం**

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 5:** కాళేశ్వరం నివేదికలో మొత్తం గ్యాస్, ట్రాష్ మాత్రమే తప్ప అందులో ఏమీ లేదని కేటీఆర్ మండిపడ్డారు. 650 పేజీల పూర్తి నివేదిక ఎవరూ చదవక ముందే అడ్డమైన రోత వార్తలను రెండు పత్రికలు రాస్తున్నాయని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 655 పేజీల కమిషన్ నివేదికను 60 పేజీలకు కుదించడంలోనే కాంగ్రెస్ భాగోతం అర్థమైందని విమర్శించారు. 600 పేజీల్లో వారికి ఇష్టమైనవి లేవు అని, ఆ 60 పేజీల్లో మాత్రమే వారికి ఇష్టమైనవి ఉన్నాయని, అందుకే వాటిని మాత్రమే బయటపెడుతున్నారని ఆరోపించారు. ఢిల్లీలో భారత ఎన్నికల కమిషన్ సమావేశం అనంతరం ఢిల్లీలో కేటీఆర్ మీడియా సమావేశం నిర్వహించారు. కాళేశ్వరం నివేదికపై ప్రశ్నకు సమాధాన ఇస్తూ.. సాయంత్రం కమిషన్ రిపోర్ట్ వస్తే అర్ధ రాత్రి ఆస్థాన మీడియాకు లీకులు ఇచ్చారని, తెల్లారి అబద్దాలను ప్రచారంలో పెట్టారని మండిపడ్డారు. దమ్ముంటే మొత్తం 655 పేజీల నివేదికను ప్రజల ముందు పెట్లాలని డిమాండ్ చేశారు. ఉద్దేశపూర్వకంగా కెసిఆర్‌పై, బిఆర్ఎస్‌పై కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం చేస్తుందని, అసెంబ్లీలో మైకులు కట్ చేయకుండా తమను అసెంబ్లీలో మాట్లాడనిస్తే ప్రభుత్వంతో ఫుట్‌బాల్ ఆడుకుంటామన్నారు. అసెంబ్లీలో మాట్లాడిస్తే ఎవరు నిజం చెబుతున్నారు.. ఎవరు అబద్ధం చెపుతున్నారో తెలిసిపోతుందని, కాంగ్రెస్ పార్టీకి దమ్ముందా.. అంటూ కెటిఆర్ సవాల్ విసిరారు.



# పత్రికలు సమాజానికి దర్పణం లాంటివి

**మనం మాట్లాడే భాష హుందాగా ఉండాలి**

**'విలీనం-విభజన' పుస్తకావిష్కరణలో వెంకయ్య నాయుడు**

**హైదరాబాద్,ఆగస్టు 5:** పత్రికలు సమాజానికి దర్పణం లాంటివని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 'విలీనం-విభజన' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సమాజంలోని అవినీతిని ప్రజలకు జర్నలిస్టులు వివరించాలి. నిజాన్ని తెలియజేసి తీర్పును ప్రజలకే వదిలేయాలి. మనం మాట్లాడే భాష హుందాగా ఉండాలి. గతంలో బూతులు మాట్లాడిన నేతలు ఎవరూ గెలవలేదు. అలాంటి వారిని నిలువరించాలని ఓ మహిళ నాతో అన్నారు. పోలింగ్‌బూత్‌ల ద్వారా బూతు నేతల నోరు మూయించాలని ఆమెకు చెప్పానని వెంకయ్యనాయుడు అన్నారు. భాష విషయంలో నాయకుల తీరు మారాలని వెంకయ్యనాయుడు సూచించారు. సీనియర్ సంపాదకులు ఐ.వెంకట్రావు రాసిన విలీనం-విభజన మన ముఖ్యమంత్రులు పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని పుస్తకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్‌రెడ్డి, పుస్తక రచయిత ఇనగంటి వెంకట్రావు, సీనియర్ జర్నలిస్టులు కట్టా శేఖర్ రెడ్డి, బండారు శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మీడియాతో మాట్లాడారు. విలీనం - విభజన మన ముఖ్యమంత్రులు పుస్తకాన్ని నేటితరం యువత తప్పనిసరిగా చదవాలని సూచించారు. ఈ పుస్తకం చదివితే నాయకుల పరిపాలన, విజ్ఞానం, వారి గురించి అన్ని విషయాలు తెలుస్తాయని చెప్పుకొచ్చారు. పత్రికా సమాజానికి దర్పణం లాంటిదని... ఈ సమాజంలో ఏం జరుగుతుందో ప్రజలకు చెప్పాలని ఆకాంక్షించారు. మనం వ్యూస్ కోసం న్యూస్ చేయకూడదని.. దానికోసమే కాలమ్స్ ఉన్నాయని, రాసుకోవడానికి అందులో వాళ్ల అభిప్రాయాలు చెప్పొచ్చని పేర్కొన్నారు. భాష విషయంలో రాజకీయ నాయకులు చాలా హుందాగా ప్రవర్తించాలని సూచించారు. చాలా మంది జర్నలిస్టులు కొత్తగా యూట్యూబ్‌లో ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని.. పాత్రికేయంలో భాష చాలా ముఖ్యమని ఉద్ఘాటించారు వెంకయ్యనాయుడు. తన జీవితంలో రెండు సార్లు కంటతడి పెట్టానని గుర్తుచేసుకున్నారు. ఒకటి తన అమ్మ గుర్తుకు వచ్చినప్పుడు... తాను తన అమ్మను చూడలేదని భావోద్వేగానికి గురయ్యారు. రెండోది పార్లమెంటరీ పార్టీ సమావేశానికి పిలిచి తనను ఉప రాష్ట్రపతిగా చేసినప్పుడు...తనకు రాజకీయాల్లో నుంచి వైదొలగడం ఇష్టం లేదని తెలిపారు. ఆ రోజు నుంచి ఈ రోజు వరకు తాను బీజేపీ ఆఫీస్‌కు పోలేదని వెల్లడించారు. తాను ఉప రాష్ట్రపతిగా దిగిపోయిన నాటి నుంచి ఇప్పటి వరకు బీజేపీ ఆఫీస్ గుమ్మం తొక్కలేదని చెప్పుకొచ్చారు. ఉప రాష్ట్రపతిగా రిటైర్డ్ అయ్యాక యువత కోసం రాజకీయాల గురించి మాట్లాడుతున్నానని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.

# ఆరు లైన్ల రహదారిగా విజయవాడ హైవే

**కేంద్రమంత్రి గడ్కరిని కలిసి కోరిన మంత్రి**

**తమ్ముడికి మంత్రిపదవి ఇప్పించే స్థాయి కాదన్న కోమటిరెడ్డి**



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 5:** మల్కాపూర్ నుంచి విజయవాడ వరకు రహదారిని 4 వరుసల నుంచి 6 వరుసలుగా విస్తరించడంతో పాటు- సర్వీస్ రోడ్లను నిర్మించాలని కేంద్ర గడ్కరీని తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికోరారు. కేంద్ర మంత్రి గడ్కరీతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమావేశ మయ్యారు. వచ్చే వారం ప్రధాన మంత్రితో సమావేశం అవనున్నారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న జాతీయ రహదారుల మంజూరీపై గడ్కరీతో సుదీర్ఘంగా చర్చించారు. మంత్రితోపాటు తెలంగాణ ఎంపీలు పాల్గొన్నారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మాణం గురించి ప్రయత్నాలు చేస్తున్నాం.. ప్లాన్స్ జరుగుతున్నాయన్నారు. పటౌడీ హౌస్ లో రెండు నెలల్లో పనులు మొదలు పెట్టాలని ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఢిల్లీలో అనుమతుల కోసం కొంత ఆలస్యం అవుతోందన్నారు. రాజగోపాల్ రెడ్డి ఎపిసోడ్ పై మంత్రి స్పందించారు. నేను మా సోదరుడికి మంత్రి పదవి ఇప్పించే స్టేజ్ లో లేను. కేంద్ర పెద్దలు మాటిచ్చిన విషయం నాకు తెలియదు. నా చేతుల్లో ఏం లేదు. అధిష్టానం, ముఖ్యమంత్రి మంత్రి పదవుల విషయంలో నిర్ణయాలు తీసుకుంటారు. నేను ఢిల్లీకి రాలేదు. మంత్రి పదవి అడగలేదు అని స్పష్టం చేశారు. తెలుగు సినీ పరిశ్రమలో కార్మికుల 30శాతం వేతన పెంపు డిమాండ్‌తో జరుగుతున్న సమ్మె వివాదంపై కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. ఈ సమస్య పరిష్కారం కోసం ప్రముఖ నిర్మాత దిల్ రాజుకు బాధ్యతలు అప్పగించినట్లు- ఆయన తెలిపారు. కార్మికుల డిమాండ్లపై చర్చించి తగిన నిర్ణయం తీసుకోవాలని ఆయన సూచించారు. కార్మికులకు జీతాలు పెంచాల్సిన అవసరం ఉంది. హైదరాబాద్‌లో బతకాలంటే జీతాలు పెరగాలి. ఢిల్లీ పర్యటన తర్వాత నేను కార్మికులతో నేరుగా మాట్లాడతాను. ఈ అంశాలన్నిటినీ దిల్ రాజుకు అప్పగించాము. ఆయన ప్రొడ్యూసర్ కౌన్సిల్‌తో చర్చలు జరుపుతున్నారుని వెల్లడించారు. ఆయన మరింత మాట్లాడుతూ, 'పాన్ ఇండియా సినిమాలు తీస్తున్నారు. టికెట్ ధరలు పెంచేందుకు మేము అనుమతులు ఇస్తున్నాము. కాబట్టి, కార్మికులు అడుగుతున్న డిమాండ్లపై చర్చించి, నిర్మాతలు తగిన నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు.

ప్రజాపక్షం నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



## సంపాదకీయం



# కన్నడనాట అత్యాచార కాండ!

ధర్మస్థలి.. ప్రజ్వల్ రేవణ్ణ ఈ రెండు పేర్లు దేశానికి ఇప్పుడు బాగా తెలిసి పోయాయి. ముఖ్యంగా కర్నాటక ప్రజల నోళ్లల్లో నిత్యం నానుతున్న పేర్లుగా చెప్పుకోవాలి. రెండూ ఒకే తరహా కేసులుగా చూడొచ్చు. ధ్మస్థలిలో అమ్మాయిలపై అత్యాచారం చేసి చంపేస్తున్నారని, అదృశ్యం అయిన కేసుల్లో ఇప్పటికీ ఆచూకీ దక్కలేదని గుర్తించారు. అనేకమంది అమ్మాయిల మరణాలు ఇప్పటికీ మిస్టరీగానే ఉన్నాయి. ఒకరిద్దరు మాత్రమే ఫిర్యాదు చేశారు. వాటిపై చర్యలు తీసుకోలేదు. ఈ విషయంలో నాటి బిజెపి ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దగా సీరియస్‌గా లేవు. అందుకే ప్రజల్లో ఉన్న సీరియస్ నెస్ ఇక్కడ కానరావడం లేదు. అందుకే దర్యాప్తు నత్తనడకన సాగిస్తున్నారు. సిట్‌ను వేసినా పెద్దగా ఉపయోగం లేదన్న చర్చ కూడా మొదలయ్యింది. ధర్మస్థలి వ్యవహారంలో పెద్ద తలకాయలు ఉన్నాయని, మాఫియా ఉందని అంటున్నారు. బాగా పలుకుబడి ఉన్న వ్యక్తుల ప్రమేయం ఉండడంతోనే అసలు నిజాలు బయటకు రావడం లేదని తెలుస్తోంది. అయితే ఈ కుంభస్థలం ఎప్పుడో బద్దలు కాక తప్పదు. మాజీ సానిటేషన్ ఉద్యోగి ఇచ్చిన ఫిర్యాదుతో కొంత కదలిక వచ్చినా, పాలకుల్లో ఏ మాత్రం చిత్తశుద్ధి లోపించినా దర్యాప్తు ముందుకు సాగదు. ఇకపోతే ప్రజ్వల్ రేవణ్ణ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఓ మాజీ ప్రధాని దేవగౌడ కుమారుడిగా, ఎంపిగా సాగించినా అత్యాచారకాండ అంతాఇంతా కాదు. దీనిపై చర్చించడం కూడా అవసరం. ఇలాంటి దగుల్బాజీల పాపం పండి జైలు శిక్ష పడింది. లేకపోతే మరింతగా విర్రవీగేవారు. ఎన్‌డిఎ కూటమి పార్టీ జెడిఎస్ మాజీ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణపై లైంగిక దాడి కేసులు నమోదైనప్పుడు కనీసమాత్రంగా కూడా నేతలు స్పందించలేదు. ప్రజల్వల్ తీర్పును స్వాగతించలేదు. న్యాయస్థానం శిక్ష విధించాక కూడా మోడీ నుంచి కాని, బిజెపి నుంచికాని ఎలాంటి స్పందన లేదంటే మహిళలపై నేరాలకు పాల్పడ్డ వారికి మద్దతిచ్చినట్లుగా భావించాలి. ప్రజ్వల్‌పై ఒక కేసులోనే శిక్ష పడింది. మరిన్ని కేసులు విచారణలో ఉన్నాయి. వాటిలోనూ బాధితులకు న్యాయం జరిగేలా, నిందితునికి శిక్ష పడేలా అన్ని వ్యవస్థలూ పని చేయాలి. రాజకీయ పలుకుబడి, డబ్బు ఉన్న ప్రజ్వల్ పైకోర్టులను ఆశ్రయించే అవకాశం లేకపోలేదు. తప్పించుకోకుండా పోలీసులు, బాధితులు అప్రమత్తంగా ఉండాలి. ఇకపోతే కేసు వివరాల్లోకి వెళితే..ప్రజ్వల్ రేవణ్ణ నిజంగానే ఓ దుర్మార్గుడు. ఎందరో మహిళల మానాలను దోచుకున్న దుండగుడు. అతనికి జీవితఖైదు విధించడం సరైనదే. దీనిపై దేశవ్యాప్తంగా చర్చ జరాలి. ఇకపోతే రేవణ్ణ కేసులు చూస్తే ఆశ్చర్యం కలగమానదు. ఇంట్లో పనిమనిషిపై పలుమార్లు అత్యాచారం జరిపిన కేసులో అభియోగాలు రుజువు కావడంతో మాజీ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణకు బెంగళూరు ప్రజాప్రతినిధుల న్యాయస్థానం జీవిత ఖైదు విధించింది. ప్రజ్వల్‌ను దోషిగా నిర్ధారించిన కోర్టు, యావజ్జీవంతోపాటు 11.35 లక్షల రూపాయలు జరిమానా విధించి, దానిలో 11 లక్షలు బాధితురాలికి చెల్లించాలని కోర్టు ఆదేశించింది. మహిళలను కట్టుబానిసలుగా, వారిని సెక్స్ వర్కర్లుగా చూస్తున్న ప్రస్తుత సమయంలో న్యాయస్థానం వెలువరించిన ఈ తీర్పు మహిళలకు ఆశాకిరణం. రోజురోజుకు స్త్రీలపై అఘాయిత్యాల పరంపర కొనసాగుతున్న వేళ మహిళల్లో ఆత్మవిశ్వాసం నింపిందనే చెప్పాలి. ప్రజ్వల్‌పై మూడు లైంగిక దాడి కేసులు, ఒక లైంగిక వేధింపుల కేసు నమోదుకాగా మొదటి కేసులోనే శిక్ష పడింది. మిగతా కేసులు విచారణలో ఉన్నాయి. మైసూర్ ఆర్‌కె నగర్‌కు చెందిన ఒక మహిళ తనపై ఫాంహౌస్‌లో ప్రజ్వల్ పలుమార్లు అత్యాచారం చేశాడని ఫిర్యాదు చేయడంతో తొలికేసు నమోదైంది. గత సార్వత్రిక ఎన్నికల్లో రెండవ తడవ హసన్ నియోజకవర్గం నుంచి ప్రజ్వల్ ఎంపి అభ్యర్థిగా పోటీ చేశారు. పోలింగ్ ముగిశాక కేసు నమోదు కావడంతో జర్మనీకి పారిపోయాడు. ప్రత్యేక దర్యాప్తు బృందం అతన్ని స్వదేశానికి రప్పించి గతేడాది మే 31న అరెస్ట్ చేసింది. అప్పటి నుంచి రిమాండ్ ఖైదీగా ప్రజ్వల్ జైలు ఊచలు లెక్కిస్తున్నాడు. కేసు దర్యాప్తు సమయంలో సిట్ కనుగొన్న విషయాలు విస్తుగొల్పేలా ఉన్నాయి. ప్రజ్వల్ రేవణ్ణ ప్రజాప్రతినిధిగా సమస్యలపై తన దగ్గరకొచ్చే మహిళలపై లైంగికదాడికి ఒడిగట్టాడు. బెదిరించో బలవంతంగానో లోబరుచుకునో లైంగిక దాడులకు బరితెగించాడు. అత్యాచారం చేసిన ప్రతిసారీ తన ఐ–ఫోన్‌లో ఆ దృశ్యాలను తానే రికార్డు చేసుకున్నాడు. అటువంటి రెండు వేలకు పైచిలుకు వీడియోల ను దర్యాప్తు సందర్భంగా ప్రజ్వల్ ఫోన్‌లో కనుగొన్నారు. అవి మార్ఫింగ్ వీడియోలుగా, రాజకీయ కుట్రగా ప్రజ్వల్ బుకాయించి,తప్పించుకోచూశాడు. అయితే అధునాతన సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో వీడియోలను విదేశాలకు పంపి, ఫోరెన్సిక్ పరీక్షలు చేయించి నిజమైనవేనని నిర్ధారించారు. కేవలం 14 మాసాల్లోనే కేసు ఛేదించడం వెనుక దర్యాప్తు అధికారుల కృషి, కోర్టులో వాదనల సందర్భంగా ప్రాసిక్యూషన్ కనబరిచిన చాకచక్యం అభినందించాల్సిందే. ఇవన్నీ కలిసి ప్రజ్వల్‌ను బోనులో దోషిగా నిలబెట్టాయి. అన్నింటికీ మించినది న్యాయం కోసం, దోషికి శిక్ష పడాలని బాధితురాలు కనబర్చిన పట్టుదల మహిళాలోకానికి స్ఫూర్తినిస్తుంది. ప్రజ్వల్ రేవణ్ణ సాదాసీదా యువకుడు కాదు. కర్ణాటక రాజకీయాలను శాసిస్తున్న కుటుంబానికి చెందిన మాజీ ఎంపి. ఆయన తాత దేవెగౌడ మాజీ ప్రధాని, పినతండ్రి కుమార స్వామి కేంద్ర మంత్రి, తండ్రి మాజీ రాష్ట్ర మంత్రి, ప్రస్తుత ఎంఎల్‌ఎ హెచ్‌డి రేవణ్ణ, తల్లి భవానీ గతంలో కార్పొరేటర్, సోదరుడు సూరజ్ ఎంఎల్‌ఎ. ఇంతమంది రాజకీయ కుటుంబంలో ఉన్న ప్రజల్వల్ తనకు తిరుగులేదని భావించాడు. అత్యాచార బాధితురాలిని అపహరించిన ప్రజ్వల్ తల్లి భవానీపైనా కేసు , ప్రజ్వల్ తండ్రి హెచ్‌డి రేవణ్ణపై కూడా లైంగిక వేధింపుల ఆరోపణల కేసు నమోదయ్యాయంటే బాధితులను ప్రజ్వల్ కుటుంబం తమ రాజకీయ పలుకుబడితో ఏ స్థాయిలో భయభ్రాంతులకు గురి చేసిందో తెలుస్తుంది. అయితే పాపం పండింది. ప్రజ్వలు ఎంతగా మొత్తుకున్నా సాక్ష్యాలు బలంగా ఉన్నాయి. అత్యాచారాలు చేసి పైశాచికానందం పొంది, వాటిని సెల్ ఫోన్లలో వీడియోలు తీసి మురిసి పోయిన ప్రజ్వల్ లాంటి వారికి జీవిత ఖైదు సరిపోదు. అలాగే ధర్మస్థలిపైనా నిజాయితీగా విచారణ జరగాలి. అప్పుడే ప్రజల్లో భరోసా వస్తుంది. కర్నాటక కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్దని చాటుకోవడానికి ఇదో మంచి అవకాశం. రాజ్యాంగం పుస్తకాన్నిపట్టుకు తిరుగుతున్న రాహుల్ ఈ విషయంలో తమ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి ధర్మస్థలి విషయంలోనూ నిగ్గు తేలేలా చేస్తే మంచిది.

# తెలంగాణ స్థానికతపై సుప్రీంలో విచారణ

- రెండేళ్లు బయట ఉన్నంత మాత్రాన స్థానికేతరుడా?
- ప్రభుత్వ తీరును ప్రశ్నించిన చీఫ్ జస్టిస్ గవాయ్
- తీర్పును రిజర్వ్ చేసిన ధర్మాసనం




**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** తెలంగాణ స్థానికత వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ ముగిసింది. దీనిపై తీర్పును ధర్మాసనం రిజర్వ్ చేసింది. పదో తరగతి తర్వాత రెండేళ్లు బయట ఉంటే స్థానికత వర్తించదన్న రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులపై పలువురు విద్యార్థులు హైకోర్టును ఆశ్రయించారు. విద్యార్థుల పిటిషన్‌పై విచారించి.. తగిన నిబంధనలు రూపొందించాలని హైకోర్టు తీర్పు ఇచ్చింది. స్థానికత అంటే ఏమిటి? ఎవరు దీని పరిధిలోకి వస్తారు? అందుకు ఉన్న పరిమితులపై మార్గదర్శకాలు జారీ చేయాలని హైకోర్టు తీర్పులో పేర్కొంది. దీంతో హైకోర్టు తీర్పును విద్యార్థులు సుప్రీంలో సవాల్ చేశారు. ఈ పిటిషన్లపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది.రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. రెండేళ్లు బయట ప్రాంతంలో చదువుకోవడానికి వెళితే తప్పేంటని విచారణ సందర్భంగా సీజేఐ ప్రశ్నించారు. పదేళ్లు స్థానికంగా ఉండి.. రెండేళ్లు బయటకు వెళితే స్థానికత ఎలా కోల్పోతారని ప్రశ్నించారు. 2014లో నిబంధనలు తీసుకొచ్చారు.. అప్పుడు ఈ రెండు, నాలుగేళ్ల సమయం గురించి అందులో ప్రస్తావించారా అని ధర్మాసనం ప్రశ్నించింది. 2024లో తీసుకొచ్చిన నిబంధనను 2028కి వర్తింపజేస్తే సరిపోతుందని సీజేఐ ధర్మాసనం అభిప్రాయపడింది. స్థానికత నిబంధనల కారణంగా తెలంగాణ విద్యార్థుల హక్కులకు అన్యాయం జరగకూడదని వాదనల సందర్భంగా సీజేఐ అభిప్రాయం వ్యక్తం చేశారు. కోటా, దుబాయ్ లాంటి ప్రాంతాలకు చదువుకోవడానికి వెళ్లిన విద్యార్థులకు స్థానికత వర్తించదంటే ఎలా? ఒక విద్యార్థి తెలంగాణలో పుట్టి పెరిగి.. రెండేళ్లు బయట చదువుకున్నంత మాత్రాన కోటా వర్తించదంటే ఎలా? ప్రతి విద్యార్థి 371డి అధికరణం గురించి తెలుసు కోవాలన్నట్టుగా మీ వాదనలు ఉన్నాయి. నిరక్షరాస్యులైన తల్లిదండ్రులు ఉంటే.. 8వ తరగతిలోనే రాజ్యాంగం గురించి తెలుసుకోవాలన్న విధంగా మీ వాదనలు ఉన్నాయని ధర్మాసనం వ్యాఖ్యానించింది. పలు రాష్ట్రాల్లోస్థానిక వ్యవహారం పలు విధాలుగా ఉందని రాష్ట్రప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ అన్నారు. పలు రాష్ట్రాల్లో స్థానికత వ్యవహారం పలు విధాలుగా ఉందన్న రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ. అస్సాంలో 7 సంవత్సరాల నిబంధన ఉందని గుర్తు చేశారు. ఈ మొత్తం వ్యవహారంలో పేద, మధ్యతరగతి వాళ్లకు జరుగుతున్న ఉపయోగాన్ని విస్తృత కోణం నుంచి చూడాలని, అందుకు తగిన విధంగా నిర్ణయం తీసుకోవాలని సింఘ్వీ కోరారు. వాదనల అనంతరం తీర్పు రిజర్వు చేస్తున్నట్టు సీజేఐ జస్టిస్ గవాయ్ ధర్మాసనం తెలిపింది.

# మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన పొడిగింపు

## తీర్మానాన్ని ఆమోదించిన రాజ్యసభ



**న్యూఢిల్లీ,ఆగస్టు 5:** ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను మరో ఆరు నెలలు పొడిగించేందుకు మార్గం సుగమం అయింది. మంగళవారం రాజ్యసభ ఈ తీర్మానాన్ని ఆమోదించింది. ఉదయం, ప్రతిపక్షాల తీవ్ర నినాదాల మధ్య కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ తీర్మానాన్ని ఎగువ సభలో ప్రవేశపెట్టారు. ఫిబ్రవరి 13న రాష్ట్రపతి రాజ్యాంగంలోని ఆర్టికల్ 356 కింద జారీ చేసిన మణిపూర్‌కు సంబంధించి ప్రకటన అమలులో కొనసాగింపు కింద అనే చట్టబద్ధమైన తీర్మానాన్ని సభ ఆమోదించింది. ఇప్పటికే జూలై 30న, మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను పొడిగించేందుకు లోక్‌సభ తీర్మానాన్ని ఆమోదించిన సంగతి తెలిసిందే. ఎన్ బిరేన్ సింగ్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన కొన్ని రోజుల తర్వాత, ఫిబ్రవరి 13న మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించారు. దాదాపు రెండు నెలలుగా రాష్ట్రాన్ని పీడిస్తున్న హింస, రాజకీయ అస్థిరత మధ్య సింగ్ రాజీనామా చేశారు. దీంతో రాజ్యాంగంలోని ఆర్టికల్ 356 కింద అమలులోకి వచ్చే ఈ నిర్ణయం ప్రకారం.. రాష్ట్రపతి పాలన పొడగించారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ జారీ చేసిన భారత గెజిట్‌లో ప్రచురించబడిన ఈ ప్రకటన, మణిపూర్ శాసనసభ అధికారాలను పార్లమెంటుకు బదిలీ చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వ అధికారాన్ని సమర్థవంతంగా నిలిపి వేస్తుందని పేర్కొంది. ఈ ఉత్తర్వు ప్రకారం, గవర్నర్ అధికారాలను ఇప్పుడు రాష్ట్రపతి ఉపయోగిస్తారు. రాష్ట్ర శాసనసభ అధికారాన్ని పార్లమెంటు– స్వీకరిస్తుంది. రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేయలేనప్పుడు సాధారణంగా రాష్ట్రపతి పాలన విధిస్తారు. రాష్ట్రపతి పాలన విధించడం పార్లమెంటరీ ఆమోదానికి లోబడి ఆరు నెలల వరకు ఉంటుంది. ఈ కాలంలో, కేంద్ర ప్రభుత్వం పాలనను పర్యవేక్షిస్తుంది. కొత్త అసెంబ్లీని ఎన్నుకోవడానికి కొత్తగా ఎన్నికలు జరగవచ్చు. మణిపూర్‌లో జరిగిన అశాంతిలో ప్రధానంగా మెజారిటీ–మెయిటీ– కమ్యూనిటీ–, మైనారిటీ– కుకి–జోమి తెగల మధ్య ఘర్షణలు జరిగాయి. ఆర్థిక ప్రయోజనాలు, ఉద్యోగ కోటాలు ఇంకా భూమి హక్కులకు సంబంధించిన వివాదాలపై ఉద్రిక్తతలు పెరిగాయి. ఈ హింస వందలాది మంది మరణానికి దారితీసింది. సుమారు 60,000 మంది నిరాశ్రయులయ్యారు. ఈ క్రమంలో అక్కడ శాంతిభద్రతలను కాపాడేందుకు కేంద్రం రాష్ట్రపతి పాలనకు మొగ్గుచూపింది.

# అద్వానీ రికార్డు బ్రేక్

## అత్యధిక కాలం హోంమంత్రిగా అమిత్ షా

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** ప్రధానిగా నరేంద్ర మోదీ సరికొత్త రికార్డు సృష్టించినట్లుగానే హోంమంత్రి అమిత్ షా కూడా అత్యధిక కాలం హోంమంత్రిగా రికార్డు సృష్టించారు. ఎలాంటి విరామం లేకుండా దేశాన్ని అత్యధిక కాలం పరిపాలించిన ప్రధానిగా ఇందిరాగాంధీ పేరుతో ఉన్న రికార్డును మోదీ అధిగమించారు. మోదీ తర్వాత కేంద్ర హోంమంత్రి అమిత్ షా సైతం ఓ సరికొత్త రికార్డు నెలకొల్పారు. దేశ చరిత్రలో అత్యధిక కాలం కేంద్ర హోంశాఖమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా అమిత్ షా రికార్డు సృష్టించారు. ఇప్పటి వరకూ బీజేపీ అగ్ర నేత ఎల్‌కే అద్వానీ పేరుతో ఉన్న రికార్డును షా బద్దలు కొట్టారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చాక అమిత్‌షా 2019లో కేంద్ర హోంమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ఐదు సంవత్సరాల పదవీకాలాన్ని పూర్తి చేశారు. ఆ తర్వాత జరిగిన 2024 లోక్‌సభ ఎన్నికల్లోనూ మోదీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చింది. దీంతో షా వరుసగా రెండోసారి కూడా హోంశాఖ బాధ్యతలనే స్వీకరించారు. దీంతో షా హోంశాఖ బాధ్యతలు స్వీకరించి నేటికి ఆరు సంవత్సరాల 64 రోజులు పూర్తైంది. దాదాపు 2,194 రోజులు అమిత్ షా హోం మంత్రిగా పనిచేశారు. ఫలితంగా బీజేపీ సీనియర్ నేత ఎల్‌కే అద్వానీ రికార్డును షా బద్దలుకొట్టారు. 1998–1999, 1999–2004 వరకూ ఎల్‌కే అద్వానీకేంద్ర హోం మంత్రిగా పనిచేసిన విషయం తెలిసిందే. దాదాపు 2,193 రోజులు అద్వానీ ఈ పదవిలో కొనసాగారు. ఇప్పుడు ఆ రికార్డును అమిత్ షా అధిగమించారు. ఇక కేంద్ర హోం శాఖ బాధ్యతలు చేపట్టిన అమిత్ షా తన హయాంలో ఆర్టికల్ 370 రద్దు సహా అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా దేశంలో నక్సలిజంపై ఉక్కుపాదం మోపుతున్నారు. మొత్తంగా అమిత్ షా అత్యధిక కాలం హోంమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా రికార్డు నెలకొల్పాలరు.

# మరిన్ని సుంకాలు పెంచుతాం

## భారత్‌కు ట్రంప్ హెచ్చరికలు



**వాషింగ్టన్,ఆగస్టు 5 :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆగస్టు 1వ తేదీ నుంచి ట్రంప్ విధించిన 25 శాతం సుంకాల నిర్ణయం అమలులోకి వచ్చింది. అయితే మరోసారి ట్రంప్ సుంకాల పెంపు విషయంలో మ–రోసారి కఠిన నిర్ణయం తీసుకున్నారు. రానున్న 24 గంటల్లో భారత్‌పై సుంకాలను గణనీయంగా పెంచుతామని ఓ అంతర్జాతీయ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ తెలి పారు. ఆమెరికాకు భారత్ మంచి వాణిజ్య భాగస్వామి కాదని అన్నారు. అమెరికాతో భారత్ పెద్ద ఎత్తున వ్యాపారం నిర్వహిస్తుం ది. కానీ, అమెరికా మాత్రం భారత్‌తో వ్యాపారం చేయదని స్పష్టం చేశారు. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేస్తోందని.. తద్వారా ఉక్రెయిన్ యుద్ధానికి ఆజ్యం పోస్తోందని ఆక్రోశాన్ని వెళ్లగక్కారు.

# ఉత్తరాఖండ్‌లో ఆకస్మిక వరదలు

- ధరాలి గ్రామంపై విరుచుకుపడ్డ వరద
- జలప్రవాహానికి నలుగురు మృతి
- రంగంలోకి దిగిన రెస్క్యూ బృందాలు
- సిఎం పుష్కర్ సింగ్ ధామితో ప్రధాని, హోంమంత్రి ఆరా



**డెహ్రాడూన్, ఆగస్టు 5:** ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీలో మెరుపు వరదలు బీభత్సం సృష్టించాయి. ఇక్కడి ధరాలీ గ్రామంపై జలప్రవాహం విరుచుకుపడింది. ఈ ఘటనలో ఇప్పటివరకు నలుగురు మృతి చెందినట్లు సమాచారం. దాదాపు 50 మందికి పైగా శిథిలాల కింద చిక్కుకుని ఉంటారని, 20–25 హోటళ్లు, నివాసాలు కొట్టుకుపోయి ఉండొచ్చని స్థానికులు పేర్కొంటున్నారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. కుంభవృష్టి కారణంగా ఎగువ ప్రాంతమైన ఖీర్‌గఢ్ నుంచి మెరుపు వరదలు సంభవించి నట్లు సమాచారం. ఈ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే ఎస్‌డీఆర్‌ఎఫ్ రెస్క్యూ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. సహాయక చర్యల కోసం ఉత్తరాఖండ్ ప్రభుత్వం భారత సైన్యాన్ని అప్రమత్తం చేసింది. ఎన్డీఆర్‌ఎఫ్, ఐటీబీపీ బృందాలు ఘటనా స్థలానికి బయల్దేరి రంగంలోకి దిగినట్లు సమాచారం. ఈ ఘటనపై ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సహాయక చర్యల విషయంలో సీనియర్ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు–వెల్లడించారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలను తరలిస్తున్నట్లు–తెలిపారు. మరోవైపు.. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సీఎం ధామికి ఫోన్ చేసి స్థానిక పరిస్థితులపై ఆరా తీశారు. కేంద్రం తరఫున అన్ని సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ధరాలీ ఘటనలో బాధిత కుటుంబాలకు ప్రధాని మోదీ సంఘీభావం ప్రకటించారు. ముఖ్యమంత్రి పుష్కర్ ధామితో మాట్లాడి వివరాలు ఆరా తీసినట్లు తెలిపారు. ఉత్తరాఖండ్‌లోని ప్రకృతి ఒడిలో ప్రశాంతంగా ఉండే ధరాలీగ్రామం మెరుపు వరదలకు పూర్తిగా కొట్టుకు పోయింది. చార్‌ధామ్ సహా ఇతర తీర్థయాత్రల సీజన్‌లో ధరాలీ గ్రామానికి సందర్శకులు భారీ సంఖ్యలో వస్తుంటారు. ఆగస్టు 10వ తేదీ వరకు ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు కురుస్తాయని ఇప్పటికే వాతావరణ శాఖ హెచ్చరించింది. తాజాగా చోటు–చేసుకున్న మెరుపు వరదల్లో 20 నుంచి 25 హోటళ్లు, హోమ్‌స్టేలు కొట్టు–కుపోయాయి.

ప్రజల నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం 6 ఆగస్టు 2025 | హైదరాబాద్ | 5

# బేర్ ఫుట్ వాకింగ్

## పాదాలకు చెప్పులు లేదా షూస్ లేకుండా వాకింగ్ చేస్తే ఎన్ని లాభాలు కలుగుతాయో తెలుసా..?





ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ పౌష్టికాహారం తీసుకోవడంతోపాటు వ్యాయామం కూడా చేయాలన్న విషయం తెలిసిందే. వ్యాయామం వల్ల శరీరానికి శారీరక శ్రమ లభిస్తుంది. దీంతో ఆరోగ్యంగా ఉంటారు. రోగాలు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఈ క్రమంలోనే వ్యాయామం విషయానికి వస్తే చాలా మంది చేసేది వాకింగ్ అని చెప్పవచ్చు. అయితే వాకింగ్‌లోనూ పలు రకాలు ఉంటాయి. వాటిల్లో బేర్ ఫుట్ వాకింగ్ కూడా ఒకటి. అంటే కాళ్లకు ఏమీ ధరించకుండా చేసే వాకింగ్ అన్నమాట. దీని వల్ల మన పాదాలు నేరుగా భూమికి తాకుతాయి. దీంతో భూమిలో ఉండే సహజసిద్ధమైన విద్యుత్ శక్తి మనలో ప్రసారం అవుతుంది. ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. చెప్పులు లేదా షూస్ లేకుండా వాకింగ్ చేస్తే అనేక లాభాలు కలుగుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.

**ఎముకలు, కండరాలు దృఢంగా మారుతాయి..**

బేర్ ఫుట్ వాకింగ్ చేస్తే పాదాలు, కాళ్ల కండరాలపై ఒత్తిడి పడుతుంది. దీంతో ఆయా భాగాలు మరింత శ్రమిస్తాయి. ఫలితంగా ఆయా భాగాలకు మరింత వ్యాయామం అవుతుంది. ఆయా భాగాల్లో మొత్తం 29 రకాల కండరాలు ఉంటాయి. అవన్నీ యాక్టివేట్ అవుతాయి. ఎముకలు, కీళ్లు, లిగమెంట్స్ దృఢంగా మారుతాయి. దీంతో పాదాలు, మడమలకు బలం లభిస్తుంది. గాయాల బారిన పడకుండా ఉంటారు. బేర్ ఫుట్ వాకింగ్ చేయడం వల్ల మోకాళ్లు, తుంటి, వెన్నెముకకు సైతం వ్యాయామం అవుతుంది. ఆయా భాగాల్లో ఉండే కండరాలు దృఢంగా మారుతాయి. దీంతో శరీరం సరిగ్గా బ్యాలెన్స్ కూడా అవుతుంది. మాటి మాటికీ తూలిపడిపోయే పరిస్థితి ఉన్నవారు ఇలా బేర్ ఫుట్ వాకింగ్ చేస్తే ఫలితం ఉంటుంది.

**ఒత్తిడి, ఆందోళన ఉన్నవారు..**

బేర్ ఫుట్ వాకింగ్‌నే గ్రౌండింగ్ లేదా ఎర్తింగ్ అని కూడా అంటారు. దీని వల్ల భూమికి మన పాదాలు నేరుగా తాకుతాయి. గడ్డి, మట్టి లేదా ఇసుకలో వాకింగ్ చేయవచ్చు. దీని వల్ల నాడీ మండల వ్యవస్థపై ప్రభావం పడుతుంది. ఒత్తిడి హార్మోన్ అయిన కార్టిసాల్ ప్రభావం తగ్గుతుంది. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం ఇలా వాకింగ్ చేయడం వల్ల నిద్ర చక్కగా పడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. ఒత్తిడి, ఆందోళన తగ్గి మైండ్ రిలాక్స్ అవుతుంది. బేర్ ఫుట్ వాకింగ్ వల్ల మెదడుకు రక్త సరఫరా మెరుగు పడుతుందని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో తేలింది. దీని వల్ల మెదడులో ఉండే నాడులు ఉత్తేజం చెందుతాయి. దీంతో మెదడు చురుగ్గా పనిచేస్తుంది. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయి. మతిమరుపు తగ్గుతుంది.

**జాగ్రత్తలు తప్పనిసరి..**

బేర్ ఫుట్ వాకింగ్ వల్ల శరీరంలో ఉండే వాపులు తగ్గిపోతాయి. భూమి నుంచి పాదాల ద్వారా ఎలక్ట్రాన్స్ మన శరీరంలోకి ప్రవేశిస్తాయి. ఇవి శరీరంలో ఉండే వాపులను తగ్గిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తాయి. బేర్ ఫుట్ వాకింగ్ చేయడం వల్ల శరీరం సహజసిద్ధంగా నడిచే భంగిమకు అలవాటు పడుతుంది. దీంతో పాదాలకు ఇన్‌ఫెక్షన్లు రాకుండా అడ్డుకోవచ్చు. పాదాల కదలికలు సైతం సరిగ్గా ఉంటాయి. పాదాల వాపుల నుంచి బయట పడవచ్చు. అయితే బేర్ ఫుట్ వాకింగ్ మంచిదే అయినప్పటికీ ఇలా వాకింగ్ చేసేవారు జాగ్రత్తలను పాటించాలి. నడిచే దారిలో పదునైన వస్తువులు లేకుండా చూసుకోవాలి. లేదంటే గాయాలు అవుతాయి. కొన్ని ప్రదేశాల్లో బ్యాక్టీరియా, వైరస్, ఫంగస్ ఉండేందుకు అవకాశం ఉంటుంది. అలాంటి ప్రదేశాల్లో బేర్ ఫుట్ వాకింగ్ చేయకూడదు. బేర్ ఫుట్ వాకింగ్ చేస్తే కొందరు అసౌకర్యానికి గురవుతారు. అలాంటి వారు కూడా దీన్ని పాటించకూడదు.



# గోళ్ల రంగు మారిందా?

## ఈ 7 జబ్బులకు సిగ్నల్ కావొచ్చు!

మనం తరచుగా మన గోళ్లను ఒక సాధారణ శరీర భాగంగా భావిస్తాము. కానీ వాస్తవానికి గోళ్లు అంతర్గత ఆరోగ్యానికి శక్తివంతమైన సూచికలుగా పనిచేస్తాయి. గోళ్ల పరిస్థితి, రంగు, ఆకృతిలో మార్పులు శరీరంలో పోషకాహార లోపం లేదా ఇతర ఆరోగ్య సమస్యలకు సంకేతం కావచ్చు. గోళ్లలో కనిపించే మార్పులు పోషకాహార లోపాన్ని సూచిస్తాయని న్యూట్రీషియన్లు చెబుతున్నారు. వివిధ అనారోగ్య సమస్యలను, విటమిన్లు, ఖనిజాల లోపాలను గోళ్ల ద్వారా ఎలా గుర్తించాలో ఈ కథనంలో తెలుసుకుందాం..

గోర్లు మన చేతుల అందాన్ని పెంచడమే కాకుండా మన ఆరోగ్య స్థితిని కూడా తెలియజేస్తాయి. అవును, గోళ్లలో మార్పుల సహాయంతో మీ శరీరంలో ఏ పోషకాలు లోపిస్తున్నాయో తెలుసుకోవచ్చు. వీటిని కనుగొనడం ద్వారా మీరు ఆయా లోపాలను సకాలంలో సవరించుకోవచ్చు. ముఖ్యంగా గోళ్లపై ఈ కింది సంకేతాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించం

**పసుపు రంగు గోర్లు**

గోళ్లు పసుపు రంగులోకి మారితే విటమిన్, ఖనిజాల లోపానికి సూచిక కావచ్చు. ముఖ్యంగా విటమిన్-ఇ, బయోటిన్, ఐరన్ లోపం వల్ల గోళ్లు పసుపు రంగులోకి మారతాయి. కాలేయం లేదా థైరాయిడ్ సంబంధిత సమస్యలకు కూడా సంకేతం కావచ్చు . మీ గోళ్లు పసుపు రంగులో కనిపిస్తుంటే ఆహారంలో ఆకుకూరలు, గింజలు, గుడ్లను చేర్చుకోండి.

**గోర్లు విరగడం లేదా బలహీనపడటం**

గోళ్లు విరగడం లేదా బలహీనపడటం తరచుగా ప్రోటీన్, కాల్షియం, జింక్ లోపానికి సంకేతం. గోళ్ల బలానికి ప్రోటీన్ చాలా అవసరం. అయితే, కాల్షియం, జింక్ గోళ్లను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. మీ గోళ్లు సులభంగా విరిగిపోతుంటే ఆహారంలో పాలు, పెరుగు, చేపలు, బాదం వంటి పోషకాలను చేర్చుకోండి.

**గోళ్ళపై తెల్లని మచ్చలు**

గోళ్లపై తెల్లటి మచ్చలు జింక్, కాల్షియం లోపానికి సంకేతం కావచ్చు . ఈ మచ్చలు తరచుగా గోళ్ల నిర్మాణంలో మార్పులకు కారణమవుతాయి. జింక్ లోపాన్ని అధిగమించడానికి ఆహారంలో గుమ్మడికాయ గింజలు, పప్పులు, మాంసాన్ని చేర్చుకోవాలి.

**గోర్లు నెమ్మదిగా పెరగడం**

విటమిన్-బి కాంప్లెక్స్, ఇనుము కొరవడితే గోర్లు నెమ్మదిగా పెరుగుతాయి. ఎందుకంటే, గోర్లు పెరగడానికి విటమిన్-బి చాలా అవసరం. ఇక ఐరన్ శరీరంలో ఆక్సిజన్ ప్రవాహాన్ని నిర్వహిస్తుంది. మీ గోర్లు నెమ్మదిగా పెరుగుతుంటే ఆహారంలో ఆకుపచ్చని కూరగాయలు, గుడ్లు, తృణధాన్యాలు చేర్చుకోవాలి.

**చెంచా ఆకారపు గోర్లు**

"కోయిలోనిచియా" అని పిలువబడే చెంచా ఆకారపు గోర్లు ఇనుము లోపానికి తీవ్రమైన సంకేతం కావచ్చు. ఈ స్థితిలో గోర్లు లోపలికి ముడుచుకుని చెంచాలా కనిపిస్తాయి. రక్తహీనతతో బాధపడుతున్న వ్యక్తులలో ఈ సమస్య తరచుగా కనిపిస్తుంది. ఇనుము లోపాన్ని అధిగమించడానికి పాలకూర, బీట్‌రూట్, మాంసాన్ని తినండి.

**గోళ్ళపై గుంతలు లేదా కరుకుదనం**

జింక్, విటమిన్ సి తక్కువైతే గోళ్ళపై గుంతలు రావడం లేదా గరుకుగా మారవచ్చు. ఈ సమస్య తరచుగా సోరియాసిస్ లేదా తామర వంటి చర్మ వ్యాధుల లక్షణాలతో ముడిపడి ఉంటుంది. విటమిన్ సి, జింక్ లోపాన్ని అధిగమించడానికి నారింజ, నిమ్మకాయలు, విత్తనాలను ఎక్కువగా తినాలి.

**గోర్లు నీలం రంగులోకి మారడం**

శరీరంలో ఆక్సిజన్ లోపిస్తే గోర్లు నీలం రంగులోకి మారతాయి. అంతేగాక ఐరన్ తక్కువైనా ఇలా జరుగుతుంది. రక్తహీనత లేదా ఊపిరితిత్తుల వ్యాధులకు కూడా సంకేతం కావచ్చు. అటువంటి పరిస్థితిలో వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం.

# ఉదయం నిద్రలేచిన వెంటనే వీటిని చూస్తే..

## మీ రోజంతా మెరుగ్గా ఉంటుంది.!

రోజు బాగా ప్రారంభమైతే, రోజంతా సానుకూలంగా ఉంటుందని అంటారు. నిద్ర లేవగానే మొబైల్ ఫోన్ చూడటం, అద్దం చూడటం, నీడ చూడటం వల్ల రోజంతా పాడైపోతుందని శాస్త్రాలు చెబుతున్నాయి. మంచి రోజు గడపడానికి ఉదయం నిద్ర లేవగానే అద్దం చూడకూడదని చెప్పినట్లే, రోజంతా సానుకూలతతో నిండి ఉండటానికి ఉదయం నిద్ర లేవగానే ఏమి చూడాలో కూడా గ్రంథాలు చెబుతున్నాయి. కాబట్టి రోజంతా సానుకూలంగా ఉండటానికి ఉదయం నిద్ర లేవగానే ఏమి చూడాలో ఇప్పుడు తెలుసుకుందాం..

**అరచేతులు:**

ఉదయం నిద్రలేవగానే మీ అరచేతులను చూసుకోవాలి. ఇలా చేయడం వల్ల మీ రోజు సానుకూలంగా ప్రారంభమవుతుంది. ఇది మిమ్మల్ని రోజంతా ఉల్లాసంగా ఉంచుతుంది.

**దేవుని చిత్రం:**

ఉదయం నిద్ర లేవగానే దేవుని చిత్రం లేదా ఫోటో చూడటం కూడా మంచిది. దీనిని శుభప్రదంగా కూడా భావిస్తారు. దేవుడు సానుకూలతకు చిహ్నం. అందువల్ల, ఉదయం దేవుడిని చూడటం వల్ల రోజంతా సానుకూలతతో నిండి ఉంటుంది.

**సూర్యుడు:**

ఉదయం నిద్రలేచిన తర్వాత సూర్యోదయాన్ని చూడటం కూడా చాలా మంచిది. ఉదయం సూర్యుడిని చూడటం వల్ల మీ రోజంతా సానుకూలంగా ఉంటుంది.



**ఆవు:**

ఉదయం నిద్రలేవగానే ఆవును చూడటం శుభప్రదంగా భావిస్తారు. ముఖ్యంగా తెల్లటి ఆవును చూడటం వల్ల ఆనందం, శ్రేయస్సు పెరుగుతుందని నమ్ముతారు.

**పువ్వులు:**

ఉదయం నిద్రలేవగానే పూలు, పూల మొక్కలు, పచ్చని చెట్లను చూడటం కూడా మంచిది. సానుకూలతకు ప్రతీకగా నిలిచే చెట్లు మనసుకు ఆనందాన్ని, ప్రశాంతతను అందిస్తాయి.

**నీరు:**

శాస్త్రాల ప్రకారం, మీరు ఉదయం నిద్రలేవగానే నీరు, జలపాతాల చిత్రాలను చూడటం కూడా చాలా మంచిది. ఇది మానసిక ప్రశాంతతను ఇస్తుంది.

**నెమలి ఈక:**

ఉదయం నిద్ర లేవగానే నెమలి ఈకను కూడా చూడవచ్చు. నెమలి ఈకను చూడటం వల్ల అదృష్టం వస్తుందని నమ్ముతారు. అలాగే, నెమలి ఈకను చూడటం వల్ల రోజంతా సానుకూల ఆలోచనలతో నిండి ఉంటుంది.

**పక్షులను చూడటం:**

తెల్లవారుజామున పక్షులు వచ్చి ప్రాంగణంలో, ఇంటి పైకప్పుపై విహరిస్తాయి. పక్షులు ఇంటి గుమ్మం వద్దకు రావడాన్ని చూడటం కూడా చాలా మంచిది. ఇది మీకు ఆనందాన్ని సానుకూలతను తెస్తుంది.

# ఈ ఐదువ్యాధులతో కంటిచూపును కోల్పోయే ప్రమాదం..!

**చిన్న సమస్య అయినా నిర్లక్ష్యం వద్దు..!**



శరీరంలోని జ్ఞానేంద్రియాలలో ప్రధానమైనవి కళ్ళు. అందుకే సర్వేంద్రియానం నయనం ప్రధానం అనేది. కళ్ళు హావభావాలను సైతం విడమరచి చెబుతాయి. మన సౌందర్యానికి ప్రముఖ పాత్ర వహించేవి అద్భుతాలని.. అందాలని చూపించగలేవి కళ్ళు మాత్రమే. ఈ కళ్ళతోనే యావత్ ప్రపంచం అందాలను చూస్తున్నాం. చూపు ఎంతో విలువైందని.. దాన్ని కాపాడుకోవాలని ఎప్పటి నుంచి మన ఇంట్లోని పెద్దల నుంచి వైద్య నిపుణుల వరకు చెబుతూ వస్తున్నారు. ప్రస్తుత కాలంలో స్క్రీన్ సమయం విపరీతంగా పెరిగింది. అలాగే, జీవనశైలిలో మార్పుల కారణంగా చాలామంది దృష్టి లోపాల బారినపడుతున్నారు. 2022లో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ ప్రచురించి ఓ నివేదిక ప్రకారం.. భారత్‌లో దాదాపు 4.95 మిలియన్ల మంది అంధులు, 7కోట్లకుపైగా దృష్టి లోపంతో బాధపడుతున్న వారున్నారు. వీరిలో 0.24 మిలియన్ల అంధ మంది పిల్లలు ఉన్నారు. చాలామంది పుట్టుకతో వచ్చే అంధత్వానికి గురవుతున్నప్పటికీ.. చాలామంది తమ ఆరోగ్య సమస్యలను పట్టించుకోకపోవడంతో సమస్యల గురించి దృష్టి సారించక సమస్యల బారినపడుతున్నారు. ఇందులో ఐదు కంటి సమస్యల గురించి తెలుసుకుందాం రండి..!

**చూపు మందగించడం..**

60 సంవత్సరాలు పైబడిన వారిలో వయసు సంబంధిత సమస్యల బారినపడుతుంటారు. పెరుగుతున్న వయసుతో రెటీనా దెబ్బతినడం ప్రారంభమవుతుంది. దాంతో నొప్పి ఏం లేనప్పటికీ.. కొంతకాలం తర్వాత క్రమేనా కంటి చూపును కోల్పోతారు.

**గ్లాకోమా..**

గ్లాకోమా అనేది మీ కంటి వెనుక భాగంలో ఉన్న ఆప్టిక్ నాడిని దెబ్బతీసే వ్యాధుల సమూహం. గ్లాకోమా రోగుల్లో సగానికిపైగా వ్యాధి గురించి తెలియదు. ఎందుకంటే ఇది చాలా నెమ్మదిగా అభివృద్ధి చెందుతుంది. మొదట సైడ్ విజన్ తగ్గుతుంది. ఆ తర్వాత పూర్తిగా చూపును కోల్పోతారు.

**కంటి శుక్లాలు ..**

వృద్ధాప్యంలో కంటిశుక్లం అత్యంత సాధారణ కనిపించే కంటి సమస్య. ఇందులో ఒకటి, రెండు కళ్ళలోని లెన్స్ ప్రొటీన్ల కారణంగా మబ్బుగా కనిపిస్తాయి. ఈ ప్రొటీన్లు దట్టంగా ఏర్పడడం వల్ల.. మీ కళ్ళలోని లెన్స్ కంటిలోని ఇతర భాగాలకు స్పష్టమైన చిత్రాలను పంపకడం కష్టతరం చేస్తుంది. ఫలితంగా దృష్టిని దెబ్బతీస్తుంది.

**డయాబెటిక్ రెటినోపతి..**

మధుమేహం ఉన్న రోగులకు రెటినోపతి ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అధిక రక్తంలో చక్కెర కారణంగా.. రెటీనాలోని చిన్న రక్త నాళాలు దెబ్బతినడం ప్రారంభమవుతుంది. ఈ పరిస్థితిలో లీకేజ్.. అసాధారణంగా పెరిగే ప్రమాదం ఉంటుంది. దాంతో ఇది అంధత్వానికి దారితీస్తుంది.

**రెటినిటిస్ పిగ్మెంటోసా ..**

రెటినిటిస్ పిగ్మెంటోసా అనేది కాలక్రమేణా కంటికి హాని కలిగించే వ్యాధి. ఈ అరుదైన వ్యాధి ఒక తరం నుంచి మరొక తరానికి వ్యాపిస్తుంది. లక్షణాలు తరచుగా బాల్యంలోనే కనిపిస్తాయి. రాత్రిళ్లు, తక్కువ కాంతిలో దూరదృష్టి లోపంతో ప్రారంభమవుతాయి. ఈ సమస్యలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించి.. అవసరమైన మేరకు చికిత్స తీసుకోవాలి. అప్పుడే కంటి చూపును కాపాడుకోగలుగుతారు.

# ఇంట్లోనే ఈ 3 పదార్థాలతో ORS తయారు చేసేయండి..!



శరీరం ద్రవాలు, ముఖ్యమైన లవణాలు రెండింటినీ కోల్పోయినప్పుడు డీహైడ్రేషన్ అనే సమస్య వస్తుంది. సీజన్లతో సంబంధం లేకుండా డీహైడ్రేషన్ ఎవరికైనా, ఏ సమయంలోనైనా రావచ్చు. ఇలాంటి పరిస్థితి వస్తే తక్షణమే ORS ద్రావణం తీసుకోవాలి. ఎందుకంటే ఈ సమస్య వచ్చినవారు చాలా బలహీనంగా ఉంటారు. తలతిరుగుడు ఉంటుంది. కొన్ని సందర్భాల్లో ప్రాణాంతకం కావచ్చు. అందువల్ల, పిల్లలు, పెద్దలు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ (ORS) దీనిని పునరుద్ధరించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఇంట్లోనే దీన్నెలా ప్రిపేర్ చేసుకోవాలో తెలుసుకుందాం.

**ఇంట్లో ORS తయారీకి అవసరమైన పదార్థాలు**

1 లీటరు ఫిల్టర్ చేసిన లేదా మరిగించి చల్లార్చిన శుభ్రమైన తాగునీరు, 6 టీస్పూన్ల చక్కెర, ½ లెవెల్ టీస్పూన్ ఉప్పు

ద్రావణాన్ని కలపడానికి శుభ్రమైన పాత్ర

**ORS ద్రావణాన్ని ఎలా తయారు చేయాలి**

శుభ్రమైన పాత్రలో చక్కెర, ఉప్పును నీటిలో కలపండి. అది పూర్తిగా కరిగిపోయే వరకు బాగా కలపండి. ద్రావణం కొంచెం తీపిగా ఉండాలి. ఎక్కువ చక్కెర లేదా ఉప్పగా ఉండకూడదు. నిష్పత్తులను సరిగ్గా తీసుకోవడం ముఖ్యం. ఎందుకంటే ఎక్కువ చక్కెర లేదా ఉప్పు ప్రమాదకరం.

**ORS ఇచ్చేటప్పుడు చేయవలసినవి, చేయకూడనివి**

మిశ్రమాన్ని తయారు చేయడానికి శుభ్రమైన నీరు, పాత్రలను ఉపయోగించండి.

నిమ్మకాయ, సోడా లేదా ఇతర పదార్థాలను జోడించవద్దు. కేవలం చక్కెర, ఉప్పు, నీరు మాత్రమే వాడాలి.

24 గంటలు దాటిన ORS ద్రావణాన్ని పారవేయండి.

వాంతి లేదా కడుపులో ఇబ్బంది ఉన్నప్పుడు కొద్ది కొద్దిగా ఈ ద్రావణాన్ని తీసుకోవాలి.

ORS ఇచ్చిన తర్వాత కూడా వ్యక్తి ఆరోగ్యం ఇంకా దిగజారుతున్నట్లు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించండి.

# చేనేతకు చేయూత



**చేనేత వస్త్రాలపై జీఎస్టీని భరించాలని నిర్ణయం**
**మగ్గాలకు 200, మర మగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్**
**రూ. 5 కోట్లతో నేతన్నలకు త్రిఫ్ట్ ఫండ్**
**చేనేత శాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు**
**జాతీయ చేనేత దినోత్సవం నుంచి నిర్ణయాల అమలు**

**అమరావతి:** చేనేత రంగానికి ఊతమిచ్చేలా... నేతన్నలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది. మంగళవారం చేనేత శాఖపై రాష్ట్ర సచివాలయంలో సీఎం సమీక్షించారు. చేనేత కార్మికులను ఏ విధంగా ఆదుకోవాలనే అంశంపై చేనేత జౌళి శాఖ ప్రత్యేక కార్యదర్శి ఆర్ పి సిసోడియా, కమీషనర్ రేఖా రాణి తదితరులతో చర్చించారు. వ్యవసాయం తర్వాత చేనేతే అత్యంత కీలకమైన రంగంగా ఉందని, దీని మీద ఆధారపడిన వారికి అండగా నిలవాల్సిన అవసరం ఉందని సీఎం అన్నారు. ఇటీవల జమ్మలమడుగు పర్యటనలో ఓ చేనేత కుటుంబ సభ్యులతో మాట్లాడిన సమయంలో తన దృష్టికి వచ్చిన అంశాలను సమీక్షలో చంద్రబాబు ప్రస్తావించారు. మగ్గాలకు 200 యూనిట్లు, పవర్ లూమ్స్ కు 500 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందివ్వాలని నిర్ణయించారు. ఈ మేరకు చేపట్టాల్సిన ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని సీఎం అధికారులను ఆదేశించారు. చేనేత వస్త్రాలపై జీఎస్టీ విషయంలో ఈ సమీక్షలో మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. హ్యాండ్లూమ్ వస్త్రాలపై జీఎస్టీని రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా భరించేందుకు సిద్ధమైంది. చేనేత వస్త్రాలపై విధిస్తున్న జీఎస్టీని రాష్ట్ర ప్రభుత్వమే కేంద్రానికి చెల్లించనుంది. చేనేత వస్త్రాలపై జీఎస్టీ విషయంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చేలా ఈ సమీక్షలో సీఎం నిర్ణయం తీసుకున్నారు. దీని వల్ల చేనేత రంగం పుంజుకుంటుందని, తక్కువ ధరల్లో చేనేత వస్త్రాలు అందుబాటులోకి వస్తాయని చేనేత జౌళి శాఖ ప్రత్యేక కార్యదర్శి ఆర్ పి సిసోడియా వివరించారు. దీని వల్ల చేనేత వస్త్రాలకు విక్రయాలు పెరిగి నేతన్నలకు లబ్ది చేకూరుతుందని చెప్పారు. చేనేత కార్మికుల కోసం రూ. 5 కోట్లతో త్రిఫ్ట్ ఫండ్ ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ఈ నెల ఏడో తేదీన జాతీయ చేనేత దినోత్సవం నుంచి ఈ నిర్ణయాలను అమలు చేయాలని సీఎం ఆదేశించారు. ఏపీకి చెందిన చేనేత ఉత్పత్తులకు ఇటీవల జాతీయ స్థాయిలో అవార్డులు వచ్చాయి. ఒక జిల్లా ఒక ఉత్పత్తి కార్యక్రమంలో ఈ అవార్డులు దక్కించుకోగా, సమీక్షకు ముందు ఈ అవార్డులను సిసోడియా, రేఖారాణి సీఎం చంద్రబాబుకు ప్రదర్శింపచేసి అభినందనలు అందుకున్నారు.



## మహమ్మద్ అబ్దుల్ షరీఫ్ కు సత్కారం

**విజయవాడ:** శాసనమండలి మాజీ చైర్మన్, ఏపీ మైనార్టీ అఫైర్స్ అడ్వైజర్ మహమ్మద్ అబ్దుల్ షరీఫ్ ను పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ శాలువాతో సత్కరించారు. పశ్చిమ నియోజకవర్గంలోని ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల, ఐరన్ యార్డు ప్రాంతంలోని గురుకుల పాఠశాలలను అబ్దుల్ షరీఫ్ మంగళవారం పరిశీలించారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యాభివృద్ధికై, కళాశాల అభివృద్ధికి తీసుకోవాల్సిన నిర్ణయాలను ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ హాఫీజ్ షేక్ అహ్మద్ ను అడిగి తెలుసుకున్నారు. పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ఆహ్వానం మేరకు భవానిపురం లోని ఎన్డీఏ కార్యాలయానికి షరీఫ్ విచ్చేశారు. ప్రత్తిపాటి శ్రీధర్ ఆయనను శాలువాతో సత్కరించారు. పశ్చిమలో ఏడాది కాలంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి అందిస్తున్న సేవలను ఆయన కొనియాడారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అబ్దుల్ షరీఫ్ అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఫిరోజ్, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎస్ఎం ఫైజాన్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మీర్జా ముజఫర్ బేగ్, కూటమి నేతలు మంగళపురి మహేష్, గడ్డిపాటి కిరణ్ దొడ్ల రాజా తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీలు తగ్గించాలి.. స్మార్ట్ మీటర్స్ తొలగించాలి

**సీపీఎం ఆధ్వర్యంలో నిరసన**



**ఆగిరిపల్లి:** విద్యుత్తు చార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్స్ తొలగించాలని కోరుతూ సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు స్మార్ట్ మీటర్లను పగలగొట్టండి.. మేం అధికారంలోకి వస్తే కరెంట్ చార్జీలు పెంచమని ప్రజల్ని నమ్మించి మోసం చేశారని సిపిఎం మండల కార్యదర్శి సీహెచ్ శివ నాగరాజు అన్నారు. అధికారం రావడం కోసం అబద్దాలు చెప్పి సూపర్ సిక్స్ సంపద సృష్టి అన్నారు. అది కేవలం పేద ప్రజలపై భారాలు మోపి సంపద సృష్టించడమా అని ఆయన మండిపడ్డారు. అనంతరం మాట్లాడుతూ అధికారంలోకి వచ్చాక కార్పొరేటర్ మోజులో కమిషన్ల కోసం ప్రజలను చేస్తున్నారని మండిపడ్డారు. వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ చార్జీలపై ఆలోచన చేసి చర్యలు తీసుకోకపోతే ఆందోళన తీవ్రస్థాయిలో ఉద్యమం చేస్తామని తెలియజేశారు. పెరిగిన విద్యుత్ చార్జీలు, పెంచిన ట్రూఅప్ చార్జిలు తగ్గించాలని, విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించరాదని, బిగించిన స్మార్టు మీటర్లలను తీసివేయాలని కోరుతూ ప్రధాన సెంటర్లో కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం పెద్ద కోథాయ్ సెంటరులో ధర్నా నిర్వహించి అనంతరం సబ్ స్టేషన్ ఇన్చార్జికి వినతిపత్రం అందచేజేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సీహెచ్ శివనాగరాజు పాల్గొని ప్రసంగించారు.?అగిరిపల్లి కార్యదర్శి బాషా, మండల కమిటీ సభ్యులు ముత్యాల నరేశ్, ఎన్. నవీన్, కిరణ్ కుమార్, సుబ్బరావు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థికి రావెళ్ల ఫౌండేషన్ సహాయం



**చల్లపల్లి:** పేద విద్యార్థులకు రావెళ్ల ఫౌండేషన్ అండగా నిలుస్తున్నట్లు చల్లపల్లి డీసీ చైర్మన్ నిడమానూరి దిలీప్ కుమార్ తెలిపారు. మంగళవారం చల్లపల్లిలో ఆముదార్లంక గ్రామానికి చెందిన పేద విద్యార్థి వేములపల్లి వంశీ విద్యాభ్యాసం కోసం రావెళ్ళ ఫౌండేషన్ చైర్మన్ రావెళ్ల ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అతని తల్లి నాగమల్లేశ్వరికి దిలీప్ కుమార్ చేతులమీదుగా అందించారు. కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు మోర్ల శివ, మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు షేక్ నబీఘోరీ, బీసీ నాయకులు జన్ను నాంచారయ్య, బోలెం సాయిబాబు, పఠాన్ జిలాని పాల్గొన్నారు.

# అన్నదాతల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యం

**పంట సాగుకు అవసరమైన ఎరువులను సిద్ధంగా ఉంచాం**
**విచ్చలవిడి ఎరువులు వాడి నేలను నిస్సారం చేసుకోవద్దు**
**ఉద్యాన పంటలతో రైతు ఇంట సిరుల పంట**
**అగ్రీ టెక్ ను సద్వినియోగం చేసుకోవాలి**
**స్వయంగా వరి నాట్లు వేసిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**
**రైతన్న వెంట మేమంతా ఉన్నామనే భరోసా కల్పించిన కలెక్టర్**



**ఇబ్రహీంపట్నం:** అన్నదాతల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని.. రైతుల క్షేమం, సంక్షేమంతోనే వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాకారమవుతుందని, ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక సాధికారత సాధించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లిలో జరిగింది. కార్యక్రమం సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ.. రైతు జి.రవీంద్రనాథ్ ఠాగూర్ పొలంలో వరి నాట్లు వేసి.. రైతులు అన్నివిధాలా ఎదిగేందుకు మేమంతా వారి వెనుక ఉన్నామనే భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రతి గ్రామానికీ ప్రత్యేక సమస్యలు ఉంటాయని.. ఈ నేపథ్యంలో రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించే లక్ష్యంతో ప్రతి మంగళ, బుధవారాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాగునీరు, విత్తనాలు, ఎరువులు, సీసీఆర్సీ కార్డులు, పంట రుణాలు.. ఇలా ప్రతి అంశానికి సంబంధించి రైతుకు వెన్నుదన్నుగా నిలిచేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఎక్కడా ఎరువుల కొరత లేదని.. బయోమెట్రిక్ ఆధారిత ఆన్లైన్ విధానం ద్వారా ఎరువుల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అయితే విచ్చలవిడిగా ఎరువులు వినియోగించవద్దని, తెలిసో తెలియకో అలా వినియోగిస్తే నేల నిస్సారమై, సాగుకు పనికిరాకుండా పోతుందన్నారు. వ్యవసాయ అధికారులు, సిబ్బంది, శాస్త్రవేత్తల సూచనల మేరకు మాత్రమే ఎరువులు, పురుగుమందులు వినియోగించాలని సూచించారు. పచ్చిరొట్టతో భూసారం పెరుగుతుందని..అదేవిధంగా ప్రకృతి సేద్య విధానాలను కూడా అనుసరించాలని సూచించారు. గుంటుపల్లిలో ప్రధానంగా బీపీటీ 5204, ఎంటీయూ 1318, ఎంటీయూ 1262, పీఎల్ 1100 రకాలు పండిస్తున్నారని.. వరికి సంబంధించి మొదటి దఫా యూరియా గుళికలు వేసి తర్వాత రెండు, మూడు విడతల్లో నానో యూరియాకు ప్రాధాన్యమివ్వాలని.. దీనివల్ల దాదాపు 50 శాతం ఎరువు ఆదా అవడమే కాకుండా సామర్థ్యమూ పెరుగుతోందన్నారు. జిల్లాలో ఇప్పటికే 39 వ్యవసాయ డ్రోన్లు అందించామని, ఇక్కడ కూడా అవసరం మేరకు డ్రోన్లను అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. రైతు సంక్షేమం లక్ష్యంగా హైటెక్ అగ్రికల్చర్, ప్రెసిషన్ అగ్రికల్చర్, మార్కెట్ లింక్డ్ అగ్రికల్చర్కు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందన్నారు. సాగు పరంగా ఎలాంటి ఇబ్బంది ఉన్నా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ (91549 70454) అందుబాటులో ఉందని.. కాల్ చేసి సమాచారమిస్తే వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎలాంటి వదంతులు నమ్మొద్దన్నారు. ఎరువులను అధిక ధరలకు అమ్మినా, కృత్రిమ కొరత సృష్టించినా సంబంధీకులపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ లక్ష్మీశ హెచ్చరించారు. కేవలం వరికి మాత్రమే పరిమితం కాకుండా ఉద్యాన పంటల సాగు దిశగా కూడా ముందుకు సాగాలని.. ఉపాధి హామీ పథకం ద్వారా ఉచితంగా పండ్ల, పూల తోటల సాగు చేపట్టి రెండు నుంచి మూడు రెట్ల అధికా ఆదాయం పొందొచ్చని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. ఈ ఏడాది జిల్లాలో 4 వేల ఎకరాల ఉద్యాన పంటల సాగును లక్ష్యంగా నిర్దేశించుకోగా ఇప్పటికే 3,800 ఎకరాల్లో చేపట్టడం జరిగిందన్నారు. పొలం గట్లపైనా మునగ వంటి పంటలు పండించవచ్చన్నారు. తాజా సమావేశంలో రైతులు తమ దృష్టికి తెచ్చిన వీటీపీఎస్ కాలుష్యం, గ్రీన్ బెల్ట్ వంటి వాటిపై ప్రత్యేకంగా దృష్టిసారించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో గుంటుపల్లి సర్పంచ్ భూక్యా కవిత, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, ఏడీ శ్రీనివాసరావు, టెక్ ఏవో వాసుదేవ్ నాయక్, మండల వ్యవసాయ అధికారి యడవల్లి రజని, పీఏసీఎస్ ప్రెసిడెంట్ రామకృష్ణ, స్థానిక ప్రగతిశీల రైతులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం వాట్సాప్ ద్వారా విస్తృత సేవలు అందిస్తోంది

**చల్లపల్లి:** రాష్ట్ర ప్రభుత్వం వాట్సాప్ ద్వారా విస్తృత సేవలు అందిస్తోందని సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి అన్నారు. మంగళవారం చల్లపల్లిలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం 95523 00009 వాట్సాప్ నెంబర్ ద్వారా ప్రభుత్వ సేవలు సులభతరం చేసినట్లు తెలిపారు. ఈ వాట్సాప్ నెంబర్ ద్వారా రెవిన్యూ, టీటీడీ, ఆర్టీసీ, రైల్వే, విద్యుత్ శాఖలతో పాటు గ్రామ సచివాలయ సేవలు, సంక్షేమ పథకాల సమాచారం పొందాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, పంచాయతీ సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **మంగళాపురం:** ప్రభుత్వ సేవలన్ని వాట్సాప్ ద్వారా వినియోగించుకోవచ్చు అని సర్పంచ్ డొక్కు నాగేశ్వరరావు అన్నారు. మంగళవా రం మండల పరిధిలోని మంగళాపురంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ వాట్సాప్ సేవలపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన వాట్సాప్ నెంబర్ ద్వారా అన్ని సేవలు, సమాచారం వాట్సాప్ ద్వారా సులభంగా పొందవచ్చని తెలిపారు. పంచాయతీ సిబ్బంది, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజా నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..
బుధవారం 6 ఆగస్టు 2025 హైదరాబాద్


# భారత్, ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లో పలు రికార్డులు నమోదు




## అక్షర్ పటేల్ రీఎంట్రీ.. కరుణ్ నాయర్‌పై వేటు!!

**వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్ లో పలువురికి ఉద్వాసన పలికే చాన్స్**

ఇంగ్లండ్ పర్యటనను విజయంతో ముగించిన టీమిండియా ఐదు టెస్ట్‌ల సిరీస్‌ను 2-2తో సమం చేసుకుంది. ఓవల్ వేదికగా ఐదు రోజుల పాటు ఉత్కంఠగా సాగిన పోరులో పడిలేచిన టీమిండియా 6 పరుగుల తేడాతో గెలుపొందింది. హైదరాబాద్ పేసర్ మహమ్మద్ సిరాజ్(5/104) అద్వితీ-యమైన బౌలింగ్‌తో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. 374 పరుగుల లక్ష్యచేధనలో 339/6 ఓవర్‌నైట్ స్కోర్‌తో సోమవారం రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఇంగ్లండ్.. సిరాజ్ ధాటికి 367 పరుగులకు ఆలౌటైంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 224 పరుగులకు ఆలౌట్ కాగా.. ఇంగ్లండ్ 247 పరుగులు చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 396 పరుగులు సాధించింది. ఇంగ్లండ్ పర్యటన అనంతరం టీమిండియాకు 35 రోజుల విశ్రాంతి లభించనుంది. ఆసియా కప్ 2025 వరకు టీమిండియాకు మ్యాచ్‌లు లేవు. ఆ తర్వాత వెస్టిండీస్‌తో అక్టోబర్‌లో సొంతగడ్డపై రెండు టెస్ట్‌ల సిరీస్ జరగనుంది. ఈ సిరీస్ కోసం ఎంపికయ్యే భారత జట్టులో మార్పులు జరిగే అవకాశం ఉంది. భారత పిచ్‌లు స్పిన్‌కు అనుకూలంగా ఉండనున్న నేపథ్యంలో టీమిండియా ఎక్స్‌ట్రా స్పిన్నర్‌తో బరిలోకి దిగుతుంది. ఈ క్రమంలోనే అక్షర్ పటేల్ జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. ఇంగ్లండ్ గడ్డపై అద్భుతంగా రాణించిన రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్‌లతో పాటు కుల్దీప్ యాదవ్ జట్టులో కొనసాగనున్నారు. బంగారం లాంటి అవకాశాన్నిచేజార్చుకున్న కరుణ్ నాయర్‌పై వేటు పడనుంది. 8 ఏళ్ల తర్వాత భారత జట్టులోకి రీఎంట్రీ ఇచ్చిన కరుణ్ నాయర్ 8 ఇన్నింగ్స్‌ల్లో 25.62 సగటుతో 205 పరుగులే చేశాడు. ఇందులో ఒకే ఒక్క హాఫ్ సెంచరీ ఉంది. మరోవైపు సాయి సుదర్శనత్ అతని కంటే మెరుగైన ప్రదర్శన కనబర్చాడు. దాంతో వెస్టిండీస్‌తో సిరీస్‌కు ఎంపిక చేసే జట్టులో కరుణ్ నాయర్‌పై వేటు పడే ఛాన్స్ ఉంది. అతని స్థానంలో సర్ఫరాజ్ ఖాన్ జట్టులోకి రీఎంట్రీ ఇవ్వవచ్చు.అతనికి భారత గడ్డపై మెరుగైన రికార్డ్ ఉంది. పైగా జట్టులో చోటు కోసం అతను మరింత ఫిట్‌గా తయారయ్యాడు. ఇంగ్లండ్ గడ్డపై అవకాశం అందుకోని అభిమన్యు ఈశ్వరన్‌ను పరిగణలోకి తీసుకోవచ్చు. తీవ్రంగా గాయపడిన రిషభ్ పంత్ కూడా కోలుకొని జట్టులోకి రానున్నాడు. రిజర్వ్ వికెట్ కీపర్‌గా ధ్రువ్ జురెల్ కొనసాగనున్నాడు. జస్‌ప్రీత్ బుమ్రాకు ఈ సిరీస్‌ను విశ్రాంతి ఇవ్వవచ్చు. ఆకాష్ దీప్, అర్ష్‌దీప్ సింగ్, మహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణలు జట్టులో కొనసాగనున్నారు.

వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్ ఆడే భారత జట్టు(అంచనా)

శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, సర్ఫరాజ్ ఖాన్, రిషభ్ పంత్(కీపర్), ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, మహమ్మద్ సిరాజ్, ఆకాష్ దీప్, ప్రసిధ్ కృష్ణ

## ధనశ్రీ వర్మ ప్రశాంతంగా, ఇన్‌డైరెక్ట్‌గా రిప్లై ఇచ్చింది



టీమిండియా లెగ్ స్పిన్నర్ యుజేంద్ర చాహల్‌తో విడాకుల తరువాత కొరియోగ్రాఫర్ ధనశ్రీ వర్మ దుబాయ్‌కు మకాం మార్చేసింది. చిన్నప్పటి నుంచి ఎక్కువగా దుబాయ్‌లోనే గడిపిన ధనశ్రీ.. ఇటీవల నగరాన్ని తిరిగి సందర్శించింది. దుబాయ్‌లో విహరిస్తూ.. అక్కడ తీసుకున్న పిక్స్‌ను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఓ జీవితాంతం అనిపించిన ఆ తరువాత మళ్లీ దుబాయ్‌కి తిరిగి వచ్చాను. నేను ఇక్కడే పెరగడంతో నాకు చాలా ముఖ్యమైన జ్ఞాపకాలు ఉన్నాయి. ఈ నగరం ఎంతగా అభివృద్ధి చెందిందో చూడటం నా హృదయాన్ని కదిలించింది. ఈ అందమైన హిందూ ఆలయాన్ని సందర్శించడం సంతోషంగా ఉంది. శాంతియుతంగా, శక్తివంతంగా, సంస్కృతి, సమాజాన్ని స్వీకరించడంలో ఈ నగరం ఎంత దూరం వచ్చిందో గుర్తుచేస్తుంది. వృద్ధి, మూలాలు, పునఃసంయోగానికి కృతజ్ఞతలు.." అంటూ ఆమె రాసుకొచ్చారు. దుబాయ్ వాస్తుశిల్పపరంగానే కాకుండా.. విభిన్న సంస్కృతులు, మత సామరస్యాన్ని స్వీకరించడంలో కూడా ఎలా మారిపోయిందో ఆమె వివరించింది. యుజ్వేంద్ర చాహల్-ధనశ్రీ వర్మ డిసెంబర్ 2020లో వివాహం చేసుకున్నారు. ఏడాదిన్నరపాటు కలిసి ఉన్న ఈ జంట.. ఆ తరువాత విభేదాలు రావడంతో దూరంగా ఉన్నారు. జూన్ 2022 నుంచి ఇద్దరు విడిపోయారు. ఈ ఏడాది ఫిబ్రవరి 5న విడాకుల కోసం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బాంద్రాలోని ముంబై ఫ్యామిలీ కోర్టులో వీరికి విడాకులు మంజూరు చేసింది. ధనశ్రీ వర్మకు చాహల్ 4 కోట్ల రూపాయల కంటే ఎక్కువ భరణం ఇచ్చారని ప్రచారం జరిగింది. చివరి రోజు విడాకుల విచారణ సందర్భంగా చాహల్ "బి యువర్ ఓన్ షుగర్ డాడీ" అని రాసి ఉన్న టీషర్ట్ ధరించి రావడం చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. దీంతో అప్పటి నుంచి ధనశ్రీ వర్మను సోషల్ మీడియాలో 'షుగర్ డాడీ' అంటూ నెటిజన్లు, చాహల్ అభిమానులు విమర్శిస్తున్నారు. తాజాగా రాజ్ షమానీ పాడ్‌కాస్ట్‌లో చాహల్ కామెంట్స్ చేసిన కాసేపటికే.. ధనశ్రీ ఇన్‌స్టాగ్రామ్‌లో పిక్స్‌ను షేర్ చేసింది. వివాదం సృష్టించే ఉద్దేశం తనకు లేదని చెప్పిన చాహల్.. ఇన్‌డైరెక్ట్‌గా ధనశ్రీ వైపు జరిగిన తప్పు కారణంగానే విడాకులు తీసుకున్నట్లు చెప్పాడు. మొదట్లో తాను స్పందించకూడదని అని అనుకున్నానని.. ఇప్పుడు ఇతరుల అభిప్రాయాలను పట్టించుకోకుండా వదిలేయాలని నిర్ణయించుకున్నానని చెప్పాడు. తాను ఎవరినీ అవమానించలేదని.. సందేశాన్ని మాత్రమే తెలియజేయాలని అనుకున్నానని చెప్పుకొచ్చాడు. చాహల్ ఈ కామెంట్స్ చేసిన తరువాత ధనశ్రీ ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రశాంతమైన, ఆధ్యాత్మిక పోస్ట్‌ను షేర్ చేసింది. చాహల్ ఎలాంటి కామెంట్స్ చేసినా.. తాను ప్రశాంతంగా ఉంటానని ఆమె ఇన్‌డైరెక్ట్‌గా రిప్లై ఇచ్చిందంటూ నెటిజన్లు అంటున్నారు.



ఇది సాధారణ టెస్టు సిరీస్ కాదు. ఇటీవల కాలంలో జరిగిన ఆల్ టైమ్ బెస్ట్ సిరీస్?లలో అండర్సన్- తెండుల్కర్ ట్రోఫీ టాప్ లిస్టులో ఉంటుందని చెప్పవచ్చు. టెస్టు క్రికెట్ చరిత్రలో ఇప్పటివరకు జరిగిన 854 టెస్టు ద్వైపాక్షిక సిరీస్‌లు జరిగాయి. అందులో కేవలం రెండు సందర్భాల్లోనే 7,000ం పరుగులు నమోదయ్యాయి. ఈ రెండింటిలో తాజా అండర్సన్-తెండుల్కర్ ట్రోఫీ ఒకటి. 1993లో జరిగిన యాషెస్ సిరీస్ (6 మ్యాచ్‌లు, 7,221 పరుగులు) తర్వాత, ఇప్పుడు ఇంగ్లాండ్-భారత్ 2025 (5 టెస్టులు, 7,187 పరుగులు) సిరీస్ ఈ ఘనతను సాధించింది.సిరీస్‌లో మొత్తం 7,187 పరుగులు నమోదు కావడం చరిత్రలోనే రెండోసారి. ఓ వైపు ఇంగ్లాండ్ బ్యాటర్లు, మరోవైపు భారత యువ బ్యాటర్ల అద్భుత ప్రదర్శనతో అభిమానులకు ఎన్నో ఆహ్లాదకరమైన క్షణాలు దక్కాయి. మొత్తం 19 సెంచరీలు, 470 బౌండరీలు కేవలం ఇండియా ఆటగాళ్లవే కావడం, రెండు దేశాల కలిపి పరుగుల వరదలో కొత్త అధ్యాయం మొదలైంది. ఈ సిరీస్‌ని టెస్ట్ క్రికెట్ అభిమానులు ఎప్పటికీ మర్చిపోలేరు.భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ సిరీస్‌లో మొత్తం 754 పరుగులు చేసి, గ్రాహమ్ గూచ్ (752 %-% 1990) రికార్డును అధిగమించాడు. ఇండియా తరఫున టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన కెప్టెన్‌గా గిల్ రికార్డును నెలకొల్పాడు. అంతే కాదు, సిరీస్‌లో నాలుగు సెంచరీలు బాదడం ద్వారా డాన్ బ్రాడ్‌మన్, కోహ్లీ, గావస్కర్ లాంటి దిగ్గజాల సరసన నిలిచాడు. ఇంగ్లాండ్ తరఫున జో రూట్ తన 13వ సెంచరీని భారత్‌పై నమోదు చేసి, ఒకే జట్టుపై అత్యధిక సెంచరీలు చేసిన ఇంగ్లాండ్ బ్యాటర్‌గా చరిత్రలో నిలిచారు. అలాగే సొంత గడ్డపై భారత్‌పై 2,000 పరుగుల మైలురాయిని దాటిన రెండో ఆటగాడిగా డాన్ బ్రాడ్‌మన్ తరువాత రూట్ నిలిచారు. మరోవైపు జడేజా ఈ సిరీస్‌లో ఆరు హాఫ్ సెంచరీలు బాది కొత్త రికార్డు నెలకొల్పారు.తాజాగా ముగిసిన ఐదో టెస్టులో ఇండియా 6 పరుగుల స్వల్ప తేడాతో విజయం సాధించింది. ఇది భారత టెస్టు చరిత్రలో అత్యంత తక్కువ మార్జిన్ విజయం. చివరి రోజు మ్యాచ్ ఉత్కంఠ కొనసాగింది. 339-6తో బ్యాటింగ్ కొనసాగించిన ఇంగ్లాండ్?ను టీమ్ఇండియా 28 పరుగులిచ్చి చివరి నాలుగు వికెట్లు పడగొట్టి చిరస్మరణీయ విజయం అందుకుంది. 1993లో జరిగిన యాషెస్ సిరీస్‌లో మొత్తం 6 మ్యాచ్‌లలో 7,221 పరుగులు నమోదయ్యాయి. అయితే అది ఆరు టెస్టు మ్యాచ్?ల సిరీస్. కానీ, ఐదు టెస్టుల సిరీస్ తీసుకున్నట్లైతే మాత్రం ఆ రికార్డ్ బ్రేక్ అయినట్లే. ఈసారి ఇంగ్లాండ్ ఇండియా సిరీస్‌లో 7,187 పరుగులు నమోదు కావడంతో 30 ఏళ్ల రికార్డు పక్కనపడింది.

## మళ్లీ బ్యాట్ పట్టిన సూర్యకుమార్



భారత T20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కొన్ని రోజుల కిందట స్పోర్ట్స్ హెర్నియా సర్జరీ చేయించుకున్నాడు. త్వరలోనే ఆసియా కప్ 2025 జరగనున్న తరుణంలో టీమిండియా అభిమానులకు గుడ్ న్యూస్ వచ్చింది. సర్జరీ తర్వాత భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మొదటిసారి ప్రాక్టీస్ కోసం వచ్చాడు. గత వారం సూర్యకుమార్ యాదవ్ బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ప్రాక్టీస్ చేస్తూ కనిపించాడని తెలిసింది. దాంతో ఆసియా కప్ టోర్నీకి సూర్య అందుబాటులో ఉంటాడని తేలడంతో అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జూలై నెలలో జర్మనీలో ఈ సూర్యకుమార్‌కు స్పోర్ట్స్ హెర్నియా సర్జరీ జరిగిందని తెలిసిందే.సూర్యకుమార్ యాదవ్ కడుపు దిగువ కుడి భాగంలో స్పోర్ట్స్ హెర్నియా సర్జరీ నుంచి కోలుకుంటున్నాడు. సర్జరీ తరువాత కొన్ని రోజుల నుంచి భారత క్రికెట్ కంట్రోల్ బోర్డ్ వైద్య సిబ్బంది పర్యవేక్షణలో సూర్య ఉన్నాడు. సెప్టెంబర్ 9 నుండి ప్రారంభమయ్యే ఆసియా కప్ కి ముందు అతను జట్టుతో చేరనున్నాడని కన్ఫామ్ అయింది. ఈసారి ఆసియా కప్ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లో నిర్వహించాలని ఏసీసీ ఇటీవల ప్రకటించింది. మొదట ఆగస్టులో బంగ్లాదేశ్‌తో జరిగే టీ20 సిరీస్‌తో సూర్యకుమార్ యాదవ్ కమ్ బ్యాక్ చేయాల్సి ఉంది. అయితే ఈ సిరీస్ వచ్చే ఏడాది వరకు వాయిదా పడింది. దాంతో టీ20 కెప్టెన్ సూర్య నేరుగా ఆసియా కప్‌లో ఆడనున్నాడు. సూర్యను దిలీప్ ట్రోఫీలో వెస్ట్ జోన్ జట్టులో కూడా చేర్చారు. కానీ స్పోర్ట్స్ హెర్నియా సర్జరీ కారణంగా సూర్యకుమార్ యాదవ్ ఈ టోర్నమెంట్‌ను వదులుకోవలసి వచ్చింది. ఆసియా కప్‌లో పాకిస్తాన్ తో ఆడవద్దని టీమిండియాపై ఒత్తిడి పెరుగుతోంది. దీనికి తోడు ఇటీవల జరిగిన రిటైర్డ్ క్రికెటర్ల లెజెండ్స్ టోర్నీలో సెమీఫైనల్లో పాకిస్తాన్ తో తాము ఆడే ప్రసక్తి లేదని భారత ఆటగాళ్లు స్పష్టం చేశారు. వారి నిర్ణయాన్ని స్పాన్సర్లు సైతం స్వాగతించారు. దాని ఫలితంగా పాకిస్తాన్ జట్టు నేరుగా ఫైనల్ చేరింది. అదే సమయంలో ఆసియా కప్ షెడ్యూల్ ప్రకటన రావడంతో పాకిస్తాన్ తో మ్యాచులు ఆడటం అవసరమా.. ఆ దేశాన్ని మరింత దెబ్బకొట్టాలన్న డిమాండ్ వచ్చింది. భారత ప్రజల ప్రాణాలు తీసిన నేరస్తులు పాకిస్తాన్ ఉగ్రవాదులు అని, అలాంటి దేశంతో మ్యాచులు ఆడటం వృథా అని కొందరు.. జాతీయ భద్రతకే ముప్పు కలిగించిన దేశంతో ఏ టోర్నీల్లోనూ పాల్గొనవద్దన్న డిమాండ్స్ పెరుగుతున్నాయి.భారత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ ఆసియా కప్ ద్వారా జట్టులోకి తిరిగి రానున్నాడు. ఇదే ఆసియా కప్‌లో పాకిస్తాన్‌తో జరిగే మ్యాచ్‌పై వివాదం చెలరేగింది. కొంతమంది ఈ మ్యాచ్‌ను వ్యతిరేకిస్తున్నారు. పాకిస్తాన్‌తో ఆడి వారిని వీలుచిక్కినప్పుడల్లా చిత్తుగా ఓడించాలని మరికొందరు కోరుకుంటున్నారు. భారత్, పాకిస్తాన్‌తో ఆడకపోతే, ఒలింపిక్స్‌కు అర్హత సాధించడంలో టీమిండియాకు నష్టం వాటిల్లే అవకాశం ఉందన్న వాదనలు వినిపిస్తున్నాయి.

## సిరాజ్ టీమిండియా మెక్‌గ్రాత్

**వెంకటపతి రాజు ప్రశంసల జల్లు**




టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ సిరాజ్‌పై మాజీ క్రికెటర్, తెలుగు తేజం వెంకటపతి రాజు ప్రశంసల జల్లు కురిపించారు. ఇంగ్లండ్ గడ్డపై సిరాజ్ అద్భుత ప్రదర్శన కనబర్చాడని కొనియాడారు. సిరాజ్‌ను మెక్‌గ్రాత్‌తో పోలుస్తూ సునీల్ గవాస్కర్ ప్రశంసించాడని గుర్తు చేశారు. ఓవల్ వేదికగా ఐదు రోజుల పాటు ఉత్కంఠగా సాగిన పోరులో పడిలేచిన టీమిండియా 6 పరుగుల తేడాతో గెలుపొందింది. హైదరాబాద్ పేసర్ మహమ్మద్ సిరాజ్(5/104) అద్వితీ-యమైన బౌలింగ్‌తో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. 374 పరుగుల లక్ష్యచేధనలో 339/6 ఓవర్‌నైట్ స్కోర్‌తో సోమవారం రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఇంగ్లండ్.. సిరాజ్ ధాటికి 367 పరుగులకు ఆలౌటైంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 224 పరుగులకు ఆలౌట్ కాగా.. ఇంగ్లండ్ 247 పరుగులు చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 396 పరుగులు సాధించింది. ఈ విజయంపై మైఖేల్‌తో ప్రత్యేకంగా మాట్లాడిన వెంకటపతి రాజు.. సిరాజ్‌పై ప్రశంసల జల్లు కురిపించాడు. 'మహ్మద్ సిరాజ్ అద్భుతంగా ఆడాడు. ఈ సిరీస్‌లో ఐదు టెస్ట్ మ్యాచ్‌లూ ఆడిన ఏకైక పేసర్ అతనే. ఇది చాలా గొప్ప విషయం. సునీల్ గవాస్కర్ కూడా అతన్ని కొనియాడారు. సిరాజ్‌ను గ్లెన్ మెక్‌గ్రాత్‌తో పోల్చారు. ఇది సిరాజ్ సామర్థ్యాన్ని తెలియజేస్తోంది. కీలక సమయాల్లో అతను పట్టుదలతో బౌలింగ్ చేశాడు. ఇది అంత సులువు కాదు. ఎంత పెద్ద సవాల్ ఎదురైతే.. సిరాజ్ అంత బాగా రాణిస్తాడు.హ్యారీ బ్రూక్ క్యాచ్ చేజార్చిన తర్వాత.. సిరాజ్ పుంజుకున్న తీరు అద్భుతం. అతను చేసిన పోరాటం ప్రశంసనీయం. నిలకడగా బౌలింగ్ చేయడం అంత సులువు కాదు. మిగతా బౌలర్లంతా మధ్య మధ్యలో బౌలింగ్ చేశారు, కానీ సిరాజ్ ఆఖరి వరకు నిలకడగా బౌలింగ్ చేశాడు. ఇంగ్లండ్ కండిషన్స్‌లో ఆడటం బిగ్ ఛాలెంజ్. భారత్ ఇంత బాగా ఆడుతుందని ఎవరూ ఊహించలేదు. కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్, రవీంద్ర జడేజా బ్యాటింగ్ చేసిన తీరు అద్భుతం.యశస్వి జైస్వాల్ కూడా బాగా ఆడాడు. కానీ ఇంకా కొంచెం పరిణితి చెందాలి. భవిష్యత్తులో అతను చాలా పరుగులు చేస్తాడని భావిస్తున్నా. ఈ సిరీస్‌లో వెనుకంజలో నిలిచినా.. టీమిండియా అద్భుతంగా పుంజుకుంది. ఈ గెలుపుతో టీమిండియాపై అంచనాలు పెరిగాయి.'అని వెంకటపతి రాజు చెప్పుకొచ్చారు.

## మెస్సీ భారత్ పర్యటనకు షెడ్యూల్ ఫిక్స్



ఫుట్‌బాల్ ప్లేయర్ లియోనెల్ మెస్సీ డిసెంబర్ 12న భారతదేశానికి రానున్నాడు. కోల్‌కతా, అహ్మదాబాద్, ముంబై, న్యూఢిల్లీలలో మెస్సీ సందర్శన జరగనుంది. 2011లో కోల్‌కతాలోని సాల్ట్‌లేక్ స్టేడియంలో వెనిజులాతో ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడిన మెస్సీకి.. 14 ఏళ్ల తర్వాత ఇది రెండోసారి భారత్ లో పర్యటించడం. ప్రస్తుతం 38 ఏళ్ల మెస్సీ అమెరికాలోని మేజర్ లీగ్ సాకర్‌లో ఇంటర్ మయామీ జట్టు తరపున ఆడుతున్నాడు. కోల్‌కతాలో రెండు రోజులు ఉండనున్న మెస్సీ.. అక్కడ డిసెంబర్ 13న VIP రోడ్డులో 70 అడుగుల ఎత్తైన తన విగ్రహాన్ని ఆవిష్కరిస్తాడు. అయితే.. ఇది ప్రపంచంలోనే మెస్సీ యొక్క అతి పెద్ద విగ్రహంగా నిలుస్తుందని నిర్వాహకులు చెబుతున్నారు. ఆ తర్వాత ఈడెన్ గార్డెన్స్‌లో GOAT కన్సర్ట్‌తో పాటు సౌరవ్ గంగూలీ, జాన్ అబ్రహం, లియాండర్ పేస్, బైచుంగ్ భూటియా వంటి ప్రముఖులతో కలిసి.. ఏడు మంది ఆటగాళ్లతో కూడిన సాఫ్ట్‌బాల్ మ్యాచ్‌లో మెస్సీ పాల్గొననున్నాడు. ఇక ఆ తర్వాత అర్జెంటీనా ఆటగాళ్లతో ఒక మాస్టర్ క్లాస్ కూడా జరుగుతుంది. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఈ కన్సర్ట్ లో పాల్గొని మెస్సీని సన్మానించనున్నారు. కోల్‌కతా తర్వాత అహ్మదాబాద్‌లో అదానీ ఫౌండేషన్ కార్యక్రమంలో పాల్గొననున్న మెస్సీ.. దాని తర్వాత అక్కడి నుండి ముంబైకి వెళ్తాడు. అయితే అక్కడ మెస్సీ క్రికెట్ మ్యాచ్ ఆడడం లేదని నిర్వాహకులు స్పష్టం చేశారు. డిసెంబర్ 14న ముంబైలోని వాంఖడే స్టేడియంలో GOAT కన్సర్ట్, GOAT కప్ జరుగుతాయి. అక్కడే భారత ఫుట్‌బాల్ జట్టుతో సంభాషించి, మరో సాఫ్ట్‌బాల్ మ్యాచ్‌లో పాల్గొనే అవకాశం ఉంది. చివరగా డిసెంబర్ 15న న్యూఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమై.. ఆ తర్వాత అరుణ్ జైట్లీ స్టేడియంలో GOAT కన్సర్ట్ లో పాల్గొంటాడు. ప్రతి నగరంలో మెస్సీ పిల్లలతో మాస్టర్ క్లాస్ నిర్వహిస్తాడు. యువ ఫుట్‌బాల్ ఆటగాళ్లను ప్రోత్సహించడమే ఈ పర్యటన యొక్క ముఖ్య లక్ష్యం. మెస్సీ సోషల్ మీడియాలో అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురు చూస్తున్నారు.








## విశ్వంభరలో ఆషిక రంగనాథ్

మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో తెరకెక్కుతోన్న భారీ విజువల్ ఎక్స్‌పీరియెన్స్ మూవీ 'విశ్వంభర'. యంగ్ డైరెక్టర్ వశిష్ఠ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ ఫాంటసీ డ్రామా, ఇప్పటివరకు వచ్చిన ప్రతి అప్డేట్‌తో భారీ హైప్ క్రియేట్ చేస్తోంది. ఎం.ఎం.కీరవాణి సంగీతం అందిస్తుండగా, యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఇందులో భాగంగా తాజాగా ఈ మూవీ నుంచి స్పెషల్ ట్రీట్ వచ్చింది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్న ఆషిక రంగనాథ్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఓ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు. పోస్టర్‌కి వచ్చిన స్పందన చూస్తుంటే.. ఫ్యాన్స్ ఫుల్ ఖుష్ అవుతున్నారు. పోస్టర్ అదిరిపోయింది, ఆషిక కళ్ళలో మ్యాజిక్ ఉంది, విశ్వంభరకు మరో హైలైట్ ఆమె అవుతుందని ఫిక్స్ అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఆమె అందాన్ని, క్యారెక్టర్ డెప్త్‌ను హైలైట్ చేస్తోంది. చిరు సరసన త్రిషతో పాటు-, సెకండ్ హీరోయిన్ ఈ కన్నడ బ్యూటీ ఆషిక రంగనాథ్ నటిస్తోంది. ఈ సినిమాను అత్యంత భారీ స్థాయిలో రూపొందిస్తున్న యూవీ క్రియేషన్స్, ప్రమోషనల్ స్ట్రాటజీలో కూడా కొత్తదనం చూపించబోతున్నారు. బర్త్ డే పోస్టర్‌తో మొదలైన ఈ ప్రమోషన్ రన్ ఇక నుంచి రెగ్యులర్‌గా సాగనుందని సమాచారం. భారీ సెట్‌లు, విజువల్ ఎఫెక్ట్స్, మైథలాజికల్ టచ్‌తో కూడిన ఈ సినిమాను వినాయక చవితి లేదా దసరా సీజన్లో విడుదల చేయాలని మేకర్స్ భావిస్తున్నారు. అంతే కాదు ఎం.ఎం.కీరవాణి అందిస్తున్న సంగీతం మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఇప్పటికే బాహుబలి, ఆర్ఆర్ఆర్, రీసెంట్ గా 'హరి హర వీరమల్లు' వంటి సినిమాల్లో తన వర్క్‌కి ఇంటర్నేషనల్ గుర్తింపు తెచ్చుకున్న కీరవాణి.. ఇప్పుడు 'విశ్వంభర'కి సంగీతం అందిస్తుండటంతో మ్యూజిక్‌పై అంచనాలు భారీగానే ఉన్నాయి.

## సినిమా ఫెయిల్యూర్‌కు రివ్యూలు కూడా ఓ కారణం

**హీరోయిన్ మృణాళ్ ఠాకూర్**

ఏదైనా ఒక సినిమా వచ్చిందంటే చాలు.. యూట్యూబ్ రివ్యూల, ట్విట్టర్ కామెంట్స్, ఇన్‌స్టా రీల్స్‌తో మైండ్ బ్లాక్ అంటూ ఇష్టం వచ్చిన రివ్యూ ఇస్తున్నారు. అసలు సినిమా ఎలా ఉందో తెలిసేలోపే.. 'ఫ్లాప్', 'ఓవరాక్టింగ్', 'బోర్' అంటూ ట్యాగ్‌లతో దండం పెట్టి ప్రేక్షకుల అభిప్రాయాలను దారి తప్పిస్తున్నారు ఈ ట్రెండ్‌పై ఇప్పటికే పలువురు హీరోలు, నిర్మాతలు నిప్పులు చెరిగారు. తాజాగా బాలీవుడ్ బ్యూటీ– మృణాల్ ఠాకూర్ కూడా ఇదే విషయంపై స్పందించింది. ఇటీవల బాలీవుడ్ లో మృణాల్ నటించిన 'సన్ ఆఫ్ సర్దార్ 2' విడుదలైన మిశ్రమ స్పందన అందుకుంది. ఈ క్రమంలో మృణాల్ తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఫ్యాన్స్‌తో చిట్ చాట్ నిర్వహించారు. ఇందులో ఓ అభిమాని.. నేను నెగిటివ్ రివ్యూలు చూసి 'సన్ ఆఫ్ సర్దార్ 2' సినిమా చూడలేదు అంటూ కామెంట్ చేశాడు. దీనిపై ఆమె స్పందిస్తూ.. చాలా రివ్యూలు తప్పుదారి పట్టించేవిగా ఉంటున్నాయి. అందుకే రివ్యూలను నమ్మకుండా, మీరే సినిమా చూసి ఓ అభిప్రాయం ఏర్పరచుకోవాలి. ఒక్కోసారి సినిమా ఫెయిల్యూర్‌కి రివ్యూలే కారణం అవుతాయి అంటూ కుండ బద్దలు కొట్టేసింది. ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రివ్యూలు చూసి ప్రేక్షకులు సినిమాకు



## ఉస్తాద్‌లో పవన్ షెడ్యూల్ పూర్తి

**దర్శకుడు హరీష్ శంకర్ వెల్లడి**

పవన్ కల్యాణ్ హీరోగా హరీశ్ శంకర్ దర్శకత్వంలో రానున్న చిత్రం 'ఉస్తాద్ భగత్‌సింగ్' సినిమా కోసం అభిమానులు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్నారు. తాజాగా వారికి దర్శకుడు గుడ్‌న్యూస్ చెప్పారు. ఈ సినిమాలో పవన్‌కు సంబంధించిన షెడ్యూల్ పూర్తయినట్లు– తెలుపుతూ ఓ ప్రత్యేక ఫొటో పంచుకున్నారు. ఇటీవలే 'హరిహర వీరమల్లు'తో పలకరించిన పవన్‌కల్యాణ్ అదే జోష్‌తో ఇప్పుడు 'ఉస్తాద్ భగత్‌సింగ్'ను పూర్తి చేశారు. ఆయన సపోర్ట్ వల్లే ఈ షెడ్యూల్ త్వరగా పూర్తయినట్లు– హరీశ్ తెలిపారు. ఈ సందర్భంగా పవన్‌పై ప్రశంసలు కురిపించారు. మాటిస్తే నిలబెట్టుకోవడం, మాట మీదే నిలబడడం.. మీరు పక్కనుంటే కరెంట్ పాకినట్లే అంటూ ఆయనతో దిగిన ఫొటోను పంచుకున్నారు. ఈ రోజును తన జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేనని దర్శకుడు తెలిపారు. పవన్ ఎనర్జీ సినిమాకు మరింత పవర్‌ను ఇచ్చిందన్నారు. సపోర్ట్ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతం హరీశ్ షేర్ చేసిన ఫొటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇందులో పవన్ సింపుల్ లుక్‌లో కనిపించడంతో అభిమానులు షేర్ చేస్తున్నారు. 'గబ్బర్‌సింగ్' తర్వాత పవన్‌కల్యాణ్ – హరీశ్‌శంకర్) కాంబోలో రూపొందుతోన్న ఈ చిత్రంపై ప్రేక్షకులు భారీ అంచనాలు పెట్టు-కున్నారు. ఇందులో పవన్ కల్యాణ్ పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. ఆయన సరసన శ్రీలీల, రాశీ ఖన్నా నటిస్తున్నారు. దేవీశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం పవన్ 'ఓజీ'లో నటిస్తున్నారు. సుజీత్ దర్శకత్వంలో గ్యాంగ్‌స్టర్ డ్రామాగా ఇది రానుంది.

## పృథ్వీరాజ్‌ను వదిలి షారుఖ్‌కు అవార్డా

**జాతీయ చలనచిత్ర అవార్డులపై విమర్శలు**

జాతీయ చలన చిత్ర పురస్కారాల జాబితాలో ఉత్తమ నటుడి ఎంపికపై విమర్శలు వస్తూనే ఉన్నాయి. 2023లో విడుదలైన సినిమాలకు గాను ఉత్తమ నటుడుగా బాలీవుడ్ నటుడు షారుక్ ఖాన్, ఉత్తమ సపోర్టింగ్ నటుడిగా విజయ రాఘవన్, బెస్ట్ సినిమాగా భగవంత్ కేసరి సినిమాలు అవార్డ్స్ అందుకున్నాయి. అలాగే వివిధ విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని విజేతలుగా ప్రకటించింది నేషనల్ అవార్డ్స్ జ్యూరీ. అయితే ఈ అవార్డ్స్ నేషనల్ జ్యూరీకి తలనొప్పులు తెచ్చింది. 2023 బెస్ట్ యాక్టర్ గా జావాన్ సినిమాకు గాను షారుక్‌కు ఈ అవార్డు ప్రకటించడం పట్ల విమర్శలు వస్తున్నాయి. అదే ఏడాదిలో మళయాళంలో పృధ్వి రాజ్ సుకుమారన్ హీరోగా ఆడు జీవితం అనే సినిమా వచ్చింది. ఈ సినిమాలో పృధ్వి రాజ్ నటనకు అవార్డు దక్కకపోవడంతో జ్యూరీపై విమర్శలు వచ్చాయి. వాస్తవంగా చూస్తే ఆడుజీవితంలో పృధ్వి రాజ్ సుకుమారన్ నటన అద్భుతంగా ఉంటుంది. బ్రతుకు తెరువుకు దుబాయ్ వెళ్లిన ఓ సామాన్యుడు అక్కడ ఎడారిలో అనుభవించిన నరకం అనుభవించే క్యారక్టర్ లో పృధ్వి రాజ్ అద్భుతంగా నటించాడు. ఇక జవాన్ సినిమాలో షారుక్ నటన గొప్పగా ఏమి ఉండదు. ఓ రొటీన్ రెగ్యులర్ కమర్షియాల్ సినిమాలో ఎలా ఉంటుందో అలా ఉంటుంది. ఈ విషయమై నేషనల్ జ్యూరీని ప్రశించగా జ్యూరీ సభ్యుడు ప్రదీప్ నాయర్ స్పందించారు. ఆడు జీవితంలో పృథ్వీరాజ్ సుకుమారన్ నటన ఆర్టిఫిషయల్ గా ఉంటుంది. సహజత్వ లేదని జ్యూరీ ఛైర్‌పర్సన్ అశుతోష్ గోవారికర్ తో పాటు సహ జ్యూరీ సభ్యులు పలువురు భావించడంతో పృథ్వీరాజ్ కు అవార్డు దక్కలేదని తెలిపారు. ఈ వ్యాఖ్యలపై నెటిజన్స్ ఫైర్ అవుతున్నారు. స్వప్రయోజనాల ముందు ఎంతటి అద్భుతమైన నటన కనబరించిన ఇలానే ఉంటుందని కామెంట్స్ వినిపిస్తున్నాయి.



Printed, Published and Owned by Shaik fareed, and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: shaik fareed. RNI NO : TGTEL/25/A0100 Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

బుధవారం 6 ఆగస్టు 2025




## రైతుల న్యాయం కోసం వినతి-మాజీ ఎంపిటిసి



**నేటి సాక్షి జిన్నారం :** జిన్నారం మండల కేంద్రంలో ఈరోజు సర్వేనెంబర్ 1, సర్వేనెంబర్ 376, జంగంపేట్ రైతులు వారికి న్యాయం చేయాలంటూ తాసిల్దార్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. గత ప్రభుత్వంలో హెచ్ఎండిఏ లేఅవుట్ కోసం 180 ఎకరాల భూమిని రైతుల నుంచి సేకరించి వారికి నష్టపరిహారంగా 600 గజాల స్థలం అందజేస్తామనిరైతులకు తెలిపి వారి కి కలెక్టర్ నుంచి 600 గజాల స్థలాన్ని అందజేస్తామని ప్రోసెడింగ్ పత్రాన్ని అందజేయడం జరిగింది. నాలుగు సంవత్సరాలు గడిచిన ఇంతవరకు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లుంది. ఇంతవరకు మాకు 600 గజాలు ఇవ్వలేదు. మా భూములు మాకు ఇవ్వండి అంటూ రైతులు ఆందోళన దిగారు. అప్పుడు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఎమ్మార్వో ఆర్టీవో హెచ్ఎండిఏ అధికారులు ఆధ్వర్యంలో పత్రాలు అందజేయడం జరిగింది. ఇప్పటివరకు ప్రోసెటింగ్ ఇచ్చి పొజిషన్ చూపెట్టడానికి ఇన్ని సంవత్సరాలు గడిచిన నిర్లక్ష్యం వహిస్తున్నారని, తాసిల్దార్కు తెలియజేయడం జరిగింది. మా పొజిషన్ మాకు చూపించండి మా భూములు మాకు ఇవ్వండి అంటూ రైతులు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు గ్రామస్తులు మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్ శ్రీధర్ గౌడ్, మ్యాదరి విట్టల్, బ్రహ్మం దర్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, తోట నర్సింగ్ రావు, ఇది గాని మల్లేష్, యాదయ్య, మ్యాదరి రమేష్, కొరబోయిన పోచయ్య, యాదయ్య, నిఖిల్ గౌడ్, తదితరులు పాల్గొని వినతి పత్రం అందజేశారు.

## మన్యంకొండ వీరభద్ర స్వామి అఖండ దీపారాధన ప్రారంభం

- 45 రోజులపాటు కొనసాగనున్న దీపారాధన
- భక్తిశ్రద్ధలతో 24 గంటల పాటు విష్ణు సహస్రనామ పారాయణ పఠనం



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 5 :** మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రధాన దేవాలయమైన మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ దేవాలయమైన క్షేత్రపాలకుడు శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో అఖండ దీపారాధన పూజా కార్యక్రమాన్ని సోమవారం రాత్రి సాంప్రదాయ రీతిలో ప్రారంభించారు. స్వామివారి అఖండ దీపారాధన పూజా కార్యక్రమాన్ని ప్రతి ఏడాది దేవాలయంలో ఘనంగా నిర్వహించడం అనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే శ్రావణమాసం రెండవ సోమవారం సందర్భంగా భక్తిశ్రద్ధలతో ఈ పూజా కార్యక్రమాన్ని దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త అళహరి మధుసూదన్ కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవాలయంలోని హనుమద్దాసు మండపంలో 24 గంటల పాటు అఖండ విష్ణు సహస్రనామ పారాయణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పారాయణ పూజా కార్యక్రమాన్ని గద్వాల ఉమాపతి బృందం మరియు మహబూబ్ నగర్ సుధా సత్యసాయి బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. దేవాలయంలో 45 రోజులు పాటు అఖండ దీపారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఆ మరుసటి రోజు స్వామివారి అగ్నిగుండం కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. విశేష దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ వీరభద్ర స్వామి వారిని రకరకాల పూలు, వివిధ ఆభరణాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. దీంతో స్వామివారు అలంకరణలో భక్తకోటికి దర్శనమిచ్చారు. అలాగే స్వామివారి దేవాలయాన్ని రంగురంగుల విద్యుత్ బల్బులతో శోభాయమానంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త, చైర్మన్ అళహరి మధుసూదన్ కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేష్, నరసింహయ్య, పాలకమండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానంద చారి, దేవాలయ పురోహితులు, సిబ్బంది వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## యూరియా కొరత లేకుండా చూడాలి

**సిపిఐ నాయకుల వినతి పత్రం అందజేత**



**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండలంలో రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని మంగళవారం రోజున స్థానిక మండల తహసిల్దార్ ఆఫీస్ లో నాయబ్ తహసీల్దార్ కు సిపిఐ నాయకులు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గన్నేరువరంలో ఉన్నటువంటి సొసైటీకి మాత్రమే యూరియా రావడం వలన దూర ప్రాంతాల రైతులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని రోడ్డు బాగా లేక గుంతల మాయమైన రోడ్డు మీద వెళ్లలేక అవస్థలు పడుతున్నారు కాబట్టి ఒక షాపు హన్మాజీపల్లి పల్లికి మరియు గుండ్లపల్లికి ఫర్టిలైజర్ షాపులకి మందు బస్తలు ఇవ్వాలని సిపిఐ నాయకులు కోరారు రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చో క్కల శ్రీశైలం సహాయ కార్యదర్శి కు న మల్లయ్య పిప్పల్ల కనకయ్య గన్నేరు వరం సిపిఐ గ్రామ కార్యదర్శి బోయిన మల్లయ్య సహాయ కార్యదర్శి బొమ్మకంటి అంజయ్య చారి ఎండి నయుం రాపోలు రాయమల్లు కూన లక్ష్మయ్య కు న ఎల్లయ్య జాలి గోపయ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రతి బి ఆర్ ఎస్ కార్యకర్త గెలుపే లక్షంగా పని చేయాలి



**నేటిసాక్షి (కె గంగాధర్)పెగడపల్లి :** పెగడపల్లి మండలం లోని బతికేపల్లి గ్రామంలో కొప్పుల. ఈశ్వర్ ఆదేశాల మేరకు బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లోక మల్లారెడ్డి ఆధ్వర్యంలో బి.ఆర్.ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేసి రాబోయే స్థానిక %వీుఱజ్ఞూుజ%,గ్రామాలలో సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకోవడానికి మరియు రాబోయే రోజుల్లో బి.ఆర్.ఎస్ పార్టీని బలోపేత%శీ% చేయడానికి ప్రతి ఒక్కరు ఒక సైనికుడిగా పనిచేస్తూ ఎవరి గ్రామంలో వారు బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామం కోసం ఇచ్చిన నిధులను చేసిన అభివృద్ధిని చూపిస్తూ, బి.ఆర్.ఎస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు రైతులకు సకాలములో రైతు బంధు,రైతు భీమా,చెరువుల నిండా నిండుకుండల్ల నీళ్లు, 24 గంటల కరెంట్ అందివ్వడం జరిగింది.గత ప్రభుత్వం కే.సీ.ఆర్ పాలనలో 10సంవత్సరాలలో అనేక సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజలు సంతోషంగా ఉన్నారు.కాని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత వరకు ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీ లు 420 హామీలలో ఏ ఒక్క హామీ కూడా నేరవేర్చకుండా కాలక్షేపం చేస్తు,బీసీలకు 42% రిజర్వేషన్లు ఇస్తామంటూ మోసం చేస్తున్నట్టువంటి కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న ఎన్నికలలో తగిన గుణపాఠం ప్రజలే చెప్తారని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు,క్యాస రఘునందన్ అడ్వకేట్, షకీల్,మడిగేలా మనోహర్,మడిగేలా రవీందర్,మడిగేలా తిరుపతి, రాజేశ్వర్ రావు, సాయిని, రవీందర్, రాజశేఖర్,మాజీ సర్పంచ్ లక్ష్మణ్, ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి,కరుణాకర్ రావు, రవీందర్ రెడ్డి, బొమ్మెన స్వామి, అందె వెంకటేశం, మాజీ వార్డు మెంబర్ మల్లన్న, బాలుసాని మునిందర్, గ్రామ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు,మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



**నేటి సాక్షి,వేమనపల్లి :** మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ సాబీర్ అలీ,మాజీ జెడ్పిటిసి సంతోష్ కుమార్ తో కలసి కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ.. మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని..అలాగే కార్యకర్తలకు అండగా పార్టీ ఎల్లప్పుడు కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఒడిల రాజన్న,లింగాగౌడ్,కుర్రు వెంకటేశం,సత్యనారాయణ,గాలి మధు,రామచంద్రం,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## దస్నాపూర్ లో కార్డాన్ సెర్చ్



**నేటి సాక్షి,వేమనపల్లి :** మండలంలోని దస్నాపూర్ గ్రామంలో చెన్నూరు రూరల్ సీఐ బన్సీలాల్ ఆధ్వర్యంలో పోలీసులు మంగళవారం కార్డాన్ సెర్చ్ నిర్వహించారు.ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని 30 ద్విచక్ర వాహనాలు సీజ్ చేశారు.సిఐ మాట్లాడుతూ గుడుంబా నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలు,పిల్లల చదువుల గురించి అలాగే సీసీ కెమెరాలు వలన కలిగే ఉపయోగాల గురించి వివరించారు.శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగానే కార్డాన్ సెర్చ్ నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై ఈ.సురేష్ పోలీస్ సిబ్బంది,పోలీస్ సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

**ఇంటింటి బిజెపి సందేశ పత్రం-ముఖ్య అతిథిగా సొల్లు అజయ్ వర్మ**



**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండల కేంద్రం లో బిజెపి మండల అధ్యక్షులు తిప్పర్తి నీకేష్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ ఇంటింటికి బిజెపి మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గన్నేరువరం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంచుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను వివరించారు.ఈ కార్యక్రమం లో తిప్పర్తి నీకేష్ మాట్లాడుతూ. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని అన్నారు. బిజెపి తోనే గ్రామాల అభివృద్ధి జరిగిందని తెలియజేశారు. నరేంద్ర మోడీ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలందరికీ లబ్ధి చేకూరిందని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో నాయకులు పుల్లెల రాము,మునిగంటీ సతయ్య, అటికం రామచంద్రం, కూర రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు


## నేడు కౌకుంట్లలో ఇంటింటికి బిజెపి

**హాజరవుతున్న కొండ ప్రశాంత్ రెడ్డి**

**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 5 :** మహబూబ్ నగర్ జిల్లా కౌకుంట్ల మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం 4 గంటలకు మహాసంపర్క్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి బిజెపి- ఇంటింటికి పోలింగ్ బూత్ అధ్యక్షుడు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు బడుగుల రాజేశ్వర్ రెడ్డి, మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ వడ్ల శంకర్ మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి దేవరకద్ర నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి, కౌకుంట్ల మండల ప్రబారిలు, పడాకుల బాలరాజ్, కొత్త కాపు నారాయణరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా పోలింగ్ బూత్ లోని ప్రతి ఇంటికి వెళ్లి పలకరింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అలాగే ప్రధాని మోదీ ప్రభుత్వ విజయాలు, సాధించిన ప్రగతి పై అవగాహన కల్పన, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలకు మేలుకొలుపు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు.కావున కౌకుంట్ల మండల పరిధిలోని వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, మండల నాయకులు, కార్యకర్తలు, ముఖ్య నాయకులు ఆరోజు సాయంత్రం 4 గంటల లోపు మండల కేంద్రానికి రావాలని బడుగుల రాజేశ్వర్ రెడ్డి, వడ్ల శంకర్ కోరారు

# కొత్త రేషన్ కార్డుల పంపిణీ

**ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**



**నేటి సాక్షి :** నల్లబెల్లి మండల కేంద్రంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.నల్లబెల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి చేతుల మీదుగా కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నల్లబెల్లి మండలంలో మొత్తం 1241 నూతన కార్డులు అందించామంటూ నర్సంపేట నియోజకవర్గంలో మొత్తం 12273 రేషన్ కార్డులు అందించామని,మరిన్ని రేషన్ కార్డులు ఆమోదం కొరకు జిల్లా,రాష్ట్ర స్థాయిలో పరిశీలనలో ఉన్నాయని,వాటిని కూడా త్వరలో అందిస్తామని తెలిపారు.రేషన్ కార్డులతో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం సన్న బియ్యాన్ని కూడా పంపిణీ చేస్తున్నామని అన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒకటి రెండు ఆలస్యమైనప్పటికీ ఇచ్చినా వాగ్దానాలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్స్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, ఆర్డీవో ఉమారాణి, జిల్లా పౌర సరఫరాల అధికారి కిష్టయ్య, ఎమ్మార్వో ముప్పు కృష్ణ,పీసీసీ సభ్యులు పెండెం రామానంద్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి,మండల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చికిత్స కోసమై ఎల్ ఓ సి.అందజేత



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి ఆగస్టు 5 :** కాగజ్ నగర్.పట్టణంలోని ఎమ్మెల్యే .నివాసంలో చింతలమానేపల్లి మండల కేంద్రానికి చెందిన శనిగరపు కమల.కి హైదరాబాద్ లోని ప్రఖ్యాత నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స కోసమై సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.2 లక్షల లెటర్ ఆఫ్ క్రెడిట్ ను సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు చొరవ తీసుకుని మంజూరు చేయించారు. దానికి సంబంధించిన ఎల్ ఓ సి లెటర్ను సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు పేషంట్ కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.

# జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారికి ధన్యవాదాలు

**బీఆర్ఎస్ యువ నాయకుడు మందడి సరోజ్ రెడ్డి**



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 5 :** జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం బీఆర్ఎస్ యువ నాయకుడు మందడి సరోజ్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన మంగళవారం మాట్లాడారు. ఈనెల 4న మందడి సరోజ్ రెడ్డి జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి తో పాటు నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు, సరోజ్ రెడ్డి యువసేన నాయకులు, ఆయా గ్రామాల ప్రజలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దీంతో వారందరికీ మందడి సరోజ్ రెడ్డి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# ఓపెన్ స్కూల్ పది, ఇంటర్ అడ్మిషన్స్ గడువు 18 వరకు పొడిగింపు

**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్) :** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పదవతరగతి, ఇంటర్మీడియట్ అడ్మిషన్స్ గడువును ఎలాంటి అపరాధరుసుము లేకుండా ఈ నెల 18వ తేదీ వరకు పొడిగించినట్లు చందుర్తి మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎనగల్ స్టడీ సెంటర్ కో ఆర్డినేటర్ ఎడ్ల కృష్ణచైతన్య తెలిపారు. చదువు మధ్యలో మానివేసిన వారు, గృహిణులు, ఉన్నత చదువులు చదువు కోవాలనుకొనేవారు, మహిళా సంఘాల సభ్యులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9059185173 నంబర్ లో సంప్రదించాలని తెలిపారు

# ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

**కలెక్టర్ కు వినతి పత్రం అందజేత**



**నేటి సాక్షి,దేవరకద్ర ఆగస్టు 5 :** ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు, పిఆర్సీ ప్రకటించాలని మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో మంగళవారం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్ పిసి) ధర్నా నిర్వహించింది. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్ పిసి) మహబూబ్ నగర్ జిల్లా స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ వద్ద ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 వరకు ఈ ధర్నా నిర్వహించారు.ఈ ధర్నా శిబిరాన్ని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కే. రవికుమార్, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రవీందర్ గౌడ్, టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు మహమూద్ లు ప్రారంభించారు. అనంతరం ధర్నాను ఉద్దేశించి వారు ప్రసంగించారు. రాష్ట్రంలో పాఠశాలలు, ఉపాధ్యాయులకు సంబంధించిన పలు సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని, మౌలిక వసతులు పట్ల తీవ్ర నిర్లక్ష్యం కొనసాగుతుందని వారు ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రులలో రాష్ట్ర ప్రభుత్వం విశ్వాసం కలిగించలేక పోతున్నదని, ఉపాధ్యాయుల్లో అశాంతి, అసంతృప్తి పెరుగు తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గడిచిన సమస్యలు పరిష్కారం కావడంలేదని, వీటి పరిష్కారం కోసం దశల వారి పోరాటాలు నిర్వహిస్తున్నామన్నారు. ఆగస్టు 23వ తేదీన రాష్ట్రంలో మహా ధర్నా నిర్వహిస్తామన్నారు. టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర మాజీ కోశాధికారి ఎన్. కిష్టయ్య, డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీశైలం,టి పి టి ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నారాయణమ్మలు మాట్లాడుతూ జూలై 2023 నుండి రావాల్సిన పిఆర్సిని ఇప్పటికి ప్రకటించలేదని, వేల కోట్ల రూపాయలు ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ డబ్బులు చెల్లించకుండా ట్రెజరీలోని ఈ కుబేర్ లో సంవత్సరాల తరబడి ఉండిపోయాయన్నారు. ప్రతినెలా 700 కోట్లు బకాయిల చెల్లింపుకు మంజూరు చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం,ఆ హామీని అమలు చేయలేదన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తానని హామీ ఇచ్చి, అమలు చేయడం లేదని, వెంటనే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, కేజీబీవీ, కాంటాక్ట్ ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయాలన్నారు.ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయుల పెన్షనరీ బెనిఫిట్స్ విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. కొత్త మండలాలకు ఎంఈఓ పోస్టులు మంజూరు చేయాలని, ఉమ్మడి సర్వీస్ రూల్స్ రూపొందించి డిఇఓ, డిప్యూటీ డిఇఓ, ఎంఈఓ డైట్ బీఈడీ కళాశాల అధ్యాపకుల ఖాళీలలో శాశ్వత నియామకాలు చేపట్టాలని, జూనియర్ లెక్చరర్ పదోన్నతుల్లో స్కూల్ అసిస్టెంట్లకు 40 శాతం వాటాను పునరుద్ధరించాలన్నారు. 5571 పిఎస్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేయాలని, గురుకుల ఉపాధ్యాయుల సమయాన్ని 9 గంటలకు మార్చాలని,మోడల్ స్కూల్ గురుకుల సిబ్బందికి 010పద్ధతి ద్వారా వేతనాలు చెల్లించాలని, ఆరోగ్య కార్డులను అన్ని మేనేజ్మెంట్లు ఉపాధ్యాయులకు ఇచ్చి అమలు చేయాలన్నారు. పిఆర్సి నివేదికను వెంటనే తెప్పించి జులై 2023 నుండి అమలు చేయాలని, గురుకుల ఉపాధ్యాయుల టైం టేబుల్ ను శాస్త్రీయంగా సవరించి విద్యార్థుల్లో ఉపాధ్యాయులకు అనుకూలంగా మార్పు చేయాలన్నారు.అక్రమ డిప్యూటేషన్లను రద్దు చేయాలని, సిపిఎస్ యాజమాన్యం వాటాను ఉపాధ్యాయుల ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం జమ చేయాలని, 398 టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం భాగస్వామ్య సంఘాల జిల్లా ప్రధాన కార్యదర్శులు టీఎస్ యుటిఎఫ్ యన్ వెంకటేష్, డిటిఎఫ్ ప్రభాకర్, టిపిటిఎఫ్ నవీన్, ఏపీ యు టి ఏ ఉర్దూ టీచర్ యూనియన్ జలీల్ లుద్దీన్ ల నాయకత్వం నిర్వహించగా, అన్ని సంఘాల జిల్లాల అధ్యక్షులు కే.రవి కుమార్, రవీందర్ గౌడ్, మహమూద్ లు అధ్యక్షత వహించి నిర్వహించారు. 31 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ గారికి సమర్పించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎం.వేణుగోపాడ్డి, అజయ్, జగదీశ్వర్, పవన్, ఆర్.నర్సింలు, పి ఉమాదేవి,వేణుగోపాల్, జయంతి,హేమంత్ శ్రీను, మన్యం,అజయ్,ఎస్.వెంకటయ్య జయంతి శంకర్ నాయక్,రాధ, శివరాజ్, టి రాములు,తిరుపతమ్మ విజయలక్ష్మి, అక్తర్ హుస్సేన్, చంద్రయ్య, జావేద్, వేణుగోపాల్ వర్మ,రాఘవాచారి, సృజన, కిరుమయ్య, బోరు కృష్ణయ్య, %ం%.వెంకటేష్, ఆదిత్య, నర్సప్ప లతోపాటు 100 మందికి పైగా ఉపాధ్యాయులు ధర్నాకు హాజరైనట్లు టీఎస్ యుటిఎఫ్ దేవరకద్ర మండల అధ్యక్షుడు కే శంకర్ ప్రధాన కార్యదర్శి డి కృష్ణయ్య తెలిపారు.

# కాంట్రిబ్యూటరీ పెన్షన్ రద్దుకై మహా ధర్నా




**నేటిసాక్షి కరీంనగర్ :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పి ఆర్ టి యు టి ఎస్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అయిలేని కరుణాకర్ రెడ్డి, మర్రి జైపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గౌరవ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి గారు సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తామని తమ మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా రద్దుచేసి ఉద్యోగ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. 2025 సంఘ సభ్యత్వ సేకరణలో భాగంగా కొత్తపల్లి(హవేళి) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సభ్యత్వ సేకరణలో భాగంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో పదివేల మందితో హైదరాబాదులో మహాధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు.సిపిఎస్ రద్దు తో పాటు పెండింగ్లో ఉన్న బిల్లులన్నీ క్లియర్ చేయాలని పిఆర్సి త్వరగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మండల ప్రధాన కార్యదర్శి గౌస్ ఖాన్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, శ్రీకాంత్ రావు, ప్రధానోపాధ్యాయులు పద్మశ్రీ ఉపాధ్యాయ బృందం విద్యాసాగర్,శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు

# పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టించడం శ్రేయస్కరం

**సూపర్వైజర్ నాగమణి**



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పుట్టిన చిన్న పిల్లలకు తల్లికి మొదటగా వచ్చే మురుపాలను బిడ్డకు గంటలోపు పట్టించాలని సూపర్వైజర్ నాగమణి అన్నారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా పట్టణంలోని అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోగల ఇస్లాంపుర సెక్టార్ లో రెడ్డి కాలనీ, హనుమాన్ పేట అంగన్వాడి కేంద్రాలలో అర్బన్ సిడిపిఓ మమత ఆదేశాల మేరకు, తల్లిపాల వారోత్సవాలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ నాగమణి మాట్లాడుతూ, పుట్టిన పిల్లలకు తల్లికి మొదటగా వచ్చే మురుపాలను బిడ్డకు గంటలోపు పట్టించాలని ఆ యొక్క మురుపాలలో కొలెస్ట్రాల్ ఉంటుందని, ఆ యొక్క పాలు త్రాగించడం వలన ఆ యొక్క బిడ్డకు రోగనిరోధక శక్తి మెరుగు పడుతుందని, ఆ యొక్క పాలు మొదటి టీకా తో సమానం అని అలాగే బిడ్డకు ఆరు నెలలు వచ్చేంతవరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ఎటువంటి ద్రవ పదార్థాలు ఇవ్వకూ డదన్నారు. ఆరునెల నిండిన తర్వాత బిడ్డకు తల్లిపాలు కొనసాగిస్తూ అనుబంధ ఆహారం మొదలు పెట్టాలని వివరించారు. తదుపరి గర్భిణిలు, గృహాలను సందర్శించి గర్భిణీ తీసుకుని జాగ్రత్తలు తీసుకునే ఆహారపు పదార్థాలు గురించి తెలియజేస్తూ, పుట్టిన బిడ్డకు పాలు ఎలా పట్టాలి ఎప్పుడు ఎప్పుడు పట్టాలి అనే విషయాలని క్లుప్తంగా వివరించారు. ఆపై 6నెలల పాపకు అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ సంధ్య, రమాదేవి, మరియు చిన్నారులు, తల్లులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న పట్టించుకోరా?

- **ఇంకా జరుగుతున్న పట్టించుకోని టీపీవో మున్సిపల్ అధికారులు**
- **భారీ ఎత్తున అక్రమంగా కన్వెన్షన్ హాల్ నిర్మాణాలు**



**నేటి సాక్షి గండిపేట్ :** రంగారెడ్డి జిల్లా నార్సింగ్ మున్సిపాలిటీ మిర్జాగూడ గ్రామ పరిధిలో 111జీవో లోని భారీ ఎత్తున కన్వెన్షన్ హాల్ ఎలాంటి అనుమతులు లేకుండా భారీ ఎత్తున కన్వెన్షన్ హాల్ అక్రమంగా నిర్మాణాలు జరుగుతున్న మున్సిపల్ అధికారులు టిపిఓ పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కోట్ల రూపాయల భూములు ఎలాంటి అనుమతులు లేకున్నానే చేతులు మారుతూ అక్రమంగా యదేచ్ఛగా బహుళ అంతస్తులు , కన్వెన్షన్ హాల్లో షెడ్లు భారీగా నిర్మిస్తున్నారు. అక్రమ నిర్మాణాలు జరుగుతున్న మున్సిపల్ కమిషనర్ టి పి ఓ అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి చూడకుండా వారికి సహకరిస్తున్నట్లుగా అధికారుల తీరు స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే మున్సిపల్ అధికారులు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
6 ఆగస్టు 2025


# మండల తాసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ

- విద్యార్థినీ విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మత్తు పనులను చేపట్టి వాడుకలోకి తీసుకురావాలి-వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.



**నేటి సాక్షి వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్, బాలంపేట్, గోక ఫసల్ బాద్ లలో గల ప్రభుత్వ పాఠశాలు, బాలంపేట్ లో నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో మండల తాసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల్లో మరమ్మత్తు పనులు నాణ్యవంతంగా ఉండాలని, టాయిలెట్లు, పాఠశాల గదులకు తలుపులు,కిటికీలు అమర్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. బాల బాలికలకు అనుగుణంగా టాయిలెట్ల ఏర్పాట్లను చేసుకొని పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలన్నారు. స్కావెంజర్ల సిబ్బంది వివరాలతో పాటు నెలవారి జీతాల చెల్లింపులపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాల్లో పారిశుధ్యంతో పాటు పరిసరాలు ఆహ్లాదకరంగా ఉండేవిధంగా మొక్కలు నాటాలని కలెక్టర్ అధికారులు సూచించారు. బాలంపేటలోని కేజీబీవీ పాఠశాలలో చేపట్టే పనులతో పాటుగా పడకగదుల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని అదేవిధంగా ప్రహరీ చుట్టుగా బ్లూ షీట్లను అమర్చాలని కలెక్టర్ సూచించారు. కోకా పసల్ బాద్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం కోసం అంచనాలను రూపొందించి సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అనుసంధాన రోడ్డును ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.అనంతరం దౌల్తాబాద్ తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన క్రమం లో రెవెన్యూ సదస్సుల్లో వచ్చే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వారంలోపు సమస్యలను పరిష్కార దిశగా అధికారులు పనిచేయాలన్నారు.పర్యటనలో భాగంగా హాజరు పట్టికలను పరిశీలించి సకాలంలో పాఠశాలకు హాజరుకావాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ ఆకస్మిక తనిఖీల్లో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డిఇఓ రేణుకాదేవి, ఎంఈఓ వెంకటస్వామి, పంచాయతీరాజ్ ఏఈ నాగేంద్ర లతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉంది

- వికారాబాద్ జిల్లాలో 'ఆపరేషన్ ముస్కాన్-XI విజయవంతం:
- 160 మంది బాల కార్మికులకు విముక్తి.
- వికారాబాద్ జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి.



**నేటి సాక్షి వికారాబాద్:** బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఆపరేషన్ ముస్కాన్-XI' కార్యక్రమం జిల్లాలో విజయవంతమైందని జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ప్రకటించారు. జిల్లా ఎస్పీ . కె. నారాయణ రెడ్డి, ఆదేశాల మేరకు ఏ ఏచ్ టీ యూ టీం ఇంచార్జ్ ఇన్స్పెక్టర్, ఎస్ కే. అన్వర్ పాషా గారి ఆధ్వర్యంలో సబ్ డివిజన్ ల వారీగా 3 టీం లను ఏర్పాటు చేయడం జరిగింది అని,జూలై 1 నుండి జూలై 31 వరకు నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా జిల్లాలో మె-ంత్తం 160 మంది బాలలను రక్షించామని ఆయన తెలిపారు. రక్షించబడిన వారిలో 145 మంది బాలురు, 15 మంది బాలికలు ఉన్నారు. మన రాష్ట్రానికి చెందిన 119 మందిని (106 బాలురు, 13 బాలికలు), ఇతర రాష్ట్రాలకు సంబంధించిన 41 మంది (39 బాలురు, 2 బాలికలు) ని రక్షించడం జరిగింది.ఇందులో భాగంగా 20 ఎఫ్ఐఆర్లు 65 ఐర్ లు నమోదు చేయడం జరిగింది అని జిల్లా ఎస్పీ తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ కె. నారాయణ రెడ్డి మాట్లాడుతూ, బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నట్లు తెలిస్తే, వెంటనే డయల్ 100కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. సబ్ డివిజన్ల వారీగా వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి 'ఆపరేషన్ ముస్కాన్- క్సఐ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రత్యేక బృందాల సభ్యులను, ఇతర అధికారులను ఎస్పీ అభినందించారు.

# రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి




## అడిషనల్ కలెక్టర్ కి వినతి పత్రం

**నేటి సాక్షి పటాన్చెరు (జిన్నారం):** సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ మాధురిని, కలిసి రైతులు. రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని వినతి పత్రం అందజేయడం జరిగింది.జిన్నారంలోని సర్వే నంబర్ 1, జంగంపేటలోని 376 రైతుల భూములను హెచ్ఎండీఏ అధికారులు స్వాధీనం చేసుకున్నారని, తమకు న్యాయం చేయాలని జిన్నారం, జంగంపేట గ్రామాల రైతులు మాట్లాడుతూ జిన్నారంలోని సర్వేనంబర్ 1తో పాటు జంగంపేటలోని 376 సర్వేనంబర్లోని రైతుల భూములను హెచ్ఎండీఏ అధికారులు లే అవుట్లను వేసేందుకు, మా భూములను స్వాధీనం చేసుకు న్నారని తెలిపారు.నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా మాకు పొజిషన్ చూపటం లేదని తెలిపారు. ఆరువందల గజాల స్థలాన్ని కేటా యించని పక్షంలో తమ భూములను తమకుఅప్పజెప్పాలని ప్రభుత్వాన్ని రైతులు డిమాం డ్ చేస్తున్నారు. జిన్నారం, జంగంపేట రైతులు ఆవేదన వ్యక్తం చేశారు అడిషనల్ కలెక్టర్ సానుకూలంగా స్పందించిందని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి,బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు వెంకటేశం గౌడ్,మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, జంగం పేట్ మాజీ సొసైటీ చైర్మన్ శంకర్ రెడ్డి,శ్రీకాంత్ గౌడ్, మహేష్, నర్సారెడ్డి, రమేష్, దుర్గయ్య, మ్యాదరి విట్టల్, పోచయ్య, రాఘవేందర్ రెడ్డి, బ్రహ్మేందర్ గౌడ్ నిఖిల్, గౌడ్,నాయకులు రైతులు భారీ ఎత్తున పాల్గొని వినతి పత్రం అందజేయడం జరిగింది.

# బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం

- దారూర్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో



**నేటి సాక్షి వికారాబాద్/ ధరూర్ :** వికారాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆదేశాల మేరకు మండలంలోని నాగారం గ్రామంలో పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకుల కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ 20 నెలల కాంగ్రెస్ పరిపాలనలో ఆరు గారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, గత ప్రభుత్వంలో ఇచ్చే రైతుబంధు రెండుసార్లు ఎగ్గొట్టడం జరిగిందని, ఎకరాకు 7500 చొప్పున సంవత్సరానికి పదిహేను వేలు ఇస్తామని మోసం చేసి ఇటీవల ఎలక్షన్ ఉన్నందున ఎకరాకు 6000 చొప్పున మాత్రమే ఇవ్వడం జరిగిందని, మహిళలకు ఇవ్వాల్సిన 2500 హామీ , విద్యార్థులకు ఇవ్వాల్సిన స్కూటీలు, విద్యా భరోసా కార్డు, తులం బంగారంతో పాటు లక్ష రూపాయలు నగదు,విద్యుత్ వ్యవస్థ కరెంటు సక్రమంగా ఇవ్వకపోవడం, మిషన్ భగీరథ నీళ్లు కూడా సక్రమంగా సరఫరా లేక పోవడం, గ్రామాలలో పరిపాలన భ్రష్టు పట్టించి చెత్త తీయకపోవడం హరితహారం చేపట్టకపోవడం గ్రామీణ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేయడం, సంవత్సరంలో రెండు లక్షల ఉద్యోగాల పేరుతో మోసం చేయడం అనేక కార్యక్రమాల ద్వారా ప్రజలను మోసగించిన కాంగ్రెస్ పార్టీకి త్వరలో జరిగే స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ లో పార్టీ నాయకులు అందరూ ఐక్యమత్యంతో ఉండి ఎవరికి అవకాశం వచ్చినా పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కష్టపడాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్మన్ రాములు, మాజీ వైస్ చైర్మన్ అంజయ్య, మాజీ కోఆప్షన్ ఆఫీస్, మాజీ వైస్ ఎంపీపీ విజయ నాయక్,, ఎస్టీ సెల్ అధ్యక్షులు దేవేందర్ నాయక్, సీనియర్ నాయకులు బాలరాజ్ నాయక్, మాజీ సర్పంచ్ భీమ్సేన్ చారి, దశరథ్ నాయక్, నాగారం మాజీ ఎంపీటీసీ సీనియర్ నాయకులు శ్వేత నరోత్తం రెడ్డి , మాజీ సర్పంచ్ శ్రీనివాస్ నాయక్, పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్, ఈశ్వరయ్య, సీనియర్ నాయకులు, వెంకట్ రెడ్డి అనంతయ్య, దస్తయ్య, కృష్ణయ్య, మల్లేష్, కుమ్మరి శ్రీనివాస్, ఈ వెంకటయ్య గౌడ్, పాండు నాయక్, కుమ్మరపల్లి మాజీ ఉప సర్పంచ్ రాము, ఉల్ఫత్, తాజ్, సాయిలు, ఎరుకల శ్రీనివాస్, అశోక్, రవి, గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 8న ప్రభుత్వ పాలిటెక్నిక్ లో స్పాట్ అడ్మిషన్లు

## ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ మోహన్ బాబు



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 5 :** మహబూబ్ నగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల లో ఈనెల 8న స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ జి. మోహన్ బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాలిటెక్నిక్ లో 2025- 26 విద్యా సంవత్సరానికి గాను కన్వీనర్ కోటాలో మిగిలిన సీట్ల కోసం ఈ నెల 5 నుండి ఈ నెల 10 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. స్పాట్ అడ్మిషన్ కోసం పాలిసెట్ రాసిన మరియు 10వ తరగతి ఉత్తీర్ణత పొందిన విద్యార్థిని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ కోరారు. పూర్తి వివరాల కోసం మహబూబ్ నగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సంప్రదించాలని ప్రిన్సిపల్ మోహన్ బాబు తెలిపారు.

# హన్మాన్ విగ్రహం ధ్వంసం

## పోలీసుల విచారణ



**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ మండలం మూటపెల్లి గ్రామ శివారులోని చిరుతల ఆంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం గుర్తు తెలియని దుండగులు హన్మాన్ విగ్రహన్ని ధ్వంసం చేసారు. వాగు సమీపంలో ఉన్న ఈ గుడిలో గ్రామస్తులు చాల ఏళ్లుగా పూజలు నిర్వహిస్తున్నారు. అయితే మంగళవారం ఉదయం ఆలయానికి వెళ్లిన గ్రామస్తులకు హన్మాన్ విగ్రహం ధ్వంసమై ఉండటం, ఆలయ ఆవరణలో వస్తువులన్నీ చిందరవందరగా ఉండటంతో గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దాంతో ఎస్ఐ సుధీర్రావు తన సిబ్బందితో వెళ్లి విచారణ జరిపారు. ఆనంతరం గ్రామస్తులతో సమావేశమై త్వరలో నిందితులను పట్టుకుంటామని గ్రామస్తులకు హామి ఇచ్చారు.

# బీ ఆర్ ఎస్ పార్టీ వార్డు కమిటీల ఏర్పాటు

## పట్టణ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో.



**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ఆదేశానుసారం మంగళవారం మున్సిపల్ పరిధిలోని నాలుగవ వార్డుశివ రెడ్డి పేట్ లో బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశ అనంతరం పట్టణ అధ్యక్షులు కే గోపాల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇందులోపల పార్టీ బలోపేతం వార్డ్ కమిటీల ఏర్పాటు రాబోయే మున్సిపల్ ఎలక్షన్లో విజయమే లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరడం జరిగింది . ఈ సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్ అలాగే మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి,బి ఆర్ ఎస్ పార్టీ పార్టీ పట్టణ జనరల్ సెక్రెటరీ మల్లికార్జున్, మాజీ కౌన్సిలర్ రామస్వామి, ఉద్యమ నాయకుడు సురేష్,ఉద్యమ నాయకుడు దత్తు, వేణు,నయీామ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**నేటి సాక్షి, నారాయణపేట, ఆగస్టు 5, ( ఇమామ్ సాబ్ ) :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని దళితవాడలో మంగళవారం ప్రభుత్వ అంగన్వాడి రెండవ సెంటర్ లో ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మక్తల్ ప్రాజెక్టు అధికారి గిరిజ హాజరయ్యారు. నిఖిల్ మండల అంగన్వాడి సూపర్వైజర్ మహేశ్వరి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మక్తల్ ప్రాజెక్టు అధికారి గిరిజ మాట్లాడుతూ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో అంగన్వాడి చిన్నారులతో అన్న ప్రసన్నం, అక్షరాభ్యాసం చేయడం జరుగుతుందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో మరికల్ మండలంలోని పలు గ్రామాల అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం కృషి



- టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు: చీటి శ్రీనివాసరావు

**నేటిసాక్షి, రాయికల్:** రాయికల్ పట్టణంలోని మార్కండేయ పద్మశాలి సంఘ భవనంలో మంగళవారం రాయికల్ పాత్రికేయుల జేఏసీ ఆధ్వర్యంలో టి.యు.డబ్ల్యూ.జె (ఐ.జే.యు) జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గానికి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెఏసి అధ్యక్షులు వాసరి రవి మాట్లాడుతూ జర్నలిజం ముళ్ళ కిరీటం లాంటిదని, పాత్రికేయ వృత్తిలో కొన్ని సందర్భాలలో ప్రాణాలతో చెలగాటం ఆడాల్సి ఉ ంటుందని, పాత్రికేయులు సమాజంలో రాణించాలంటే వ్యక్తిత్వంతో బాధ్యులుగా పనిచేయాల్సి ఉంటుందనన్నారు. పాత్రికేయ జేఏసీ సభ్యులందరికీ రూ.10లక్షల పోస్టల్ ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని అందిస్తున్నామని, పట్టణ పాత్రికేయులకు అక్రిడేషన్ కార్డు కల్పించడంలో టి.యు.డబ్ల్యూ.జే ఐజేయు నాయకులు కృషి చేయాలని కోరారు. జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయడంలో, బస్, రైల్వే పాస్ సౌకర్యాలు కల్పించడంలో నాయకులు ప్రభుత్వంతో చర్చలు జరపాలని కోరారు. అనంతరం టి.యు.డబ్ల్యూ.జే(ఐ.జే.యు) జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల కోసమే జిల్లా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేశానని, ప్రతి జర్నలిస్టు సమస్యను తన సమస్యగా భావిస్తూ పరిష్కార దిశగా కృషి చేస్తానన్నారు. కుల,మత బేధాలు లేకుండా సమిష్టి కుటుంబంగా ప్రతి జర్నలిస్టు కలిసి ఉంటేనే అనుకున్న లక్ష్యాలను సాధించుకుంటామని, సమాజంలో జర్నలిస్టులకు విలువ ఉంటుందన్నారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకు టీయూడబ్ల్యూజే (ఐజేయు) ప్రత్యేక కార్యచరణ చేపడుతుందని, జర్నలిస్టుల సంక్షేమం కోసం యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. యూనియన్ సభ్యులందరికీ ప్రత్యేక గుర్తింపు కార్డులు త్వరలో జారీ చేస్తామని అన్నారు. జర్నలిస్టులకు డబల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం,హెల్త్ కార్డులు, బీమా కల్పించడానికి కృషి చేస్తామని,జర్నలిస్టులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్నారని ఎన్నో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని,కానీ ఏళ్లుగా స్వంత సమస్యలతో ఇబ్బంది పడే జర్నలిస్టులకు మాత్రం వాళ్ల సమస్యలు తీరడం లేదన్నారు. సమస్యలను ప్రభుత్వానికి,నాయకుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషిస్తానని తెలిపారు. ప్రతి మండలంలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. రాయికల్ జర్నలిస్టులు ఐక్యంగా ఉండి జిల్లాలో ఆదర్శంగా నిలిచారని అభినందించారు.అనంతరం జిల్లా కార్యవర్గ సభ్యులను రాయికల్ పాత్రికేయ జేఏసీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి, ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, అల్లె రాము, సంయుక్త కార్యదర్శి గుర్రం చంద్రశేఖర్, కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగిరెడ్డి రఘుపతిరెడ్డి, ఇందూరి నరేష్, బూరం లక్ష్మణ్, పెరంబుదూరు శ్రీకాంత్, రాయికల్ ప్రెస్ జేఏసీ అధ్యక్షుడు వాసరి రవి, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్, ఉ పాధ్యక్షులు చింతకుంట సాయికుమార్ , సంయుక్త కార్యదర్శి గంగాధరి సురేష్ , సాంస్కృతిక కార్యదర్శి డాక్టర్ ఏ.ఎం. రాజు రెడ్డి, సీనియర్ పాత్రికేయులు సింగిడి శంకర్, ముజాఫర్, బొంగోని శ్రీనివాస్, ఎనుగంటి రవి,సింగని శ్యాంసుందర్, వాసం లింబాద్రి, జేఏసీ ప్రెస్ క్లబ్ సభ్యులు కల్లెం శ్రీనివాస్, మాణిక్యం గంగాధర్ , అనుపురం లింబాద్రి గౌడ్ , ఇమ్మడి విజయ్ , దుగ్యల రామ్ పతి రావు, చెలిమెలమల్లేశం , బొమ్మ కంటి అనిల్ , మాలోత్ వెంకటేష్ , కొండ కళ్యాణ్ , గంట్యాల ప్రవీణ్ ,షాకీర్ , రషీద్ , ఎద్దండి జితేందర్ రెడ్డి , కోమటిరెడ్డి కృష్ణారెడ్డి, యాచమనేని కిరణ్ రావు, సంజీవ్ , భీమ్ రాజ్ , శంకర్ , నరేష్ , లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక నేతల నిర్లక్ష్యం వల్లే ఎన్నికలు జరగడం లేదు



- ఎస్పీఎం పేపర్ మిల్లు కార్మికుల ఆవేదన.
- ఎన్నికలు లేకుండా నాలుగేళ్ల అగ్రిమెంట్.
- గుర్తింపు సంఘం ఎన్నికలు లేకపోవడంపై తీవ్ర అసంతృప్తి.

**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి ఆగస్టు 5** :కొమరం భీం. ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్. పట్టణంలో ఏకైక జీవన ఉపాధి జెకె మిల్లు సిర్పూర్‌లో జేకే ఎస్పీఎం పేపర్ మిల్లో మంగళవారం కార్మికుల సమావేశం నిర్వహించారు. 2018లో మిల్లు పునఃప్రారంభమైన తర్వాత ఇప్పటివరకు కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించకపోవడంపై కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మిక కమిటీ పేరిట నాలుగు సంవత్సరాలుగా అగ్రిమెంట్ కొనసాగుతుండటంతో కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తమైంది. క్యాంటీన్ సౌకర్యం లేకుండా పని చేయాల్సిన పరిస్థితి, 30 రోజుల సెలవుల్లో నాలుగు తొలగింపు, తక్కువ వేతనాలతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని కార్మికులు ఆరోపించారు. స్థానిక నేతలపై తీవ్ర విమర్శలు.గుర్తింపు సంఘం ఎన్నికలు చేపట్టడంలో స్థానిక రాజకీయ నాయకులు ఆసక్తి చూపడం లేదని కార్మికులు విమర్శించారు. ప్యాకేజీల కోసం కార్మిక హక్కులను తాకట్టు పెడుతున్నారు," అంటూ నాయకుల పై తీవ్ర ఆరోపణలు చేశారు.ప్రభుత్వం నుండి కోట్ల రూపాయల ప్రోత్సాహకాలు పొందుతున్న యాజమాన్యం, ఇతర రాష్ట్రాల కార్మికులకు అధిక వేతనాలు చెల్లిస్తూ, స్థానిక కార్మికులను నిర్లక్ష్యం చేయడం తగదని వారు పేర్కొన్నారు.సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం తప్పదన్న హెచ్చరిక.తమ హక్కుల కోసం అవసరమైతే పెద్ద ఎత్తున ఉద్యమాలకు దిగేందుకు సిద్ధమని కార్మికులు హెచ్చరించారు. కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికలు తక్షణమే నిర్వహించి, స్థానిక కార్మికులకు న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని, మిల్లు యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.

# కదిలి వచ్చిన జిల్లా యంత్రాంగం

## దినపత్రికలో వచ్చిన క్లిప్పింగ్ లకు ఆధారంగా పరిశీలనకు వచ్చిన జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్



- మార్కింగ్ పెట్టుట విషయాలు లబ్ధిదారులకు తెలియజేయలేని పంచాయతీ సెక్రెటరీ
- లబ్ధిదారులకు గృహ నిర్మాణాల గురించి వివరముగా తెలిపిన ప్రాజెక్ట్ డైరెక్టర్, ఎంపీడీవో,

**నేటి సాక్షి (భూమయ్య. ) మెదక్ జిల్లా. కొల్చారం :** కొల్చారం మండలంలోని వరిగుంతం గ్రామంలో ప్రభుత్వం పేదవాడికి ఇచ్చిన గృహ నిర్మాణంలో ప్రైవేట్ ఇంజనీర్ ఘరానా దోపిడీ అనే వార్త దినపత్రికలలో వచ్చిన క్లిప్పింగులను ఆధారంగా చేసుకుని మంగళవారం జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ (హౌ జింగ్) మాణిక్యం చౌహన్ వరిగుంతం గ్రామము లో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం పనులను పరిశీలించారు. ప్రాజెక్టు డైరెక్టర్ (హౌ జింగ్ ) మాణిక్యం చౌహన్ మాట్లాడుతూ వరిగుంతం గ్రామంలో25 ఇండ్లు మంజూరి అయినవి ఇందులో 19 గృహాలు వివిధ స్థాయిలో మొదలై ఉన్నాయి అని అన్నారు. మార్కింగ్ చేయడానికి మూడు మండలాలకు ఒక ఏఈ నియమించడం జరిగిందన్నారు. ఏ ఈ ఒక గ్రామంలో ఒకటి లేదా రెండు ఇండ్లకు మార్కింగ్ వేసి అట్టి మార్కింగ్ వివరాలు పంచాయతీ సెక్రెటరీ కి తెలియజేస్తారు పంచాయతీ సెక్రెటరీ లబ్ధిదారులు గృహాన్ని నిర్మించు కోవడానికి మాట్లాడుకున్న మేస్త్రీలతో ఉండి పంచాయతీ సెక్రెటరీ మార్కింగ్ వేయబడును. ప్రభుత్వం ఇచ్చే నిబంధనల ప్రకారంగా 400 ఫీట్లు వరకు లబ్ధిదారులు గృహాన్ని నిర్మించుకుంటే 500000 ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం ఇస్తుందన్నారు. లబ్ధిదారులు మార్కింగ్ విషయంలో గాని నిర్మించుకునే విషయంలో గాని అధికారులకు సహకరించాలని లబ్ధిదారులకు సూచనలు తెలిపారు. ఒక బెడ్ రూమ్, హాల్ ,కిచెన్ హాల్ నిర్మించుకొనుటకు ప్రభుత్వము ఐదు లక్షలు ఇస్తుందన్నారు. ప్రభుత్వం నియమించిన నిబంధనలకు లోబడి గృహాలు నిర్మించుకోవాలని లబ్ధిదారులకు తెలియజేశారు. జిల్లాలో ఇప్పటివరకు 5500 ఇండ్ల వరకు ఇందులో 1200 ఇండ్ల వరకు బిస్మెంట్ స్థాయి వరకు రావడం జరిగిందన్నారు. బిస్మెంట్ స్థాయి వరకు వర్క్ చేసుకుంటే వారి అకౌంట్లో 1,00,000 వేయడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 1100 మందికి వారి వారి ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు.ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే లబ్ధిదారులకు భీస్మెంటు వరకు నిర్మించుకుంటే ఒక లక్ష రూపాయలు, స్లాబ్ వేసిన వారికి రెండు లక్షల రూపాయలు, గోడలకు ఒకలక్ష రూపాయలు నిర్మాణం పూర్తి అయిన తర్వాత ఒక లక్ష రూపాయలు ఈ విధంగా లబ్ధిదారులకు బెన్ఫిషన్ ఉంటుందన్నారు లబ్ధిదారులు ఎవరితో కూడా పైరవీ చేయించుకోవద్దు అని తెలియజేశారు. ప్రభుత్వము ఇస్తున్న స్కీమును అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులను ప్రాజెక్టు డైరెక్టర్ (హౌసింగ్) కోరినారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉన్నిసా బేగం, ఏ ఈ సుష్మ, పంచాయతీ సెక్రెటరీ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్థిక సాయం

## అందించిన డాక్టర్ ప్రతిభ.భారతి డాక్టర్ చందన




**నేటి సాక్షి, నారాయణపేట. ఆగస్టు 5 :** నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో సీపర్ గా పని చేస్తున్న చిట్టెమ్మ చిట్టెమ్మ భర్త అకాల మరణం తో ఇబ్బంది పడుతున్న విషయాన్ని గ్రహించినా కోటకొండ ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది డాక్టర్ ప్రతిభా భారతి. డాక్టర్ చందన తోటి సిబ్బంది తమకు తోచిన సహాయాన్ని రూ, 15000 రూపాయలతో అందించి మీకు అండగా ఉంటామని భరోసాన్ని కల్పించారు. ఎన్నో సంవత్సరాలుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వీపర్ గా పని చేస్తూ ఇంటి కుటుంబ సభ్యురాలుగా కలిసిపోయిందని అలాంటి తన చిట్టెమ్మ భర్త నర్సింలు అనారోగ్యంతో అకాల మరణంతో ఇబ్బంది పడుతుంటే తమకు తోచినంత సహాయాన్ని అని అందించడం జరిగిందన్నారు.చిట్టెమ్మ అంటే తమ కుటుంబ సభ్యురాలిగా భావిస్తున్నామని అన్నారు. సూపర్వైజర్స్ ఫార్మసిస్ట్ లాబ్ టెక్నీషియన్ ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# తల్లిపాలు పిల్లలకు అమృతంతో సమానం

## రాయికల్ మున్సిపల్ మాజీ చైర్మన్ మోర హనుమండ్లు



**నేటిసాక్షి, రాయికల్ :** తల్లిపాల వారోత్సవాల సందర్భంగా స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ లో స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. దాదాపు 50 మంది బాలింతలు, గర్భిణీ స్త్రీలకు పండ్లు మరియు బ్రెడ్స్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో దయాబెటిక్ డిస్టిక్ కోఆర్డినేటర్ బత్తిని భూమయ్య, రాయికల్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రమాదేవి, సభ్యులు వాసం ప్రసాద్, వెంకట్ రెడ్డి ,ప్రసాద్, సుధ వేణి మురళి, సాంబారు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# అంబేడ్కర్ ఇంటర్నేషనల్ అవార్డుకు మాసూమ్ అలీ బేగ్ ఎంపిక



**నేటిసాక్షి, రాయికల్:** రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన సామాజిక వేత్త మాసూం అలీ బేగ్ టొలాస మెక్సికో (అమెరికా ) యూనివర్సిటీ 2025, -26 సంవత్సరానికి గాను అందించే అంబేద్కర్ ఇంటర్నేషనల్ అవార్డుకు ఎంపికైనట్లు తెలంగాణ కో ఆర్డినేటర్ కాయితి శంకర్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా చైతన్యానికి పాల్పడుతూ పేదల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్న మాసూం అలీ బేగ్ సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసారని శంకర్ వివరించారు. ఈ మేరకు మంగళవారం సంస్థ పంపిన నియామక పత్రాన్ని అందజేసారు. తనను ఇంటర్నేషనల్ అవార్డు రావడానికి సహకరించిన కాయితి శంకర్, ఆ సంస్థ కు మాసూం కృతజ్ఞతలు తెలిపారు.

# బాలునిపై పిచ్చికుక్క దాడి



**నేటి సాక్షి, మెట్ పల్లి :** పట్టణంలోని బోయవాడలో మంగళవారం పిచ్చికుక్క దాడిలో బాలునికి తీవ్ర గాయాలు అయ్యాయి. బంధువుల కథనం ప్రకారం బోయవాడలో నివసించే జెట్టి మహేందర్ – రవళి దంపతులకు మన్విత్ అనే మూడు సంవత్సరాల కుమారుడు ఉన్నాడు.మన్విత్ ఉదయం ఇంటి ముందు ఉండగా అక్కడికి వచ్చిన పిచ్చి కుక్క విచక్షణ రహితంగా మెడపై, గొంతు వద్ద దాడి చేసింది. దింతో బాలుడు కేకలు వేయగా ఇంట్లో ఉన్న తల్లి రవళి బాలుని అరుపులు విని బయటకు పరుగేత్తుకొని వచ్చి కుక్కను తరిమికొట్టింది. బాలునికి అయిన గాయల నుండి తీవ్ర రక్త స్రవం కావడంతో మెట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించి ప్రథమ చికిత్స చేసి మెరుగైన చికిత్స కోసం బాలున్ని నిజామాబాద్ ఆసుపత్రి కి తరలించారు. కాగా సాయంత్రం చైతన్య నగర్ లో ముగ్గురు పిల్లలపై కుక్కలు దాడి చేశాయి.

# బిడ్డ పుట్టిన గంటలోపు తల్లిపాలు పట్టించాలి

## డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ రవి




**నేటి సాక్షి మిర్యాలగూడ రూరల్ ఆగస్టు 5 :** బిడ్డ పుట్టిన గంటలోపు తల్లిపాలు పట్టించాలని అందువల్ల బిడ్డ కు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని ఆ దిశగా అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు ప్రజల కు అవగాహన కల్పించాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ రవి అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలం అవంతిపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ మమత ఆదేశాల మేరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలగపడప పీహెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మోయిద్ మాట్లాడుతూ గర్భిణీలందరూ హాస్పిటల్ లో ప్రసవాలు జరిగేలా చూడాలని, తల్లి బిడ్డ ఆరోగ్యం కోసం అందరం కలిసి పని చేయాలని తెలిపారు . ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధిక మాట్లాడుతూ గర్భిణీలందరూ అంగన్వాడి కేంద్రం లో అందించే పోషకాహారం తీసుకుంటూ ప్రసవించిన గంటలోపు బిడ్డకి ముర్రుపాలు పట్టాలని, అదేవిధంగా ఆరు నెలలు వచ్చిన తర్వాత తల్లిపాలు కొనసాగిస్తూ అనుబంధ పోషకాహారం పెట్టాలని, ఈ విధంగా బిడ్డకి రెండు సంవత్సరాలు వచ్చే వరకు తల్లి పాలు ఇవ్వాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ స్వరూప రాణి హెల్త్ సూపర్వైజర్ మంగమ్మ విజయ సరిత ఏ ఎం ఎం ఆశాలు అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు

# ప్రజల సమస్యలు పట్టించుకోని అధికారులు



- జిల్లా కేంద్రానికి ఆమడ దూరంలో ఉన్న అభివృద్ధికి నోచుకోని రాంపూర్ ఇంద్ర కాలనీ
- ప్రభుత్వానికి సిపిఎం జిల్లా కార్యదర్శి నరసమ్మ డిమాండ్

**నేటి సాక్షి (భూమయ్య)మెదక్ జిల్లా. కొల్చారం :** కొల్చారం మండలం రాంపూర్ లోని ఇంద్రా కాలనీలోని మురుగు కాలువల సమస్యలు పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి కె నర్సమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళ వారం ఇంద్రాకాలనీలో ప్రజా సమస్యల పై క్యాంపియన్ లో భాగంగా కొ ల్చారం మండలం, రాంపూర్ లోని ఇంద్రా కాలనీలో ప్రజా సమస్యల పై అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ ఇంద్ర కాలనీలో మొత్తం 10 గల్లీ లు ఉన్నాయి. ఇందులో కేవలం 4 కాలనీలలో మాత్రమే మురుగు నీటి కాలువలునిర్మంచలేదనారు. మురుగు కాలువలు లేక పోవడం తో వర్షం పడిన ,వర్షా కాలంలో నీరు అంతా ఇళ్లలోకి వస్తుందన్నారు. కాలనీ నీళ్లు అన్ని కలిసే పెద్ద మురుగు నీటి కాలువ మెన్ రోడ్డుకు దగ్గరగా నుండి ప్రైమరీ స్కూలు వరకు ఉందన్నారు. ఈ కాలువను గ్రామంలో ఉన్న యువకులు తమ సొంత డబ్బుల తో ఎన్నో సార్లు పొదలు కొట్టించినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. అయినా ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. మురికలువ నిర్మాణం చేయక పోవడం తో దోమలకు,పాములకు నివాసంగా మారిందన్నారు. దోమలు ఇళ్లలోకి రావడం తో పిల్లలకు, పెద్దలకు విష జ్వరాలు వస్తున్నాయన్నారు. కాలనీలో మొత్తం 60 ఇళ్లు ఉన్నాయి ఈ కాలనీలో ఉన్న ప్రజల కోసం ప్రభుత్వం పట్టించుకోదా అన్నారు. జిల్లా కేంద్రానికి దగ్గరలో ఉన్నా అభివృద్ధికి నోచుకోకుండా ఉ ఒదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా వెంటనే స్పందించి ఇంద్రా కాలనీ సమస్యలు పరిష్కరించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే ప్రజలను ఐక్యం చేసి పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించాలి

- డీజే లకు అనుమతి లేదు
- పేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్



**నేటిసాక్షి,నారాయణపేట, ఆగస్టు 5 :** గణేష్ ఉత్సవాలు, ఇతర మత పరమైన పండగల సందర్భంగా నారాయణపేట జిల్లా పరిధిలో డీజేలకు అనుమతి లేదని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ గారు ఉత్సవ కమిటీ సభ్యులకు తెలిపారు.గౌరవనీయ సుప్రీంకోర్టు ఆదేశం ప్రకారం నారాయణపేట జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ (లా అండ్ ఆర్డర్)లో భాగంగా మతపరమైన పండుగలు ఊరేగింపుల సమయంలో డిజె సౌండ్ సిస్టమ్స్/పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్ మరియు బాణసంచా వాడకం పెద్ద శబ్ద కాలుష్యం వచ్చే సిస్టంలను నారాయణపేట జిల్లా పరిధిలో నిషేధించబడిందని, భారతీయ నాగరికత సురక్ష సంహిత బన్స్ యూ/ఏస్ 163 (గతంలో 144 సీఆర్ పీసీ) ప్రకారం ఆర్డిఓ రామచందర్ ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం రోజు నారాయణపేట జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు, హిందూ మత పెద్దలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ గారు మాట్లాడుతూ... నారాయణపేట జిల్లా పరిధిలో అధిక శబ్దం వచ్చే డీజే సౌండ్ సిస్టంల వల్ల పెద్దవారికి ముఖ్యంగా వృద్ధులు, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న రోగులు, పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు, చిన్న పిల్లలకు, ప్రతి ఒక్కరి ఆరోగ్యానికి హానికరం కావడంతోపాటు శబ్ద కాలుష్య చట్టాల ఉ ల్లంఘన మరియు సంప్రదాయ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడానికి నారాయణపేట జిల్లాలో డీజే లను నిషేధిస్తున్నట్టు తెలిపారు. రాబోయే గణేష్ ఉత్సవాల సందర్భంగా మరియు ఇతర మతపరమైన పండుగలకు డీజేలకు అనుమతి లేదని ముందస్తు డీజేలను ఎవరు బుక్ చేసుకోరాదని, ఒక వేళ డీజే లను ఎవరైనా పెడితే సీజ్ చేసి మండపం యొక్క ఆర్గనైజర్స్ పై కేసు నమోదు చేసి, వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ గారు హెచ్చరించారు. డిజెల నిషేధానికి సంబంధించిన ఆర్డిఓ ఆర్డర్ కాపీలను ఉత్సవ కమిటీ సభ్యులకు అందించడం జరిగింది అని ఉత్సవాలలో డీజేలకు బదులుగా చిన్న సౌండ్ బాక్సులను, షేర్ బ్యాండ్, సన్నాయి, కోలాటం, చెక్కభజన మొదలైన నృత్య ప్రదర్శనలతో ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని ఎస్పీ గారు సూచించారు. పండుగలను సాంప్రదాయ బద్ధంగా జరుపుకునే విధంగా జిల్లా ప్రజలు ఉత్సవల కమిటీ ఆర్గనైజర్స్ యువతకు దిశ నిర్దేశం చేయాలని అలాగే జిల్లా పోలీస్ శాఖకు సహకరించాలని, రాష్ట్రంలో నారాయణపేట జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ గారు కోరారు. అనంతరం ఉత్సవాల ఆర్గనైజర్స్ యొక్క సలహాలు సూచనలు స్వీకరించి వాటిని అమలు చేస్తామని నారాయణపేట జిల్లాలో గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించడానికి అందరూ సహకరించాలని ఎస్పీ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రియాజ్ హూల్ హాక్, డిఎస్పి నల్లపు లింగయ్య, సీఐ లు శివ శంకర్, సైదులు, SI లు మరియు రఘువీర్ యాదవ్, గందే చంద్రకాంత్, నందు నమజీ, కన్న శివకుమార్, మురళి బట్టడ్, రఘురామయ్య గౌడ్ చెన్న రెడ్డి, ప్రవీణ్, శ్రవణ్, నారాయణపేట మరికల్ సర్కిల్ పరిధిలోని ఆర్గనైజర్స్ పాల్గొనడం జరిగింది

# అర్హులైన లబ్ధిదారులకు సీయం సహాయ నిధి

- సీయం సహాయ నిధి నుండి రూ. 13,52,443/- విలువ గల చెక్కులు పంపిణీ
- పంపిణీ చేసిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు




**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి, ఆగష్టు 05 :** బాపట్ల పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేయడానికి ఏర్పాటు చేశారు.ఇందులో భాగంగా బాపట్ల నియోజకవర్గం పిట్టలవానిపాలెం మండలంలో అర్హులైన 22 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ నిది సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన చెక్కులను లబ్ధిదారులకు అందజేసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ ఇది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ దృక్పథానికి నిదర్శనమని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజా సమస్యలు త్వరగతిన పరిష్కరిస్తూ, ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందిస్తుందని అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధిత కుటుంబాలకు, నిరుపేద కుటుంబాలకు సీయం సహాయ నిధి అందజేసి కూటమి ప్రభుత్వం వారికి ఆపదలో అండగానిలుస్తుందని అన్నారు.వైద్య ఖర్చులు భరించలేని కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మద్దతు ఇవ్వడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తామని,అర్హులైన మధ్యతరగతి పేద కుటుంబాలు సీయం సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగలరని ఈ సందర్భంగా తెలియజేశారు. మరింత మందికి ఈ సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ వనమహోత్సవం లో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి



**నేటి సాక్షి ఉప్పల్ ఆగస్టు 6 :**నాచారం డివిజన్ లో నాచారం టు మల్లాపూర్ ప్రధాన రహదారిలో మొక్కలు నాటిన పరమేశ్వర్ రెడ్డి మాజీ సైనికులు ఆధ్వర్యంలో వన్ మహోత్సవం పాల్గొని ప్రతి ఇంటికి ఒక మొక్కను నాటి పర్యావరణ కాపాడాలన్న పరమేశ్వర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బండారం శ్రీకాంత్ గౌడ్, జి. కృష్ణ రెడ్డి, వి. ప్రకాష్ రెడ్డి,హెచ్. ఆర్. మోహన్, ఎం. రామ్ రెడ్డి, మామిడాల సంతోష్ రెడ్డి, బండారి రఘు, బద్రేయా, మామిడల్ల రాజీ రెడ్డి, రమేష్ గౌడ్, నుతులకంటి రాజు, మేతు శ్రీనివాస్ రెడ్డి, జి. క్రాంతి కుమార్, మొహమ్మద్ అజీమ్ వి శ్రీమంత్ గౌడ్, ఎన్. సునిల్ రెడ్డి, యూసుఫ్, ప్రవీణ్ గౌడ్, శ్రీకాంత్, పూర్ణిమ, విజయమ్మ, పాల్గొన్నారు.

# స్వంత ఇంటి కళ సాకారం వేళ

## తాజామాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్



**నేటి సాక్షి (భూమయ్య) మెదక్ జిల్లా .మెదక్ :** నిర్మిస్తున్న 30 ఇందిరమ్మ ఇళ్లు లబ్దిదారులతో కలిసి నిర్మాణ పనులను పరిశీలించిన, తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్, ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల తర్వాత, ప్రతి పేదవాడి స్వంత ఇంటి కళ నెరవేరుతున్న సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తూ, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి కి స్థానిక తాజా మాజీ సర్పంచ్ లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సెక్రెటరీ కృష్ణ. గ్రామ శాఖ అధ్యక్షులు మొజాంబిల్. కమిటీ సభ్యుడు శివరాజయ్య. సీనియర్ నాయకుడు ఆకుల స్వామి. తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కలెక్టర్‌కు సన్మానం

## చేసిన కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ నియోజక వర్గ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి ఆగస్టు 5 :**ఈ రోజు సంపూర్ణత అభియాన్ లో.ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన సంపూర్ణత అభియాన్ కార్యక్రమం నిర్వహణలో భాగంగా కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా అత్యుత్తమంగా నిలిచి. శనివారం రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని రాజ్ భవన్ లో గల దర్బార్ మందిరంలో సంపూర్ణత అభియాన్ లో అత్యుత్తమ సేవలు అందించిన కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా తరఫున జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా పురస్కారం పొందిన సందర్భంగా ఈరోజు కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి జిల్లా కలెక్టర్. సన్మానం చేసారు ఈ కార్యక్రమం లొ వారి వెంట స్థానిక నాయకులు మాజీ జెడ్పిటిసి దుర్గం సోమన్న MD నిజాం.జిల్లా గౌడ్ సంఘం అధ్యక్షులు సుదర్శన్ గౌడ్.గుగులోత్ రవి నాయక్ సినియార్ జిల్లా మహిల నాయకురాలు ఇరుకుల మంగ గాజుల జక్కన్న.దీపక్ ముండే విశ్వనాధ్ రాజేష్ తిరుపతి మురళి .వినోద్ వెంకటేష్ .బాలకిష్ణ సంతోష్ .తాహిర్ హుస్సేన్ తధితరులు పాల్గొన్నారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# రేవంత్ రాజకీయ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారు

- తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి హరీష్ రావు పి పి టి ప్రెజెంటేషన్
- సహచర ఎమ్మెల్యేల తో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




**నేటి సాక్షి ఉప్పల్ ఆగస్టు 5 :** రేవంత్ పాలన గాలికొదిలేశారు విద్యార్థులు రోడ్డెక్కి ధర్నాలు చేస్తున్నారు వాస్తవాలు లేకుండా వండి వార్చిన రిపోర్ట్ బయటపెట్టారు బిల్లు కావాలంటే 10-12 శాతం కమీషన్లు కావాలి బీజేపీ, కాంగ్రెస్‌లు కలిసి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు గోదావరి నదిపై పోలవరం ప్రాజెక్టు 3 సార్లు కుప్పకూలింది పోలవరంపై ఎన్డీఎస్ఎ ఎందుకు వెళ్లలేదుమేడిగడ్డలో చిన్న ఘటన జరగగానే ఎన్ డి ఎస్ ఏ వచ్చింది మాకు నోటీసులు రాకముందే మీడియాకు లీకులు ఇస్తున్నారు కుట్ర పూరితంగానే కమిషన్ విచారణ జరిగినట్లు కనిపిస్తోందిఅసెంబ్లీలో 665 పేజీల రిపోర్ట్ పెడితే ప్రభుత్వాన్ని నిలదీస్తాం వాస్తవాలను ప్రజల ముందుంచుతాం హరీష్‌రావు 665 పేజీల నివేదికలో నచ్చిన అంశాలపై బయటపెట్టారు ఒక వైపే చూసి, విని, నిలబడి ఇచ్చిన రిపోర్ట్ ఇది.ఇది బేస్‌లెస్ రిపోర్ట్ దేశంలో ఎన్నో కమిషన్లు వేశారు న్యాయస్థానాల ముందు నిలబడవు

గతంలోనూ ఎంతో మంది రాజకీయ నేతలపై కమిషన్లు వేశారు సీఎం రేవంత్ వరుస సీరియళ్లు నడుపుతున్నారు కేసీఆర్‌ను హింసించాలన్నదే రేవంత్ ఉద్దేశం కాంగ్రెస్ హయాంలో తమ్మిడిహట్టి దగ్గర దమ్మెడు మట్టి ఎందుకు వేయలేదుతమ్మిడిహట్టి దగ్గర నీటి లభ్యత లేదుజీవ సంపద ఉంది, మహారాష్ట్ర నుంచి అభ్యంతరాలు ఉన్నాయిఅందుకే అక్కడ ప్రాజెక్ట్ కట్టలేదు కన్నేపల్లి దగ్గర మోటార్లు ఆన్ చేయాలని బీఆర్ఎస్ నేతలు ధర్నా చేశారురెండేళ్ల నుంచి ఎందుకు తట్టెడు మట్టి ఎత్తలేదు కేసీఆర్ మహారాష్ట్రలో చారిత్రాత్మక ఒప్పందం చేసుకున్నారు

### కేసీఆర్ ఒకేసారి మూడు అగ్రిమెంట్లు చేశారు - హరీష్‌రావు

152 మీటర్లకు అగ్రిమెంట్ చేస్తే ఎలా తగ్గిస్తారని ఉత్తమ్ అన్నారు ఇంకా గంట 40 నిమిషాలు బేగంపేట ఎయిర్‌పోర్టులో ఉంటా 152 మీటర్లకు ఒప్పుకున్నట్టు ఉత్తమ్ అగ్రిమెంట్ పత్రం తీసుకొస్తే. ఇక్కడి నుంచి రాజ్‌భవన్‌కు వెళ్లి రాజీనామా చేస్తానని కేసీఆర్ సవాల్ విసిరారుఒక్క ఏడాదిలోనే 24 గంటల కరెంటు ఇచ్చారు మిషన్ కాకతీయతో చెరువులను పునఃరుద్దరించారు పెండింగ్ ప్రాజెక్టలను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చాం నువ్వు వచ్చినంక ఒక్క కాలువ తవ్విన, ఒక్క ఎకరానికి నీళ్లు ఇచ్చావా రెండేళ్లలో ఢిల్లీకి కమీషన్ల మూటలు తీసుకెళ్లావు వచ్చే రెండేళ్లలో కూడా రేవంత్‌రెడ్డి చేసేదేమీలేదుఢిల్లీకి కమీషన్ల మూటాలు తీసుకెళ్లారు తప్ప చేసిందేమీ లేదు కాటన్ బ్యారేజీ కట్టినా కమిషన్ వేసి వేధించారు అయినా కాటన్ గోదావరి ప్రజల గుండెల్లో నిలిచి ఉన్నారు కేసీఆర్‌కు కూడా తెలంగాణ ప్రజల గుండెల్లో దేవుడిలా నిలిచిపోతారు కాళేశ్వరం ముమ్మాటికీ వర ప్రదాయినే, రేవంత్‌కు కూడా తెలుసు కాళేశ్వరం కూలిందన్నోడు గంధమల్లకు కొబ్బరికాయ ఎట్ల కొడుతాడు మల్లన్నసాగర్ నుంచి మూసీకి నీళ్లు తీసుకొస్తానని చెబుతున్నాడు కేసీఆర్ చేసింది వందేళ్ల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని కాళేశ్వరం నిర్మాణం ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సత్యహరిశ్చంద్రుడికి తమ్ముడి లెక్క మాట్లాడుతున్నారు ప్రాణహిత-చేవెళ్లలో పెట్టిన ఖర్చు రూ. 3,700 కోట్లు మాత్రమే రూ. 11 వేల కోట్లు ఖర్చు చేశామని ఉత్తమ్ చెబుతున్నాడు మొబిలైజేషన్ అడ్వాన్లు పేరుమీద రూ. 2 వేల కోట్లు దొబ్బారు.

# కూటమి ప్రభుత్వంలో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి

- అర్హులందరికీ పథకాలు అందేలా అధికారులు చూడాలి
- విద్యార్థులకు సైకిళ్లు, దివ్యాంగులకు త్రిచక్ర వాహనాల పంపిణీ
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్




**నేటి సాక్షి,బాపట్ల జిల్లా ప్రతినిధి (అద్దంకి) ఆగష్టు 05 :** అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులతో పాటు కూటమి నేతలు కూడా బాధ్యత తీసుకోవాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. బాపట్ల జిల్లా కొరిశపాడులో మంగళవారం నాడు మంత్రి గొట్టిపాటి పర్యటించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని దండు రామకృష్ణారెడ్డి ఉన్నత పాఠశాలలోని 56 మంది విద్యార్థిని, విద్యార్థులకు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేశారు. పాఠశాలకు విద్యార్థులు ఉత్సాహంగా రావడానికి సైకిళ్లు ఎంతగానో ఉపయోగ పడతాయని అన్నారు. పాఠశాలల్లో డ్రాప్ ఔట్స్ శాతం లేకుండా విద్యార్థులు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల హాజరు శాతం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. అద్దంకి నియోజకవర్గంలోని విద్యార్థులందరికీ సైకిళ్లు పంపిణీ చేయడం లక్ష్యంగా నిర్ణయించుకున్నామని చెప్పారు. సైకిళ్లు పంపిణీ చేయడానికి అవసరమైన నిధులను సేమ్కర్ప్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ ప్రతినిధులు తమ సీఎస్ఆర్ నిధుల నుంచి వెచ్చించి ఇచ్చారని తెలిపారు. విద్యార్థులకు సైకిళ్లు అందజేయడంలో వారు చూపిన చొరవను మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అభినందించారు. పాఠశాలలో చదువుకునే 6 నుండి 10వ తరగతి విద్యార్థిని విద్యార్థుల రాజకీయాలతో సంబంధం లేకుండా విద్యార్థులకు నాణ్యమైన వాటినే సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు. తల్లికి వందనం పథకం క్రింద ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ 13 వేల రూపాయల వంతున తల్లుల ఖాతాలకు జమ చేయడం జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య క్రమంగా పెరుగుతుండటం శుభ పరిణామమని స్పష్టం చేశారు. డిసెంబర్ నాటికి మొత్తం 10,000 సైకిళ్లను అద్దంకి నియోజకవర్గంలోని విద్యార్థినీ, విద్యార్థులకు అందజేస్తామని హామీ ఇచ్చారు. తల్లికి వందనం, గ్యాస్ పథకాలనూ అమలు చేస్తున్నామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క వితంతు పెన్షన్ కూడా ఇవ్వలేదని మంత్రి గొట్టిపాటి ఆరోపించారు. కూటమి వచ్చిన వెంటనే సుమారు 1.10 లక్షల వితంతు పెన్షన్లను అర్హులకు అందించామన్నారు.ముందుగా రూ.1.66 కోట్లతో నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ప్రారంభించారు. ఈ ఆస్పత్రి నిర్మాణంతో పేదలకు వైద్యం మరింత అందుబాటులోకి వస్తుందన్నారు. అనంతరం అంబేద్కర్ నగర్ లో ఎన్టీఆర్ సుజల స్రవంతి వాటర్ ప్లాంట్ ను మంత్రి ప్రారంభించారు. జగజ్జీవన్ రావు కాలనీలో రూ.31 లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్లను కూడా మంత్రి ప్రారంభించారు.

### సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికీ తెలుగుదేశం

కొరిశపాడులో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి గొట్టిపాటి., సంక్షేమ పథకాల అమలుతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను కూడా వేగవంతం చేశామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాజకీయాలకు అతీతంగా రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని మంత్రి గొట్టిపాటి వివరించారు. కూటమి ప్రభుత్వంలో పథకాల అమలు జరుగుతున్న తీరును ప్రజలను అడిగి మంత్రి తెలుసుకున్నారు. అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అందే విధంగా అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. కొరిశపాడులో 15 మంది దివ్యాంగులకు మోటర్ ట్రై సైకిళ్లను మంత్రి గొట్టిపాటి ఈ సందర్భంగా పంపిణీ చేశారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలో ఇప్పటికి 110 మంది దివ్యాంగులకు వాహనాలను ఉచితంగా అందించామన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ., కొరిశపాడు ప్రజలు మరో 20, 30 ఏళు వెనుతిరిగి చూడకుండా గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఇప్పటికే రూ.50 లక్షలతో ఎస్సీ కాలనీలో రోడ్లు, సైడ్ డ్రైన్లు వేయడంతోపాటు గ్రామంలో 150 విద్యుత్ స్తంభాలను వేశామన్నారు. కొరిశపాడు గ్రామంలో డొంక రోడ్లను కూడా అభివృద్ధి చేశామని తెలిపారు. అన్నదాతలకు ఇబ్బంది లేకుండా పొలాలకు వెళ్లే రోడ్లను కూడా అభివృద్ధి చేసినట్లు మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. కార్యక్రమంలో అధికారులతో పాటు స్థానిక కూటమి నేతలు పాల్గొన్నారు.

# అన్నదాతల అభ్యున్నతే ఎమ్మెల్యే ఏలూరి లక్ష్యం

- పర్చూరులో బర్లీ కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గుంజి వెంకటరావు



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి (పర్చూరు) ఆగస్టు 05 :** అన్నదాతల అభ్యున్నతే లక్ష్యంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు విశేష కృషి చేస్తున్నారని, పొగాకు రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వాన్ని ఒప్పించి మార్క్ ఫెడ్ ద్వారా బర్లీ కొనుగోలు చేస్తున్నట్లు పర్చూరు వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ గుంజి వెంకటరావు అన్నారు. మంగళవారం పర్చూరు మార్కెట్ యార్డులో యద్దనపూడి మండలానికి సంబంధించి రైతుల బర్లీ పొగాకు కొనుగోలు చేసేందుకు ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆ మండల నేతలతో కలిసి ప్రారంభించారు. తొలుత రిబ్బన్ కట్ చేసి కొబ్బరికాయ కొట్టి కొనుగోలు ప్రారంభించారు ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమం అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. రైతులు ఇబ్బందులను గమనించిన ఎమ్మెల్యే ఏలూరి పొగాకు బోర్డు పరిధిలో లేని బర్లీ పొగాకును కొనుగోలు చేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు, వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు లను ఒప్పించి ప్రభుత్వమే బర్లీ కొనుగోలు చేసేలా విశేష కృషి చేసిన రైతు బాంధవుడు ఎమ్మెల్యే ఏలూరి అన్నారు. దేశ చరిత్రలో ఎన్నడూ ఎక్కడా లేని సంచలన నిర్ణయాన్ని కూటమి ప్రభుత్వం తీసుకుందన్నారు. ఎమ్మెల్యే ఏలూరి చేపట్టిన మహా యజ్ఞం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. రైతులందరూ సమయమనం పాటించి పంట ఉత్పత్తులను విక్రయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యద్దనపూడి మండలం అధ్యక్షుడు రంగయ్య చౌదరి, నాయకులు సీతయ్య, తారక రామారావు, సుధీర్, వాసు, రాము చంద్రశేఖర్ నాగబాబు తదితరులున్నారు.

# పారిశుద్ధంపై దృష్టి సారించాలి

## ఎంపీడీవో రఫీక్ ఉన్నిసా



**మెదక్ జిల్లా. కొల్చారం .నేటి సాక్షి (భూమయ్య) :** గ్రామాలలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో రఫీక్ ఉన్నిసా పంచాయతీ కార్యదర్శికి సూచించారు. మంగళవారం నాడు మండల పరిధిలోని వరిగుంతం గ్రామంలో శానిటేషన్ పనులను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ప్రతి గ్రామంలో డ్రై డే ఫ్రైడే తో పాటు నాలుగు రోజులపాటు పారిశుద్ధ పనులపై దృష్టి సారించాలన్నారు. మురికి కాలువలు వెంబడి ఫాగింగ్ నిర్వహించాలన్నారు. మురికి కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలన్నారు. వాటర్ ట్యాంకులు శుభ్రపరిచి బ్లీచింగ్ పౌడర్ వేయాలన్నారు. గ్రామాలలో నీటి తొట్టిలలో నీరు నిల్వకు ఉండకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు

# రఘునందన్ రావు సహకారంతో సోలార్ సెంటర్ లైటింగ్



**మెదక్ జిల్లా. కొల్చారం. నేటి సాక్షి (భూమయ్య) :** ఈరోజు కొల్చారం మండలం చిన్నఘనపూర్ గ్రామంలో నడివీధుల వద్ద మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు గారి సహకారంతో సోలార్ సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది,ఇంతకుముందు ఉన్న ఎంపీ ల లాగ కాకుండా రఘునందన్ రావు గారు ఒక మాట చెబుతుండేవాడు మోచేతిలో బలం ఉంటే మొండి కొడవలి కూడా తెగుతుంది అన్న విదంగా నిజంగా నాయకుడిలో ధైర్యం ఉంటే ఎక్కడినుండి అయినా నిధులు రాబట్టి గ్రామాలను అభివృద్ధి చేస్తాడు అనే దాంట్లో భాగమే ఈ సోలార్ లైటింగ్ ఏర్పాటు ఇట్టి సోలార్ సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయించినందుకు ఎంపీ రఘునందన్ రావు గారికి మా చిన్నఘనపూర్ గ్రామస్తులు అందరి తరపున ప్రత్యేక ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఘన్పూర్ హరీష్ మండల ప్రధాన కార్యదర్శి పల్లె రవికాంత్ చిన్న ఘనపూర్ బూత్ అధ్యక్షులు మంద మహేష్, నాయకోటీ గోవర్ధన్ జిల్లా నాయకులు అంజగౌడ్ మరియు యువమోర్చా నాయకులు కొత్త కిరణ్ మరియు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# క్యాపిటల్ అమరావతి రాయల్స్ టీం జెర్సీ ఆవిష్కరణ



**నేటి సాక్షి బాపట్ల జిల్లా ప్రతినిధి,(చీరాల) ఆగష్టు 05 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈనెల 8వ తేదీ నుండి వైజాగ్ లో జరగబోయే ఆంధ్రా ప్రీమియర్ లీగ్ - 2025 లో క్యాపిటల్ అమరావతి రాయల్ టీం నూతనంగా ఏర్పాటు చేయడం ఆంధ్ర రాష్ట్రానికి ఒక శుభ పరిమాణం అని మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. ఈ నెల 8వ తారీఖు నుండి వైజాగ్ లో మొదలు కాబోయే క్రికెట్ మ్యాచ్ లలో పాల్గొనే మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ యాజమాన్యం లోని నూతన ఫ్రాంచైజీ క్యాపిటల్ అమరావతి రాయల్స్ టీం యొక్క జెర్సీ ఆవిష్కరణ కార్యక్రమం వేటపాలెం మండలం పరిధిలోని సెంటెన్స్ ఇంజనీరింగ్ కాలేజ్ ప్రాంగణం నందు విద్యార్థుల కోలాహలం మధ్య జట్టు కెప్టెన్ & జాతీయ క్రికెట్టు జట్టు నందు ప్రాతినిధ్యం వహించిన హనుమా విహారి మరియు కళాశాల చైర్మన్, మాజీ మంత్రివర్యులు వనమా వెంకటేశ్వరరావు సమక్షంలో జరిగినది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీం కెప్టెన్ హనుమా విహారి జట్టు జెర్సీ & లోగో ఆవిష్కరణ చేశారు.త్వరలో జరగబోవు పోటీలలో తమ జట్టును మద్దతు కోరుతున్నారు.అనంతరం విద్యార్థులతో ముఖాముఖి సంభాషించి తన అనుభవాలు పంచుకున్నారు.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ వనమా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ క్రీడల ప్రోత్సాహం కొరకు ఫ్రాంచైజీ ఏర్పాటు చేసిన మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ కి అభినందనలు తెలుపుతూ, టీంనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీం కోచ్ అబ్రహం,టీం మేనేజర్ హర్షవర్ధన్, ఫ్రాంచీజీ సీఈవో యశ్వంత్, కళాశాల సెక్రటరీ శ్రీ వనమా రామక్రిష్ణ, కరెస్పాండెంట్ లక్ష్మణరావు, మేనేజర్ రమణమూర్తి, పీడీ అన్నం శ్రీనివాసరావు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# సంతోషంగా శేష జీవితం గడపాలి

ఆత్మీయ వీడుకోలు సమావేశానికి ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

- మచ్చ లేని ఎస్సై మహమ్మద్ గౌస్
- పోలీస్ వ్యవస్థ కు చేసిన సేవలు మరువలేనివి
- మెదక్ డి ఎస్పీ ప్రసన్న కుమార్





**నేటి సాక్షి (భూమయ్య) మెదక్ జిల్లా .కొల్చారం :** సుదీర్ఘకాలం పోలీసు వ్యవస్థకు సేవలందించి ప్రజా ప్రతినిధుల మన్ననలు పొంది పదవీ విరమణ పొందుతున్న కొల్చారం ఏ స్సై మహ్మద్ గౌస్ ని నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి అభినందించారు. మండల కేంద్రం కొల్చారం లోని బాబా గార్డెన్ లో మంగళవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడుకోలు సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేశారు, విశిష్ట అతితిగా డి.ఎస్.పి ప్రసన్నకుమార్ లు హాజరై పదవీ విరమణ చేసిన మహ్మద్ గౌస్ దంపతులను నర్సాపూర్ శాసనసభ్యులు సునీతా లక్ష్మా రెడ్డి పూలమాల శాలువా తో సత్కరించి అభినందించారు. వక్తలు మాట్లాడుతూ ఎలాంటి రీమార్కులు లేకుండా సర్వీసును పూర్తి చేసి పదవీ విరమణ పొందడం అభినంద నీయమని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతా లక్ష్మా రెడ్డి, డి ఎస్పీ ప్రసన్న కుమార్ లు మాట్లాడుతూ పోలీసు వ్యవస్థకు చేసిన సేవలు మరువలేనివని, పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ సంతోషంగా జీవించాలని తెలియజేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో 1983 వ సంవత్సరంలో మహ్మద్ గౌస్ పోలీసు కానిస్టేబుల్ గా జిల్లా పోలీసు వ్యవస్థలోకి అడుగుపెట్టి 42 సంవత్సరాల పాటు పోలీసు వ్యవస్థకు సేవలు అందించారు. మహ్మద్ గౌస్ 2014 లో ఎసై గా ప్రమోషన్ పొంది ఉమ్మడి జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ లో ఎస్ హెచ్ ఓ గా బాధ్యతలు నిర్వహించారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సేవలంధించి ప్రజల మన్ననలను పొందిన ఎస్సైఎలాంటి మచ్చ లేకుండా పదవి విరమణ పొందారు. శాంతి భద్రతల పరిరక్షణలో తన వంతు పాత్రను పోషించడం ముఖ్యంగా తన సర్వీసు మొత్తాన్ని ఎలాంటి రిమార్కు లు లేకుండా పూర్తి చేసినందుకుగాను ప్రభుత్వం గుర్తించి సేవ, ఉత్తమ సేవా పథకాలతో గౌరవించింది. ఎస్సై మహ్మద్ గౌస్ ని చివరగా డి ఎస్పీ, రూరల్ సిఐ రాజశేఖర్ రెడ్డి మరియు సిబ్బంది కరతాల ధ్వనులతో అభినందనలు తెలియజేసి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో, ఎస్ బి.సి ఐ. సందీప్ రెడ్డి ,నూతన ఎస్సై మహమ్మద్ మొహీనోదిన్ , టేక్మాల్ ఎస్సై రాజేష్.తహసీల్దార్ శ్రీనివాస్ చారి, ఎంపీడీవో రఫిక్ ఉ న్నిసా, ఏఈ మహమూద్ అలీ, పోలీస్ సిబ్బంది. ఏఎస్ఐ లక్ష్మీరెడ్డి. మహేష్. అశోక్. శంకర్ నాయక్. సాయిబాబా. కృష్ణ. రాజ్ కుమార్. డ్యానేయల్. ఆంజనేయులు. మల్లేశం. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, మల్లేశం గౌడ్, బిజెపి మండల అధ్యక్షుడు. పంతులు హరీష్, డీసీఎం ఎస్ వైస్ చైర్మన్ అరిగే రమేష్ కుమార్,ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు పుర్రె ప్రభాకర్, మాజీ జెడ్పిటిసి మేఘమాల సంతోష్, సిడిసి మాజీ చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ వైఎస్ ఎంపిపి అల్లు మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ ఉమా రాజా గౌడ్, గజిని వెంకట్ గౌడ్ ,చిలిపి చిలిపి చెడ్ మాజీ సర్పంచ్ బెస్త లక్ష్మణ్,పిఎసిఎస్ చైర్మన్ నాగురి మనోహర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవన్నగారి శేఖర్, యెల్లుగారి శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి. గోవర్ధన్. . మాజీ సర్పంచ్ గడ్డమీది నాగరాణి నర్సిములు. టిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ చిట్యాల యాదయ్య. ఐకాన్ డైనమిక్ రవితేజ రెడ్డి. ఆంజనేయులు. సోమ నర్సింలు. పాంద్ర వెంకటేశం. చెన్నయ్య. చిన్న రాములు. భాస్కర్. సంతోష్ కుమార్. యాదగిరి,జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పై సస్పెన్షన్ ఎత్తివేయాలి



పిడిఎస్ యూ - పి వై ఎల్

**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 5 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండలంలోని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఉమైె ఆస్రా ,పిటి తులసి దాస్ లపై సస్పెన్షన్ ఎత్తివేసి, వెంటనే విధుల్లోకి తీసుకోవాలని (పి.డి.ఎస్.యు )జిల్లా అధ్యక్షుడు ఎస్.సాయికుమార్ (పి.వై.ఎల్ ) జిల్లా నాయకులు బి.కృష్ణ అన్నారు. నారాయణపేట జిల్లా, ధన్వాడ మండలం లోని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్,పిటి లపై సస్పెన్షన్ ఎత్తివేసి, వెంటనే విధుల్లోకి తీసుకోవాలని " కలెక్టరేట్ లో (ఏవో) జయసుధ గారికి. విద్య అధికారి (డిఇఓ) గోవిందరాజులు గారికి.( పి.డి.ఎస్.యు) (పి.వై.ఎల్ ) సంఘాల ఆధ్వర్యం లో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధన్వాడ మండలంలోని కేజీబీవీ టైపు 4 బాలికల వసతిగృహము లో వాటర్ సమస్య ఉండడంతో విద్యార్థులు రోడ్డుపై రాస్తారోకో చేశారు.అయినా ఈ సమస్య మోడల్ స్కూల్ కి సంబంధమే లేదు అట్లాంటిది వారిపై క్రమశిక్షణ రాయిత్యం కింద ఎట్లా సస్పెండ్ చేస్తారు.సమస్య కేజీబీవీ టైపు 4 బాలికల హాస్టల్స్ సంబంధించినది.సమస్య ఉన్నది నిజం విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నది నిజం.ఈ విషయం తెలిసి కూడా పై అధికారులు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించకుండా,క్రమశిక్షణ రాయిత్యం కింద మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఉమైె ఆస్రా ,పిటి తులసి దాస్ లను సస్పెండ్ చేయడం సరైనది కాదు.వెంటనే వారిపై సస్పెన్షన్ ఎత్తివేసి, వాళ్లను వీధులో కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో (పి.డి.ఎస్.యు) జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్,జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్, జిల్లా కోశాధికారి మహేష్,జిల్లా నాయకులు సురేష్,మహిపాల్ తదిదారులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వ నిధులతోనే

బిజెపి నాయకుల ఇంటింట ప్రచారం



**నేటి సాక్షి ప్రతినిధి జోగులాంబ గద్వాల (కేటి దొడ్డి) :** రాష్ట్రపార్టీ ఆదేశాలమేరకు పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మ గారు సూచన మేరకు జోగులాంబ గద్వాల జిల్లా కేటిదొడ్డి మండల అధ్యక్షుడు జి శ్రీపాద రెడ్డి బూత్ అధ్యక్షుడు వీరేష్ కేటి దొడ్డి గ్రామంలో ఇంటింటికీ బిజెపి అభివృద్ధి పథకాలను వివరించడం జరిగింది మహా సంపర్క్ అభియాన్ లో భాగంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలు గా బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలో సాధించిన విజయాలు ఘనతలపై చారిత్రక నిర్ణయాలు తీసుకోవడం జరిగింది అందులో భాగంగా ఆర్టికల్ 370, ట్రిపుల్ తలాక్,రామ మందిరం, స్టజికల్ స్ట్రైక్, ఆపరేషన్ సింధూర్, కరోనా వ్యాక్సిన్, ఉచిత బియ్యం, సిసి రోడ్, డ్రైనేజీలు, టాయిలెట్స్, అంగన్వాడికి ఇచ్చే నిధులు, ముద్ర లోన్స్, విశ్వకర్మ లోన్స్, రైతు వేదికలు, వైకుంఠధామాలు, పల్లె ప్రకృతి వనాలు, పీఎం కిసాన్, దేశ భద్రత విషయంలో రాజీలేని,పోరాటం అలాగే కేంద్రం ప్రభుత్వం చేసే పనిలో వివరించి పూర్తిగా ప్రజలకు తెలిపిన జరిగింది కాంగ్రెస్ మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలకు మభ్య పెట్టాలని చూస్తుంది ఏ పథకం అమలు కావడం లేదు స్థానిక ఎన్నికలు కాంగ్రెస్కు బుద్ధి చెప్పాలని అలాగే స్థానిక బిజెపి అభ్యర్థులను జడ్పిటిసి ఎంపిటిసి గెలిపించాలని ఓటర్లను అడగడం జరిగింది.మూడు రోజులు బూత్ అధ్యక్షులు, మండల నాయకులు ,జిల్లా, నాయకులు రాష్ట్ర నాయకులు, ప్రతి ఒక్కరూ పోలింగ్ బూత్ ఎంచుకొని 100 ఇండ్లు తగ్గకుండా గృహ మహా సంపర్క్ అభియాన్ భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వాలు పథకాలు వివరించి అలాగే ,కాంగ్రెస్ వైఫల్యాల ఎండగాడుతూ ,బిఆర్ఎస్ అవినీతి గురించి, ప్రజలకు చెప్పి స్థానిక సంస్థలు బిజెపి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ లైన్మెన్ అన్మి రెడ్డి,సీనియర్ నాయకులు ఎర్ర భీమిరెడ్డి, సూర్యకాంతరెడ్డి, చింతలకుంట సాయన్న, ఓబిసి రాముడు, మైలగడ్డ రాములు, కేటి దొడ్డి భూత్ అధ్యక్షుడు వీరేశ్, వాచ్చా నాయక్, ఈరన్న, ఎస్సీ మోర్చ ముని, అంజి ,కొండన్న కృష్ణ కాంత్, తదితరులు పాల్గొన్నారు...

# హనీఫ్ బాయ్ ని పరామర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే

ఎమ్మెల్యే బండారి, కార్పొరేటర్ బన్నాల



**నేటి సాక్షి ఉప్పల్ ఆగస్టు 5 :** చిల్కానగర్ డివిజన్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి హనీఫ్ స్వల్ప అనారోగ్యంతో ఆంధ్ర మేళ సభ హాస్పిటల్లో అడ్మిట్ అయి చికిత్స నిమిత్తం డిశ్చార్జ్ అయిన ఎండీ హనీఫ్ బాయ్ ని ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి వారి నివాసానికి వెళ్లి వారిని పరామర్శించడం జరిగింది, అనంతరం వారితో మాట్లాడుతూ ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాల్సిందిగా తెలుపుతూ హాస్పటల్ కి ఆయన ఖర్చులు అన్నిటిని సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వచ్చేటట్టు ఏర్పాటు చేస్తానని, అదే విధంగా తనకి ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న తనను సంప్రదించాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఏదుల్లా కొండల్ రెడ్డి, ఎండి మహమూద్,ఎండి షఫీ, ఎండి గౌస్, అబ్బో బాయ్, కోకొండ జగన్, బాలేందర్, రామాంజనేయులు, జిల్లాల ప్రవీణ్, నర్సింగ్ నేత, రవీందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# వాహన పత్రాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ శివకుమార్



**నేటి సాక్షి ప్రతినిధి, బాపట్ల జిల్లా (చందోలు) ఆగష్టు 05 :** చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని రెడ్డిపాలెం టోల్ ప్లాజా వద్ద ఎస్సై శివకుమార్ మంగళవారం సాయంత్రం వాహన తనిఖీలు చేపట్టారు.వాహన పత్రాలను తనిఖీ చేసి, వాహన పత్రాలు సరిగా లేని వాహనాలకు అపరాధ రుసుము విధించారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. చట్టాలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు..

# మరికల్ తాసిల్దార్ కు ఘన సన్మానం



**నేటిసాక్షి నారాయణపేట, ఆగస్టు 5 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండలానికి ఎన్నో సేవలు అందింస్తున్న మరికల్ మండల తహసీల్దార్ రాంకోటి గారి జన్మదిన సందర్భంగా పూల మొక్కలను మంగళవారం అందజేసి మాజీ మరికల్ యువక మండలి అధ్యక్షులు పోలేమునీ రవి కిరణ్ శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




## మహిళలకు జర్దోసి మగ్గం వర్క్ ఉచిత శిక్షణ

**పల్లె రాజు, జై నడిగడ్డ యువత జిల్లా కన్వీనర్**



**నేటి సాక్షి ప్రతినిధి జోగులాంబ గద్వాల జిల్లా (ఎర్రవల్లి) :** పల్లె రాజు గారి సహకారంతో బ్యాంకర్ల గ్రామీణ మరియు ఔత్సాహికుల అభివృద్ధి సంస్థ వారి ఆద్వర్యంలో మహిళలకు జర్దోసి మగ్గం వర్క్ ఉచిత శిక్షణ ఉంటుందని జై నడిగడ్డ యువత జిల్లా కన్వీనర్ పల్లె రాజు గారు తెలిపారు 12-08-2025 నుండి 25-09-2025 బ్యాకర్ల గ్రామీణ మరియు ఔత్సహికుల అభివృద్ధి సంస్థ బ్రీడ్ ఆద్వర్యంలో, బ్రీడ్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ బి. సత్తయ్యగారి పర్యవేక్షణలో జర్దోసి మగ్గం వర్క్ ఉచిత శిక్షణ ఇవ్వబడును. ఆసక్తి కల్గిన వారు ఆధార్ కార్డు జీరాక్స్, 3పాస్ ఫోటోలు అందజేసి ప్రవేశం పొందగలరు. శిక్షణ కాలంలో ఉచిత మధ్యహన బోజనం అందిచబడును, శిక్షణ ముగిసిన తదుపరి ప్రభుత్వ శిక్షణా పత్రం అందించబడును. కావున ఇట్టి సదావకాశాన్ని మహిళామణులందరు సద్వినియోగం చేసుకోగలరు. శిక్షణా కాలం: 45 రోజులు సమయం:10 నుండి 4:30 వయసు పరిమితి:19 సం నుంచి 40 సంవత్సరాల మహిళలు స్థలం:శ్రీ శివాంజనేయ ఆలయం ప్రక్కన, (శ్రీనివాస్ గారి ఇంటి దగ్గర) ఎర్రవల్లి , గద్వాల జిల్లా.తేదిలు: 12-08-2025 నుండి 25-09-2025 పల్లె రాజు - 9491940383, బ్రీడ్ స్వచ్ఛంధ సంస్థ కోఆర్డినేటర్ సత్తయ 9949104515

## హరీష్ రావు ప్రజెంటేషన్ ను వీక్షించిన బిఆర్ఎస్ నాయకులు



**నేటి సాక్షి జోగులాంబ గద్వాల :** తెలంగాణ భవన్ నుంచి కాళేశ్వరం కమిషన్ పై అబద్ధపు ప్రచారాలు నిర్వహిస్తూ మరియు ఇచ్చిన హామీలు అమలు చేయక కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కాలయపన పై మాజీ మంత్రివర్యులు హరీష్ రావు గారు ఆన్లైన్ ద్వారా నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎల్ఈడి స్క్రీన్ ద్వారా పార్టీ నాయకులతో కలిసి, వీక్షించిన గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు గారు అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులకు చిత్తశుద్ధి లేక మేడిగడ పై అసత్య ప్రాచారాలు చేస్తున్నారని తెలిపారు తెలంగాణలో డైవర్షన్ పాలిటిక్స్ చేయడంలో కాంగ్రెస్ కు వెన్నతో పెట్టిన విద్య అన్నారు పేద ప్రజలను ఊదరగొడుతూ అసత్య ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుతున్నారని తెలిపారు హరీష్ రావు గారు తెలంగాణ లో ఉన్న సామాన్య ప్రజలకు తెలిసే విధంగా మేడిగడ్డ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తెలంగాణ ప్రజల ముందు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివరంగా తెలిపారని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు,గాజులపాడు

## బోరు బావులకు 24 గం కరెంటు అందడం లేదు

**బిఆర్ఎస్ నాయకులు గాజుల కృష్ణరెడ్డి**



**నేటి సాక్షి జోగులాంబ గద్వాల :** జిల్లాలోని కేటి దొడ్డి మరియు ఇతర మండలాలలో సకాలంలో వర్షాలు పడక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతూ పంటలు ఎండుతున్న సమయంలో రైతుల అవసరాలను గుర్తించి పవర్ సప్లై అధికారులు ప్రభుత్వ అధికారులు రైతులకు 24 గంటల కరెంటు సప్లై చేయాలని, కోరారు లో వోల్టేజ్ కరెంటు ఇవ్వకుండా మంచి నాణ్యమైన కరెంటు ఇచ్చి రైతుల పంటలను ఆదుకోవాలని కోరారు అదేవిధంగా కేటి దొడ్డి మండలంలోని అన్ని గ్రామాల గృహాలకు 200 యూనిట్ల ఉచిత కరెంటు వర్తింపజేయాలని చాలామంది వినియోగదారులకు కరెంటు చార్జీలు కట్టకపోతే వైర్లను కట్ చేయడం కరెంటు నిలిపేయడం బాధాకరమని తెలిపారు ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత 200 యూనిట్ల కరెంటు అని చెప్తుంటే మండలంలో అధికారులు ఏ రకంగా కరెంటు చార్జీలు వసూలు చేస్తారని మండిపడ్డారు బోరు బావులకు గృహాలకు 200 యూనిట్లు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయాలని కొండాపురం బిఆర్ఎస్ నాయకులు గాజుల కృష్ణ రెడ్డి డిమాండ్ చేశారు

## జర్నలిస్టులను అవమానపరిచే విధంగా మాట్లాడడం సరికాదు

- జర్నలిస్టులను అవమానపరుస్తూ ముఖ్యమంత్రి గారు చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలి
- మక్తల్ అసెంబ్లీ అధ్యక్షులు కె వీ. నరసింహా




**నేటిసాక్షి నారాయణపేట ఆగస్టు 5 :** మంగళవారం ఉదయం 10 గంటలకు మక్తల్ నియోజకవర్గం లో బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో బహుజన సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ అధ్యక్షులు కె వి నరసింహ మాట్లాడుతూ మొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జర్నలిస్టులను అవమానిస్తూ ఏ బి సి డి లు రానివారు జర్నలిస్టులుగా చలామణి అవుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడడం మొత్తం జర్నలిస్టులను అవమానపరిచి వారి మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడడం సరికాదన్నారు. ఈ దేశంలో కానీ రాష్ట్రంలో కానీ ప్రజలకు చేరువగా నిజాలను నిర్భయంగా చెప్పేది ఒక్క జర్నలిస్టు మాత్రమే కానీ ఇవాళ ఎవరో ఒకరు చేసిన తప్పుకు మొత్తం జర్నలిస్టులను అవమానపరిచే విధంగా మాట్లాడడం సరికాదన్నారు. తాను మాట్లాడిన మాటలను వెంటనే ఉపసంహరించుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతాం. ఇంతకుముందు ఏ ముఖ్యమంత్రి కూడా ఇలాంటి వాక్యాలు చేయలేదు. కానీ ప్రజా సమస్యలను పక్కదోవ పట్టించడం కోసం ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. రైతులకు యూరియా ఇవ్వడంలో విఫలమైన తెలంగాణ ప్రభుత్వం ఉన్నదున్నట్లు నిజాలని చెప్పే జర్నలిస్టులను అవమానపరిచే విధంగా మాట్లాడడం సరికాదన్నారు నీకు చిత్తశుద్ధి ఉంటే ప్రజా సమస్యలపై నీవు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే విధంగా ప్రయత్నించాలి తప్ప ఇతరులను అవమానిస్తూ సమస్యలను ప్రక్కదవ పట్టించడం సరైనది కాదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జుట్ల నరేందర్ జిల్లా కార్యదర్శి బండారు చంద్రశేఖర్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు పరుశురాం పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్ చేగుంట మారెప్ప కర్నే చంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రాబోయేది భాజపా ప్రభుత్వమే



- తెలంగాణలో మార్పులు రాలే బతుకులు మారలే
- కాంగ్రెస్ బిఆర్ఎస్ దొందు దొందే
- రాష్ట్ర నేత డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు

**నేటి సాక్షి ఆత్మకూర్ :** ఆత్మకూర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మహా సంపర్క్ అభియాన్ లో భాగంగా బీజేపీ ఆత్మకూరు మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి బిజెపి, ప్రతి ఇంటికి పోలింగ్ బూత్ అధ్యక్షుడు కార్యక్రమాన్ని పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండల కేంద్రంలో 100,101 వ బూత్ లో పరకాల నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు ఆత్మకూరు మండల నాయకులతో కలిసి మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు గ్రామ ప్రజలకు ఇస్తూ డోర్ స్టిక్కర్స్ వేస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించారు ప్రధాని నరేంద్ర మోడీ గారు చేసే అభివృద్ధి కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు వాటి ప్రయోజనాలు ప్రజలకు అవగాహన కల్పిస్తూ తెలంగాణలో మార్పులు రాలే బతుకులు మారలే

**కాంగ్రెస్ బిఆర్ఎస్ దొందు దొందే**

పెంక నుండి పొయ్యిలోకి తెలంగాణ పడిందని వికసిత గ్రామం కార్యక్రమంలో భాగంగా అంత్యోదయ లక్ష్యంతో 5.67 లక్షల కుటుంబాలకు%శీ% చెందిన1.9 కోట్ల మంది లబ్ధిదారులకు ఉచిత రేషన్ బియ్యం పంపిణీ చేసి అందరికీ ఆకలి తీర్చింది బిజెపి100% ఇండ్లకు నల్లా నీరు, స్వచ్ఛ భారత్ మిషన్ క్రింద 31.27 లక్షల మరుగుదొడ్ల నిర్మాణం గ్రామాల వీధి దీపాలకు ఎల్ఈడి బల్బుల పంపిణీతో గ్రామీణ సాధికారత సహకారం చేసింది బిజెపి అన్నదాతకు అండగా కార్యక్రమంలో భాగంగా సాగు చేసే రైతు బాగు కోరుతూ 31.2 లక్షల మందికి సంవత్సరానికి 6000 రూపాయల పెట్టుబడి సాయం అందించింది బిజెపి అన్నదాతపై ఎరువుల భారం తీరుస్తూ 40,000 కోట్ల సబ్సిడీ లో అందించింది బిజెపి పండించిన ప్రతి గింజలు కొంటువరి ధాన్యం సేకరణ పై 11 ఏళ్లలో 1.5 లక్షల కోట్లు వెచ్చించింది బిజెపి యువత భవిత కోసం కార్యక్రమంలో భాగంగా ఉద్యోగాలు కల్పించే స్థాయికి యువత ఎదిగేలా ముద్ర యోజన ద్వారా 75.9 లక్షల ఖాతాల్లో 70,546.7 కోట్ల రుణాలు పంపిణీ చేసింది బిజెపి ఉపాధి అవకాశాలు అందుకునేలా యు-వతకు నైపుణ్య శిక్షణ, రోజ్ గార్ యోజన ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించింది ఆడబిడ్డ కు బిజెపి వందనం కార్యక్రమంలో ఒక భాగంగా కట్టెల పొయ్యి పొగ నుండి మహిళలకు విముక్తి కల్పిస్తూ ఉజ్వల యోజన తో గ్యాస్ సిలిండర్ల పంపిణీ చేసింది చట్టసభల్లో 33% రిజర్వేషన్లను ట్రిపుల్ తలాక్ రద్దు వంటి కీలక నిర్ణయాలతో సకారమైన మహిళ సాధికారత మన మోదీ గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ప్రతి మారుమూల ప్రాంతానికి విద్య వైద్యాన్ని చేరువ చేస్తూ ఎయిమ్స్, సమ్మక్క సారక్క గిరిజన యూనివర్సిటీలో ఏర్పాటు చేసింది తెలంగాణ ఆర్థిక ప్రగతి ఊతమిస్తూ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, కాకతీయ టెక్స్టైల్ మీల్స్ అభివృద్ధికి ఆమోదం తెలిపింది తెలంగాణకు అత్యాధునిక సాంకేతికలతో 5 వందే భారత్ రైళ్ల కేటాయింపు ప్రభుత్వం నిర్మించే ఇందిరమ్మ ఇండ్లకు కూడా ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా నిధులు కేటాయించడం జరుగుతుంది గ్రామీణ అభివృద్ధి విషయంలో మహాత్మా గాంధీ ఆశయాలు నెరవేరాలన్న.. మోడీ సంకల్పం సహకారం కావాలన్నా... అంకితభావం ఉన్న నాయకుడు ఉండాలి.. చిత్తశుద్ధితో పని చేయగలగాలి. ఈ లక్షణాలు ఉన్న వారిని ఎంపిక చేసి బిజెపి బలపరుస్తుంది బిజెపి బలపరిచిన అభ్యర్థుల ను గెలిపించి మీ గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించడం భాగంగా కార్యకర్తలు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్ బిజెపి మండల అద్యక్షుడు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి మండల స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ భయ్య రాజు కిసాన్ మోర్చ ని,వర్గ కన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి మాజీ మండల అధమాజీ మండల అధ్యక్షులు ఇరుసడ్ల సదానందం తదితరుల పాల్గోన్నారు

## 12న విద్యా సంస్థలకు బంధు పిలుపునిచ్చిన జేఏసీ




- చేర్యాల జేఏసీ కార్యాలయంలో కరపత్రం విడుదల

**నేటి సాక్షి చేర్యాల :** ఈ నెల 12న విద్యా సంస్థలకు బంధు పిలుపునిచ్చిన సందర్భంగా నేడు ప్రతి పాఠశాలకు ప్రతి విద్యార్థికి రెవెన్యూ డివిజన్ అంశం ప్రాధాన్యత తెలువాలని కోరుతూ మంగళవారం చేర్యాల జేఏసీ కార్యాలయంలో కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగళ్ళ పరమేశ్వర్ మాట్లాడుతూ.. చేర్యాల ప్రాంత పరిధిలో ఉన్నటువంటి చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, దూల్మిట్ట, మండలాల పరిధిలో పనిచేస్తున్న ప్రతి ప్రధానోపాధ్యాయులు, ప్రతి ఉపాధ్యాయులు, మీ పాఠశాలలోని విద్యార్థులకు చేర్యాల ప్రాంత వైభవాన్ని, చేర్యాల రెవిన్యూ డివిజన్ అంశం యొక్క ప్రాధాన్యతను వివరించాలని విజ్ఞప్తి చేశారు. నేడు పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులే రేపటి ఈ ప్రాంత నికార్సైన హక్కుదారులు, వారసులు, పట్టాదారులు కాబట్టి ఈ ప్రాంతం యొక్క భౌగోళిక, సామాజిక, రాజకీయ పరిపాలన పై స్పష్టమైన అవగాహన ఆలోచన కలిగి ఉండాటానికి ప్రతి ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు కృషి చేయవలసిందిగా కోరారు. చేర్యాల ప్రాంతంలో ఉన్నటువంటి ప్రధాన రాజకీయ పార్టీలైన అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలో ఉన్న నాయకులు, రానున్న స్థానిక సంస్థల టికెట్ల కోసం మీ పార్టీ ఇంచార్జిల వద్దకు పరిగెత్తకండి, ఈ ప్రాంత ప్రజల యొక్క ఇక్కట్ల గురించి ఆలోచన చేయండి, ఈ ప్రాంత ప్రజల మనోభావాలను, అవసరాలను పక్కకు పెడితే రేపు రానున్న రోజుల్లో స్థానిక సంస్థలు ఎన్నికలలో ప్రజల చేత మీకు ఇక్కట్లు తప్పవని, ఓట్ల కోసం గ్రామాలలో సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేయడం కాదు, ప్రజలను రెవెన్యూ డివిజన్ అంశంపై సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేయండి అని అన్నారు. ఈకార్యక్రమంలో జేఏసీ నాయకులు అందె అశోక్, అందె బీరయ్య, బుట్టి సత్యనారాయణ, గడిపే బాలనర్సయ్య, పిల్లి చంద్రం, పోలోజు వెంకటాద్రి, కరెడ్ల రాజిరెడ్డి, ఈరి భూమయ్య, ఎక్కలదేవి సుధాకర్, జంగిలి యాదగిరి, కుడిక్యాల బాల్ మోహన్, వలబోజు నర్సింహ చారి, గడిపే రవి,కత్తుల భాస్కర్ రెడ్డి, పొన్నబోయిన మమత, నంగి కనకయ్య, పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి, బూరుగు సత్తయ్య గౌడ్, సత్తాల మహేష్, మల్లం అంజయ్య, సుంకోజు రజిత, నిమ్మల పర్శరాములు, దాసరి హరిబాబు, సిద్దిరాం భద్రయ్య, మ్యాక యాదయ్య, నర్సిరెడ్డి, మల్లేశం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.